ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, ఆగష్టు 4, 2009

13 వ శా. స. II స. వాల్యూం -- II నంబరు -- 2

శక సంవత్సరము - 1931, శ్రావణం - 13

## TUESDAY, THE 4th AUGUST, 2009

**13 L.A. II S. VOL-- II No. - 2**

13 - Sravan, 1931 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ : )
(రెండవ సమావేశము : ఎనిమిదవరోజు)
మంగళవారము, ఆగస్టు **4, 2009**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
   (ప్రధాన ప్రతిపక్ష నాయకునితో పోలీసుల వాగ్వివాదానికి సంబంధించి)
2. సభా కార్యక్రమము
   (వాయిదా తీర్మానముల గురించి)
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము – 1)
5. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు
5. 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)
6. 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై ఏడవరోజు సాధారణ చర్చ

---------

## సభా కార్యక్రమము
## (ప్రధాన ప్రతిపక్ష నాయకునితో పోలీసుల వాగ్వివాదానికి సంబంధించి)

మిస్టర్ స్పీకర్:- నిన్న సభ వాయిదా పడిన తర్వాత ప్రధాన ప్రతిపక్ష నాయకులు వెళ్లేటప్పుడు మీడియా వారు వారి రియాక్షన్ కోరినపుడు మాట్లాడుతుండగా పోలీసు అధికారులు అక్కడికి వచ్చి ఆ స్థలంలో మీడియాతో మాట్లాడకూడదని చెప్పారు. మీడియాతో ఆ ప్రదేశంలో మాట్లాడకూడదని ఆంక్షలు పెట్టడానికి కారణం అక్కడ ట్రాఫిక్ కంజెస్టెడ్ అవుతోందని. అందుకని మీడియా సిబ్బంది ఒక అర గంట తర్వాత వచ్చి ఇంటర్వ్యూ తీసుకుంటే ట్రాఫిక్ అంతా క్లియర్ అవుతుందనే ఉద్దేశ్యంతో ఆ నిబంధన పెట్టడం జరిగింది. పోలీసులకు క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ప్రధాన ప్రతిపక్ష నాయకులు గాని శాసనసభ్యులు గాని ఎవరైనా రియాక్ట్ అయ్యేటప్పుడు వారు వారి జోలికి ఎట్టి పరిస్థితులలో వెళ్లకూడదు. శాసనసభ్యులకు, పోలీసుకు ఎట్టి సంబంధం లేదు. మీడియా సిబ్బంది అక్కడికి ప్రతిపక్ష నాయకుని రియాక్షన్ కోరినప్పుడు పోలీసులు వచ్చి ట్రాఫిక్ జామ్ చేయవద్దని మనం కోరడం జరిగింది. ఈ హౌస్ మనందరికీ సంబంధించింది. దాని గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌గా పూర్తిగా నాపైన వున్నది. It is very unfortunate. నేను క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ పోలీసులకు ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష నాయకులు, మనందరం సభను గౌరవించవలసిన అవసరం ఖచ్చితంగా వున్నది. మీడియా వారిని కూడా చాలా కర్టియస్‌గా డీల్ చేయాల్సిన అవసరముందని కూడా పోలీసులకు క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. It is an unfortunate incident and it should not recur again అనేది స్పష్టంగా తెలియజేయడం జరిగింది.

Adjournment Motions. See it is connected with all the Members, I am very clear in what I have said. శాసన సభ్యులకు ఎట్టి పరిస్థితిలో అబ్‌స్ట్రక్షన్స్ కల్గించడానికి పోలీసులకు అధికారం లేదు. If they do so, they will be given further instructions. మీడియా సిబ్బంది వస్తే ట్రాఫిక్ జామ్ అవుతుందనే కారణం చేత మనం చేయడం జరిగింది. It is very unfortunate, it should not recur again అనేది స్పష్టంగా తెలియజేయడం జరిగింది. I have asked some of your leaders to come in tea-break, we will just discuss and finalise everything. Let us go on to the subject.

(భాజపా సభ్యుడు శ్రీ జి. కిషన్‌రెడ్డిచే అంతరాయం)

## సభా కార్యక్రమము
## (వాయిదా తీర్మానముల గురించి)

తెలుగు దేశం పార్టీ సభ్యులంతా నిన్న కూడా ఈ విషయం గురించి నా ఛేంబర్‌కు వచ్చారు, ఈ రోజు కూడా వచ్చారు . I have asked them to come in tea-break. Floor Leaders whoever want to discuss about this, please come when the House is going on, we will sit down for some time and discuss about it. Thank you.

Adjournment Motion given notice by Smt.Bhooma Shoba Nagi Reddy Garu and others regarding the need to provide medical facilities to Girijans suffering from viral fever etc., is disallowed. Yesterday we had a question. We had quite a long discussion. Again Demands are there. If you want further, you can raise in Demands.

Adjournment Motion given notice by Sri E.Rajender Garu and others regarding the problem of construction labour in BHEL in KTPS who are on strike for enhancement of wages is disallowed.

Adjournment Motion given notice by Sri G.Mallesh Garu and others regarding dismantling the houses of poor living in Government land at Shramika Nagar in Prakasham District is disallowed.

Adjournment Motion given notice by Sri G.Kishan Reddy Garu and another regarding the measures to be taken for uninterrupted power supply to the city of Hyderabad in view of depleting water levels in Akkammpally Reservoir is disallowed.

Adjournment Motion given notice by Sri J. Ranga Reddy Garu regarding the losses to the farmers due to drying up of sweet lime gardens due to power-cut in Nalgonda district is disallowed.

ఉ.8.40

To-day already మనం one day behind scheduleలో వున్నాం. Yesterday మనం లాంగ్ డిస్కషన్ అయి, క్వశ్చన్ అవర్ కూడా only two questions మాత్రమే చేసుకోగలిగాం. Finance Minister గారు కూడా రిప్లై నిన్ననే ఇవ్వాల్సిన అవసరమున్నా కూడ, We could not finish it. I hope we will finish it today. అందరూ కొంచెం సహకరిస్తే, క్వశ్చన్ అవర్‌లోనే, We will have to finish all the Questions. I request that, నేను మొదటి రోజునే సిగ్నెటరీస్‌నే మనం సప్లిమెంటరీ అడిగే విషయాన్ని పెడదామంటే, దానికి మీరంతా అబ్జెక్ట్ చేశారు. కానీ, ప్రాసెస్‌లో ఏమి సమస్య వస్తోందంటే, on every question, every Party wants to react. So, it is very difficult. కాబట్టి మనం రేపో, ఎల్లుండో ఎలాగు చర్చ అనుకున్నాం. ఆ రోజున, we will decide about that. Let's now go to the first question.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## పాఠశాలల్లోని పార్టు-టైం కంటింజెంట్ సిబ్బంది సర్వీసులు

ప్రశ్న నెం. 61(149)

సర్వశ్రీ ఇ. రవీందర్ రెడ్డి(ఎల్లారెడ్డి), కె. ఈశ్వర్(ధర్మపురి), ఈటెల రాజేందర్(హుజూరాబాద్), తానీరు హరీష్ రావు(సిద్ధిపేట), జి. అరవింద రెడ్డి(మంచిర్యాల), ఎన్. ఓదెలు(చెన్నూరు), కె. విద్యాసాగర్ రావు(కోరట్ల), కె. తారక రామారావు(సిరిసిల్ల) – గౌరవనీయులైన సెకండరీ విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తెలంగాణా ప్రాంతంలోని పాఠశాలలో గత ఇరవై సంవత్సరాలుగా పనిచేస్తున్న కంటింజెంటు పార్ట్-టైం సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరణ చేయని విషయం కూడా వాస్తవమేనా;

ఆ) ఆంధ్ర ప్రాంతంలో పనిచేస్తున్న కంటింజెంటు పార్ట్-టైం సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరణ చేసిన విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, తెలంగాణా ప్రాంతంలోని సిబ్బందిపై పక్షపాత వైఖరిని అవలంభించడానికి గల కారణాలేమిటి;

ఈ)తెలంగాణా ప్రాంతంలోని సదరు కంటింజెంటు పార్ట్-టైం సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరణ చేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నదా?

సెకండరీ విద్యాశాఖ మంత్రి (శ్రీ డొక్కా మాణిక్య వరప్రసాద రావు):

అ) లేదండి. తెలంగాణా ప్రాంతంలో పనిచేస్తున్న అర్హత గల కంటింజెంటు పార్ట్-టైం సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించడమైనది.

ఆ) ఆంధ్రా ప్రాంతంలో పనిచేస్తున్న అర్హత గల కంటింజెంటు పార్ట్-టైం సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించడమైనది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) 23-7-1997 తేదీ గల ఆర్థిక, ప్రణాళిక (ఎఫ్‌డబ్ల్యు.పిసి.III) శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం. 112 ప్రకారం అర్హులైన కంటింజెంట్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరణ చేయడమైంది.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, మంత్రి గారి సమాధానం ఎంతో అన్యాయంగా వుంది. రాష్ట్రవ్యాప్తంగా గత ఇరవై ఐదు, ముప్పై సంవత్సరాలుగా మండల ప్రజా పరిషత్ ప్రైమరీ స్కూల్స్ కావచ్చు, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ కావచ్చు వేరే, వేరే డిపార్టుమెంట్లలో ఆనాడు కంటింజెన్సీ ఎంప్లాయిస్ వ్యవస్థ కొనసాగుతుండేది. వాళ్లు మొదట ఉద్యోగంలో చేరిన నాడు వారి యొక్క జీతం నెలసరి రూ. 45/-లు మాత్రమే. ఇవాల్టికి వాళ్లు ఇరవై ఐదు, ముప్పై సంవత్సరాల సర్వీసు పూర్తి చేసినప్పటికీ కూడా వారు రూ. 1298-00 ల నెలసరి జీతంతో పనిచేస్తున్నారు. అనేక మంది అనేక సంవత్సరాలుగా మాకు న్యాయం చేయండని, ప్రభుత్వంలో వివిధ శాఖల్లో వుండేటటువంటి ఉద్యోగాల ఖాళీలలో మమ్మల్ని విద్యార్హతలను బట్టి భర్తీ చేయండని ఎన్నో రోజులుగా వాళ్లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. వాళ్లలో అనేక మంది ఆ ఉద్యమాలల్లోనే మరణించడం జరిగిందని సభకు మీద్వారా నేను తెలియజేస్తున్నాను. ఉద్యమాలు చేసిన ఫలితంగా ప్రభుత్వం జి.ఓ.యం. ఎస్. నెం. 112 ను ఇవ్వడం జరిగింది. ఆ జి.ఓ. ప్రకారంగా రాయలసీమ ప్రాంతానికి సంబంధించినటువంటి కంటింజెంట్ ఎంప్లాయిస్ మరియు కోస్తా ప్రాంతానికి సంబంధించినటువంటి కంటింజెంట్ ఎంప్లాయిస్ ప్రభుత్వ ఉద్యోగాల్లో పర్మనెంట్ కావడం జరిగింది. రాయలసీమ ప్రాంతంలో మాత్రం ఇంకా 68 మంది కంటింజెంట్ ఎంప్లాయిస్ మాత్రం ఈనాటి వరకు ఉద్యోగాల్లో పర్మనెంట్ కాలేదనే మాట వాస్తవం. కానీ, ఏమి దురదృష్టమో గానీ, ఎక్కడకు వెళ్లినా కూడా, మా తెలంగాణ ప్రాంతానికి శని ఎదురొతోంది. ఇవాళ కేవలం తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన కంటింజెంట్ ఎంప్లాయిస్ 5,686 మందిని మాత్రం ప్రభుత్వం ఉద్యోగాల్లో పర్మనెంట్ చేయలేదు. ఎంత బాధాకరమైనటువంటి సందర్భమంటే,

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్‌కు సంబంధించి అడగండి.

శ్రీ ఈటెల రాజేందర్: అక్కడ, తెలంగాణలో అయితే, మాది నైజాం కాలం నుండి వచ్చిన సాంప్ర దాయం కాబట్టి పి.టి.ఎఫ్ అని అంటారు. అంటే పార్ట్ టైం ఫర్రాస్ అని అర్థం. ఫర్రాస్ అంటే ఉర్దూ పదం. తెలుగులో ఫర్రాస్ అంటే అంశకాలిక అని అంటారు.దాన్ని కోస్తా ప్రాంతంలో ఎన్.ఎం.ఆర్. అని అంటారు, నామినల్ మజ్దూర్ రేట్ అని అర్థం. కేవలం ''అంశకాలిక'' అనేటటువంటి విషయం అర్థం కాక పార్ట్ టైం ఎంప్లాయిస్ అయినప్పటికీ కూడా తెలంగాణ ప్రాంతంలో పనిచేసేటటువంటి ఉద్యోగస్తులను ప్రభుత్వం పర్మనెంట్ చేయ లేదు. ఆరోజుల్లో దీనిపైన వాళ్లు అనేక ఉద్యమాలు చేయగా, దివంగత నేత, గౌరవ మాజీ ముఖ్యమంత్రి గారైన, శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి గారు ''శ్రీ ఎ.వి.యస్.రెడ్డి కమీషన్'' ను వేయడం జరిగింది. వారు ఆరోజున నిర్ది ష్టంగా చెప్పడం జరిగింది. ఈ కంటింజెంట్ ఎంప్లాయిస్ గత ఇరవై సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్నారు, కనీసం మినిమమ్ వేజెస్ లేకుండా వాళ్ల కష్టాన్ని దోచుకుంటున్నాం, ఇది అన్యాయమని, కనీస వేతన చట్టానికి కూడా ఇటువంటి విషయం వ్యతిరేకమైంది కాబట్టి, ఉద్యోగాల్లో వున్నవారిని అందరిని, రోజు స్కూల్స్ ఓపెన్ చేస్తున్నప్పటి నుండి మూసే సమయం వరకు స్కూల్స్ గది తాళాలను తీసి, వేసే వాళ్లనందరిని పూర్తి స్థాయిలో ఉద్యోగాల్లో పర్మనెంట్ చేయమని ప్రభుత్వానికి కమీషన్ వారు సూచన చేస్తే, చివరకు అది కూడా అమలుకాలేదు. గత సంవత్సరం అసెంబ్లీ సమావేశాల్లో ఇదే సభలో తెలంగాణ రాష్ట్ర సమితి పక్షాన రెండు, మూడు పర్యాయాలు ప్రతి సంవత్సరం వాళ్లు ఉద్యమాలు చేస్తున్నారని, కేవలం తెలంగాణ ప్రాంతానికే ఈ సమస్య పట్టిపీడిస్తున్నదని, వాళ్లు మరణించేటటువంటి పరిస్థితి వుందని, ఇప్పటికైనా వారినందరిని ప్రభుత్వం పర్మనెంట్ చేయాలని వాళ్ల తరుపున మేము మాట్లాడినప్పుడు, దయతో తెలంగాణ ప్రాంతపు మాజీ మంత్రివర్యులు, గౌరవనీయులైన శ్రీ టి.జీవన్ రెడ్డి గారు అప్పుడు మా రిస్క్‌లోకి వచ్చిన కారణాన మేము వారితో సమస్యను గురించి చెప్పగా, ఇందులో కూడా తెలంగాణకు సమస్య వుందా అని వారు చెప్పి, మమ్మల్ని స్వయంగా వారితో గౌరవ ముఖ్య మంత్రి గారి వద్దకు సమస్య పరిష్కారానికి గాను తీసుకుపోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆరో జున స్వయంగా, ఇంత అన్యాయం జరిగిందా అని సమస్యను అర్థం చేసుకుని, తక్షణమే జి.ఓ.ను తెలంగాణ ప్రాంతంలో కూడా అమలు చేయమని అధికారులకు చెప్పినప్పటికీ కూడా అది ఈనాటి వరకు అమలుజరుగ లేదు. మేము ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాం. ఏమిటంటే, కంటింజెంట్ ఎంప్లాయిస్‌కు సంబంధించిన స్టాటిస్టిక్స్‌ను తెప్పించుకుని పరిశీలించండి. ఇవాళ కోస్తా ప్రాంతంలో పార్ట్ టైం కంటింజెంట్ వ్యవస్థ వున్నదా? రాయలసీమ ప్రాంతంలో ఇటువంటి పార్ట్ టైం కంటింజెంట్ వ్యవస్థ వున్నదా? ఒక్క తెలంగాణ ప్రాంతంలోనే ఈ సమస్య గత ఇరవై ఐదు సంవత్సరాలుగా ఎందుకు మ్రగ్గుతున్నదనేటటువంటి విషయాన్ని ఇవాళ మనం పరిశీ లించాల్సిన అవసరం వుంది. తెలంగాణ ప్రాంతానికి మాత్రమే అన్యాయం జరిగే పరిస్థితి వుంది కాబట్టి, గత ఇరవై ఐదు సంవత్సరాలుగా తెలంగాణలో ఉద్యమాలు చేస్తూనే వున్నాం. ఆ క్రమంలో మరణించే వారు మరణి స్తున్నారు కాబట్టి, దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వం కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో ఇంప్లిమెంట్ చేస్తున్నటువంటి జి.ఓ.ఎం.ఎస్. నెం. 112ను అదే పద్ధతిలో తెలంగాణ ప్రాంతంలో కూడా అమలుజరిపి, పార్ట్ టైం కంటింజెంట్ ఎంప్లాయిస్‌ను పర్మనెంట్ చేయాలని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: రాజేందర్ గారు, జి.ఓ. ను ఇంప్లిమెంట్ చేయమంటున్నారు. రైట్, శ్రీ టి. హరీష్ రావు గారు,

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించిన సమాధానం విద్యా శాఖా మంత్రి గారితో పాటుగా పంచాయితీ రాజ్ శాఖా మంత్రి గారికి కూడా వర్తిస్తుంది. కాబట్టి గౌరవ పంచాయితీ రాజ్ శాఖా మంత్రి గారు కూడా ఈ ప్రశ్నకు సంబంధించి దృష్టిని కేంద్రీకరించి, బేసిక్‌గా వారే ఈ సమస్యకు పరిష్కారం

చేయాల్సి వుంటుంది. ఈ ప్రశ్న జిల్లా, మండల ప్రజా పరిషత్ స్కూల్స్ కాబట్టి పాఠశాల విద్యా శాఖా మంత్రి గారి వద్దకు సమాధానం కొరకు పోయింది. ఇటువంటి పార్ట్ టైం కంటింజెంట్ ఎంప్లాయిస్ అనే వాళ్లు ఒక్క జిల్లా పరిషత్ స్కూల్స్‌లోనేగాకుండా, మండల పరిషత్ కార్యాలయాల్లో అలాగే పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగాల్లో కూడా పనిచేస్తున్నారు. అయితే, ప్రశ్నలో సమస్యను కేవలం స్కూల్స్‌కు సంబంధించినదనే విధంగా గౌరవ పాఠశాల విద్యా శాఖా మంత్రి గారికి ఇవ్వడం మూలాన, పూర్తిగా ప్రశ్న తప్పు దారి పట్టేటటువంటి అవ కాశం వచ్చింది. ఎందుకంటే, దాదాపు ముప్ఫై, ముప్ఫై ఐదు సంవత్సరాల క్రితం ప్రారంభమైన కంటింజెంట్ వ్యవ స్థలో కొంత మంది ఉద్యోగస్థులు వారికిచ్చే రూ.1100/-ల నెలసరి వేతనంతోనే వారు పదవీవిరమణ చేయడం జరిగింది. ఇప్పుడు మనం చెబుతూ వున్నాం. కార్మిక చట్టాలు చేసుకున్నాం. చట్టాల్లో చెప్పినట్టుగా కనీస వేత నాన్ని అమలు చేయాలని, కనీస వేతనం ఇవ్వకపోతే, అటువంటి వారిని కఠినంగా శిక్షిస్తామని, జైళ్లలో పెడతామని చెబుతున్నాం. మరి, ఈ విషయంలో రూ. 1100/-ల వేతనంతో కంటింజెంట్ ఎంప్లాయిస్‌ను ఇరవై, ఇరవై ఐదు సంవత్సరాలనుండి ఉద్యోగాల్లో వారితో పనిచేయిస్తున్నాం కదా, అటువంటప్పుడు, ఎవరిని శిక్షించాలో, ఎవరిని జైళ్లో పెట్టాలనే విషయాన్ని కూడా గౌరవ మంత్రి గారు సమాధానం చెబితే సరిపోతుంది. ఐతే, మేము సూటిగా గౌరవ మంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, ఇది పూర్తిగా వాస్తవం, తెలంగాణ ప్రాంతంలో 5,686 మంది కంటింజెంట్ ఎంప్లాయిస్ పనిచేస్తున్నారు. తెలంగాణ ప్రాంతంలోని ఒక్క మెదక్ జిల్లాలోనే ఆ విధంగా 500 మంది కంటింజెంట్ ఎంప్లాయిస్ పనిచేస్తున్నారు. ఒక్కొక్కరికి కనీసం పది నుండి ఇరవై సంవత్సరాల వరకు సర్వీసు వుంది. మేము ఏ ప్రాంతానికి వెళ్లినా, ఏ స్కూల్‌కు వెళ్లినా మాకు కంటింజెంట్ ఎంప్లాయిస్ ఉద్యోగాల్లో పర్మనెంట్ చేసే విషయమై ధరఖాస్తు చేస్తున్నారు. ఈ సమస్య గతంలో చాలా పర్యాయాలు, గౌరవ మంత్రులకు, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా సమస్య పరిష్కారం కాలేదు. కాబట్టి నేను మీద్వారా ప్రభుత్వాన్ని మరియు గౌరవ మంత్రి గారిని సూటిగా కోరేదేమిటంటే, గతంలో మేము మా పార్టీ తరపున ఆర్థిక శాఖకు వెళ్లి, శాఖా కార్యదర్శిగారిని కలిసినా కూడా సమస్య పరిష్కారం కాలేదు, తెలంగాణ ప్రాంతంలో జి.ఓ. అమలుకు నోచుకో లేదు కాబట్టి, ఇప్పటికైనా కంటింజెంట్ ఎంప్లాయిస్‌ను ఎప్పటిలోగా పర్మనెంట్ చేస్తుంది ఈ ప్రభుత్వం? రెగ్యుల రైజ్ చేసే విధంగా ప్రభుత్వం ఖచ్చితమైన ఒక తేదీని తెలియజేసి, ఆ తేదీ లోగా ఎంప్లాయిస్ సర్వీసును పర్మ నెంట్ చేసి, వాళ్లకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రవీందర్ రెడ్డి గారు, ప్రశ్నలో మీదే ఫస్ట్ నేం, would you like to react?

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి : లేదు సార్.

మిస్టర్ స్పీకర్: ఇ. దయాకర్ రావు గారు,

శ్రీ ఇ. దయాకర్ రావు(పాలకుర్తి): స్పీకర్ సార్, వాస్తవంగా ఇది జన్యూయిన్ విషయం. దాదాపు ముప్ఫై సంవత్సరాల నుండి ఈ సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. స్పీకర్ సార్, తమరికి కూడా చాలా పర్యాయాలు విన్నవించాం. అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై డిస్కషన్ కూడా జరిగింది. ఐతే గత ఐదు సంవత్సారాల కాలం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు మరియు రాస్తారోకో కార్యక్రమాల ద్వారా తమ నిరసనను ప్రభుత్వా నికి కంటింజెంట్ ఎంప్లాయిస్ తెలియజేశారు. గ్రామ పంచాయితీల్లో పనిచేసే వాళ్లు గానీ, మండల పరిషత్ కార్యాలయాల్లో పనిచేసేవాళ్లు గానీ, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో పనిచేసే కంటింజెంట్ ఎంప్లాయిస్ వాళ్లు గానీ అదే విధంగా పంచాయితీ రాజ్ డిపార్టుమెంటులో గ్యాంగ్‌మెన్‌గా ఉద్యోగాల్లో పనిచేయడం జరుగుతోంది. దయ

చేసి, ఇటువంటి కంటింజెంట్ ఎంప్లాయిస్‌నందరిని రెగ్యులరైజ్ చేసి, రెగ్యులర్ స్కేల్ ఇవ్వాల్సిన బాధ్యత మన అందరిపైన మరియు ప్రభుత్వం పైన వుంది. గతంలో ఇదే పది సంవత్సరాల క్రితం, అప్పటి ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు జిల్లా పరిషత్ కార్యాలయాల్లో పదవ తరగతి, ఇంటర్మీడియేట్ విద్యార్హతలు కల్గినటువంటి వారికి ఉద్యోగాలిచ్చి, వారిని పర్మనెంట్ చేసి, ప్రమోషన్స్ ఇచ్చి, స్కేల్స్‌ను అమలుప రచడం జరిగింది. ముఖ్యంగా అటెండర్స్ ఉద్యోగాల్లో నియమించారు. అంటే పదవ తరగతి విద్యార్హత లేని వారికి, వేతనంగా రూ. 600/-లు, రూ. 700/-లు, రూ. 800/-లు మరియు రూ. 1200/-లుగా నిర్ణయించబ డింది. వాళ్లను పర్మనెంట్ చేసి, లేకపోతే వారికి అటెండర్‌గా ప్రమోషన్ కల్పించి, ధీనంగా వున్నటువంటి వారి పరి స్థితిని దయచేసి ప్రభుత్వం అర్థం చేసుకుని, క ంటింజెంట్ ఎంప్లాయిస్‌ను రెగ్యులరైజ్ చేయాల్సిందిగా నేను మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ.8.50

వాళ్ల పరిస్థితి దయనీయంగా వుంది, దయచేసి వాళ్లను పర్మినెంటు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి.ముద్దు కృష్ణమ నాయుడు(నగరి): అధ్యక్షా, ఇప్పుడు ఆంధ్ర, రాయలసీమలో కూడా జూనియర్, డిగ్రీ కాలేజిలు వున్నాయి. హైస్కూల్సులో పంచాయితీరాజ్ డిపార్టుమెంటులో కూడ కంటెన్‌జెన్సీ స్టాఫ్ వుంది. వారు స్కావెంజర్స్‌గా, స్వీపర్సుగా 1200 రూపాయలకే పనిచేస్తున్నారు. ఇప్పుడు రాజేందర్‌గారు చెప్పింది ఆ ఏరియాలో చేసారని చెప్పారు, అక్కడ కూడా చేయలేదు. క్వాలిఫై అయిన వాళ్లు అటెండర్లుగా, రికార్డు అసిస్టెంట్సుగా చేసుకోవచ్చు. క్వాలిఫికేషన్ లేకుండా పోతే వాళ్లకి 5 వేల రూపాయలు బేసిక్‌గా ఇవ్వడమో అదే విధంగా వాళ్లని స్టాటస్‌పై చేసే విధంగా ప్రభుత్వం చేయాలని చెప్పి కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు: అధ్యక్షా, పార్టు టైమ్ ఎంప్లాయిస్, కంటిన్‌జెన్సీ ఎంప్లాయిస్, ఎన్ఎంఆర్స్ వీళ్ల అందరిని కూడ రెగ్యులర్ చేయడానికి ప్రభుత్వం రెండు జి.ఒ.లు ఇచ్చింది. 22.4.94 నాడు జి.ఒ.ఎం.ఎస్.నెం . 212, ఆ జి.ఒ. ప్రకారం కొన్ని కండిషన్సు 25.11.1993 నాటికి 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేస్తే వాళ్లని రెగ్యులర్ చేయడం జరిగింది. రెండవ జి.ఒ. 1997లో ఇవ్వడం జరిగింది . ఆ జి.ఒ.లో కొన్ని కండిషన్సు పెట్టడం జరిగింది.ఆ కడింషన్సు ఫుల్‌ఫిల్ చేసిన ఎంప్లాయిస్‌ను రెగ్యులర్ చేయడం జరుగుతుంది. స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఉన్నటువంటి ఎంప్లాయిస్‌ని ఆ స్టిపులేటెడ్ కండిషన్సు ఫుల్‌ఫిల్ చేస్తే వాళ్లని రెగ్యులర్ చేశాము. ఇంకా ఏదన్నా కేసులు పెండింగ్ వుంటే మా డిపార్టుమెంటుకు సంబంధించి, గౌరవ సభ్యులతో మాట్లాడి సెటిల్ చేయడం జరుగుతుంది.

మరొక అంశం ఏమంటే గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరుగుతూవుంది. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ ప్రాంతాల అభివృద్ధికి కార్యక్రమాలు చేయడం, ఆ ప్రాంతాల అభివృద్ధి కోసం వారు ప్రత్యేకమైన ప్రణాళికను కూడా రూపొందిస్తున్న విషయం సభ్యులందరికి తెలిసిందే. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో ఎలాంటి కేసెస్ వున్న ఈ జి.ఒ.ల ప్రకారం వాళ్లు కండిషన్సు ఫుల్‌ఫిల్ చేసినట్లయితే తప్పకుండా పెండింగ్ కేసెస్ డిస్‌పర్సు చేయడం జరుగుతుందని ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ పి కిష్టారెడ్డి(నారాయణఖేడ్): అధ్యక్షా, టిఆర్ఎస్ వాళ్లు చాంపియన్ కావాలని తెలంగాణా పార్టుటైమ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ గురించి అడిగారు. గతంలో పంచాయితీ సమితులు వున్నప్పుడు కంటిన్‌జన్సీ ఫండ్సు నుంచి పార్టుటైమ్ స్వీపర్స్‌గా తీసుకొని మన ప్రభుత్వాలు వున్నప్పుడు చాలామందిని రెగ్యులర్ కూడా చేయడం జరిగింది. వారు చాంపియన్ కావాలని ఉద్దేశ్యంతోటి ఈ రోజు ఈ ప్రభుత్వం తెలంగాణా పార్టుటైమ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం లేదని అనడం అది సరైనది కాదు. గతంలో ఇప్పుడు కూడా ప్రభుత్వం వీళ్లని రెగ్యులర్ చేసింది. దయకరరావుగారు చెప్పారు చంద్రబాబు కాలంలో చాలామందిని క్వాలిఫికేషన్ వున్న వారిని మేము రెగ్యులర్ చేశామని అన్నారు, అది సరైంది కాదు. ఈ రోజుకి కూడా 10వ తరగతి చదివిన ఉద్యోగులు వున్నారు. 25 సంవత్సరాలుగా పార్టుటైమ్ స్వీపర్లుగానే పనిచేస్తున్నారు. అటువంటివారికి ఇప్పుడు కూడా ఈ ప్రభుత్వం చేస్తామని చెప్పింది చాలా సంతోషం . క్వాలిఫికేషన్స్ వున్న వాళ్లను వెంటనే రెగ్యులర్ చేయవలసిన అంశం వుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దాంట్లో రెండు విషయాలు ఇమిడి వున్నాయి . మొదటిది తెలంగాణా ప్రాంతంలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులర్ చేయడం ఒకటి .రెండు రాష్ట్రంలో వుంటున్న తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులర్ చేయడం అనే విషయాన్ని వారు మాట్లాడడం జరిగింది. పంచాయితీరాజ్ శాఖకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లోవున్న వాళ్లను అందరిని రెగ్యులర్ చేసే అంశాన్ని పరిశీలిస్తాము తప్ప ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన ఉద్యోగులను రెగ్యులర్ చేసి తెలంగాణా ప్రాంతంలో వున్న ఉద్యోగులను మాత్రం రెగ్యులర్ చేయలేదనేది వాస్తవం కాదు. మళ్లీ నూతనంగా ఈ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ఈ శాఖ బాధ్యతను నేను తీసుకున్న తరువాత దీని మీద ఒక సమీక్ష చేశాము. దాని ప్రకారం గౌరవ ముఖ్యమంత్రిగారి దగ్గర నుంచి ఒక నోట్ వచ్చింది. వీరి తాలుకా స్థితిగతులను అన్నీ చూసి ఏ విధంగా వీళ్లందరిని రెగ్యులర్ చేయాలనే ఆలోచన కూడా చేయమని చెప్పడం కూడా జరిగింది. ఇప్పటికే 2002 సంవత్సరంలో జి.ఒ.లు కూడా ఇవ్వడం జరిగింది. ఆ ప్రాతిపదికన మేము ఎక్సర్‌సైజ్ చేస్తున్నాము. త్వరలోనే దీనికి సంబంధించిన గైడ్‌లైన్సులో ఫిట్ అయ్యే వాళ్ల అందరిని కూడా రెగ్యులర్ చేయడానికి నిర్ణయం తీసుకున్న విషయాన్ని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, గత శాసన సభలో నేను క్లియర్‌గా చెప్పాను. అప్పటి మంత్రివర్యులు జీవన్‌రెడ్డిగారు నేను గౌరవ ముఖ్యమంత్రి దగ్గరకు పోయినాము ఇంత అన్యాయం వుందా అని వారు రియాక్టు అయినారు. తక్షణమే చేస్తామని వారు మాట ఇచ్చారు. టెక్నికల్‌గా ఏమంటే ఎన్ఎంఆర్ మంత్రిగారు అన్నారు . నామినల్ మజ్దూర్ రేటు అక్కడ ప్రకారం , తెలంగాణాలో ఏమి పేరు వుంది అంటే అంశకాలిక అని పేరు వచ్చింది. ఎట్లావచ్చిందో తెలియదు దానికి పరాఫ్ అనేది ఉర్దూలో వుంటుంది. ఒక టెక్నికల్ ప్రాబ్లమ్‌తోటి ఇన్నాళ్లు తాత్సారం చేశారు. దయచేసి ముఖ్యమంత్రిగారు గతంలో హామీ ఇచ్చారు. వారికి పూర్తి విషయాలు తెలుసు . మినిమమ్ వేజెస్ చట్టాన్ని అమలు చేస్తుంది మనం . దానిని ఉల్లంఘిస్తున్న వాళ్లం మనం . పార్టుటైమ్ ఉద్యోగులు అంటే గౌరవ సభ్యులందరికి తెలుసు, గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలుసు. వాళ్లు పర్మినెంటు అవుతారనే ఆశతోటి ఇంకా రెండు గంటలు ఎక్కువ పనిచేస్తున్నారు. పర్మినెంటు వాళ్లు కనీసం అప్పుడో ఇప్పుడో డ్యూటీకి ఎగ్గొట్టే ఆస్కారం వుంటుంది. కాని కంటింజెంటు ఎంప్లాయిస్ భయంతోటి, భక్తితోటి పనిచేస్తున్న వాళ్లను దోచుకోవడం అన్యాయం.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజేందర్ అంశాన్ని తప్పకుండా పరిశీలిస్తాము. ఎగ్జిస్టింగ్ జి.ఒ.లు ప్రకారం ఫిట్ అయిన వాళ్లందరికి కూడా తప్పకుండా న్యాయం చేయడం జరుగుతుంది. ఈ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో తప్పకుండా ఉద్యోగులకు న్యాయం చేయడం కోసమే వుందనే విషయాన్ని ఈ సభ ద్వారా నేను తెలియచేస్తున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, ఎప్పటిలోగా చేస్తారు?

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు: అధ్యక్షా, చాలా తక్కువ కేసెస్ వుండవచ్చు, పంచాయితీరాజ్ డిపార్టుమెంటులో ఎక్కువ కేసెస్ వుండవచ్చు .ఆ జి.ఒ.ల ప్రకారం ఫిట్ అయితే తప్పకుండా చేస్తాము . డిటేల్సు ఇస్తే తప్పకుండా ఎగ్జామిన్ చేస్తాము.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, దురదృష్టం ఏమంటే మంత్రిగారు డిటేల్సు ఇస్తే అంటున్నారు. గత అసెంబ్లీలో ఇప్పటి మంత్రివర్యులు సునీతాలక్ష్మారెడ్డిగారు, అందరు మాట్లాడినారు. చివరికి వాళ్లు మాతో కాకపోతే మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తే 15.5.2009 నాడు మానవ హక్కుల సంఘం కనీస వేతనం ఇవ్వలేకపోతున్నారని ప్రభుత్వానికి నోటీస్ ఇచ్చింది. ఆల్‌రెడీ డిటేల్సు అన్ని కూడా మానవ హక్కుల సంఘం ద్వారా ప్రభుత్వానికి వచ్చాయి. కొన్ని వేలమంది జీవితాలతో చలగాటం ఆడవద్దు సర్,దయచేసి పంచాయితీరాజ్ మంత్రిగారు,వారి శాఖలోనే ఫైలు వుంది. వారు అనుకొంటే రేపటికల్లా ఉత్తర్వులు ఇచ్చే అవకాశం వుంది ఆ జి.ఓలో వాళ్లు పూర్తిగా ఫిట్‌ఇన్ అవుతున్నారు. మీ ద్వారా కోరేది దానిని వెంటనే చేయాలని చెప్పి కోరుతున్నాను.

శ్రీ ఎస్.సత్యనారాయణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇప్పుడు చెప్పడం జరిగింది. పంచాయితీరాజ్‌కు సంబంధించిన స్కూల్సుకు ఉన్నవారిని చేసేది స్కూలు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వాళ్లు దానిని చేస్తున్నారు. ఆ నెంబరు కాని వారు ఎంతమంది వున్నారు అనే విషయాన్ని మాత్రం వారు ముందుగానే మేము ప్రశ్నలో ఇన్‌వాల్వు అయి వుంటే మేము ఇన్ఫర్మేషన్ తెప్పించుకొని వాళ్లకి తెలియపర్చే వాళ్లం . కాని పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి తాత్కాలికంగా సెక్రటరీస్, బిల్లు కలెక్టర్సు వీళ్లు అందరు వున్నారు. ఈ రెండు క్యాటగిరిస్‌కు సంబంధించి ప్రభుత్వం 2002లో రాష్ట్ర ప్రభుత్వం జి.ఒ. ఇచ్చింది. ఆ ప్రకారం ఈ మధ్య రెవెన్యూలో కూడా సెక్రటరీస్,విఆర్ఎస్‌ని రెగ్యులర్ చేసినప్పుడు ఏ విధమైన నియమనిబంధనలు ఈ ప్రభుత్వం పాటించిందో అదే విధంగా వీరికి కూడ తీసుకొని చేయడం జరుగుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించి ఆర్థిక శాఖ కూడా అనుమతులు ఇచ్చింది.

ఉ.9.00

అధ్యక్షా, కాబట్టి త్వరలోనే ఆ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKAR: Question No. 62 (297) is postponed at the request of the Members.

## హైదరాబాదు, కరీంనగర్ మధ్య గ్యాస్ ఆధారిత పవరు ప్లాంటు

ప్రశ్న నెం.69 (108)

శ్రీ ఎ. మహేశ్వర్ రెడ్డి (నిర్మల్)– గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదు, కరీంనగర్‌ల మధ్య గ్యాస్ ఆధారిత విద్యుత్తు ప్లాంటును ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?

ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

**ఆర్థిక-ప్రణాళిక, చిన్నమొత్తాల పొదుపు లాటరీల శాఖ మంత్రి (,శ్రీ కె. రోశయ్య):**

అ) అవునండీ.

ఆ) కరీంనగర్ సమీపంలోని నేదునూర్ గ్రామంలో ఎ.పి. జెన్‌కో 2100 మెగావాట్ల గ్యాస్ ఆధారిత విద్యుత్తు ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. ప్రాజెక్టుకు సంబంధించిన అభివృద్ధి కార్యకలాపాలన్నింటిని పూర్తి చేయడమయింది. ప్రాజెక్టును ప్రారంభించడానికి కీలకమైన గ్యాస్ లింకేజి కోసం ఎదురు చూడడం జరుగుతున్నది.

శ్రీ ఎ. మహేశ్వర్ రెడ్డిః అధ్యక్షా, హైదరాబాదు, కరీంనగర్‌ల మధ్య గ్యాస్ ఆధారిత విద్యుత్తు ప్లాంటును 2100 మెగావాట్లతో ఏర్పాటు చేస్తామని 2006వ సంవత్సరంలో ముఖ్యమంత్రి గారు ఈ సభలో ప్రకటించడం జరిగింది. మార్చి, 2009వ సంవత్సరంలో కంప్లీట్ చేస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇవ్వడం జరిగింది. ఎందుకు మార్చి, 2009వ సంవత్సరంలో కంప్లీట్ చేయలేకపోయినారు? తెలంగాణ ప్రాంతంలో ఇప్పుడు ప్రాణహిత-చేవెళ్లకు అవసరమున్నటువంటి విద్యుత్తు ఎంత అవసరం వుంటుంది? రేపు అవసరాలకు ఎంత విద్యుత్తు అవసరం వుంటుంది? 2012వ సంవత్సరం నాటికి మనం అనుకున్న ప్రొడక్షన్ చేయగలుగుతామా? మనం ఇప్పుడు క్యాన్సిల్ చేసుకున్నటువంటి ప్రాజెక్టుల వల్ల ఎంత నష్టపోతున్నాము? ఈ విధంగా నష్టపోతున్న వాటిని ఎట్లా పూరించగలుగుతాము? లిఫ్టు ఇరిగేషన్‌కు డొమెస్టిక్ ఏరియాలలో ఎంత అవసరం వుంటుంది? ఈ అవసరాలన్నింటిని కూడా మనం ఏ విధంగా తీర్చగలుగుతామనేది నేను ముఖ్యంగా అడుగదలుచుకున్నాను.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు చెప్పిన మాట ప్రకారంగా దానికి కావాల్సినటువంటి ల్యాండ్ 432 ఎకరాల 5 కుంటలు అక్వైర్ చేయడం జరిగింది. 432 ఎకరాల 5 కుంటలలో 427 ఎకరాల 20 కుంటలు పట్టా ల్యాండ్ దానిలో 4.23 ఎకరాలు మాత్రం గవర్నమెంట్ ల్యాండ్. రు.13,55,000,00 కోట్లు కాంపెన్‌జేషన్ కూడా పే చేయడం జరిగింది. దీనికి అన్ని పూర్తి అయినాయి. దీనికి అన్ని క్లియరెన్స్‌లు కూడా వచ్చాయి. అసలు గ్యాస్ లింకేజి ఇంకా రాలేదు. గ్యాస్ లింకేజి కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి గట్టి ప్రయత్నం చేస్తున్నాము. తేదిః 02.07.2009వ సంవత్సరం ఒకటి, దానికంటే ముందు తేదిః 26.06.2009వ సంవత్సరం ఒకటి లింకేజి ఇవ్వాలని కేంద్ర

ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ప్రధాన మంత్రి గారితో మాట్లాడినప్పుడు కానివ్వండీ, ఎనర్జీ మినిస్టర్ సుశీల్ కుమార్ షిండే గారితో, అలాగే గ్యాస్ ఆథారిటీకి సంబంధించినటువంటి వారితో తరుచు మాట్లాడుతున్నప్పుడు మాకు గ్యాస్ లింకేజి ఇవ్వాలి. దీని వల్ల మిగిలినటువంటి క్లియరెన్స్ అన్ని కూడా వచ్చినా, అంత రడీగా వున్నా, వాటర్ వుండి, ల్యాండ్ వున్నా కూడా డిలే అవుతుందని అడుగుతున్నాము. త్వరలో ఆ గ్యాస్ లింకేజి పొందడం కోసం గట్టి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎ. మహేశ్వర్ రెడ్డిః అధ్యక్షా, త్వరలో అంటే ఇంతకు ముందు శంకర్‌పల్లిలో కూడా 1,000 మెగా వాట్ల యూనిట్‌ను ఎస్టాబ్లిష్ చేస్తామని అనుకున్నారు. అది కూడా క్యాన్సిల్ అయింది. టైమ్ బౌండ్ ప్రోగ్రాం కరీంనగర్‌ది ఎప్పుడు చేయగలుగుతామో, మళ్లీ ఆ శంకర్‌పల్లిది ఏమైనా రిఓపెన్ చేసే ఆలోచన వుందా? కరీంనగర్‌ది ఎప్పటికల్లా పూర్తి చేస్తారు? మిగిలినవి అలాంటి ప్రాపోజల్స్ ఏమైనా వున్నాయా?

శ్రీ జి.వి. రమణారెడ్డి(భూపాలపల్లె)ః అధ్యక్షా, గోదావరి, కృష్ణా బేసిన్‌లో వుండే గ్యాస్ మన రాష్ట్రంలో వుండి, మన రాష్ట్రానికి రాకపోవడం, ప్రాజెక్టులు ఏర్పాటు చేయడానికి గ్యాస్ లేదని అనడం విచారకరం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరాలతో కాకుండా, దీనిని ఖచ్చితంగా మాన్‌డేటరీగా మన రాష్ట్రంలో దొరికే గ్యాస్‌కు సంబంధించి మొదటి ప్రాధాన్యత మనకు ఇచ్చి, మనకు అవసరమైనటువంటి విద్యుత్తు కర్మాగారాలు గాని, పవర్ స్టేషన్స్ గాని లేకపోతే ప్రజావసరాలకు తప్పకుండా చేయవల్సినటువంటి బాధ్యత
వుంది. ఎందుకంటే ఇక్కడ నుంచి గుజరాత్‌కు ఎక్కడికో పోతే ఎట్లా? మన సంపద మనకు కావాలి. ఈ శాసన సభ తప్పకుండా ప్రత్యేకమైనటువంటి బిల్లు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఇ. రాజేందర్ః అధ్యక్షా, ఈ మధ్య కాలంలో గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయంగా మా కె.జి. బేసిన్ గ్యాస్‌ను మా అవసరాల కోసం ఇచ్చిన తర్వాతనే బయటికి తీసుకొనిపోవాలని మాట్లాడారు, నేను చాలా సంతోషపడ్డాను. గౌరవ ముఖ్యమంత్రి గారు 2004 సంవత్సరం ఎన్నికలలో గెలవడానికి కారణం కరెంటు సమస్య అని వారికి తెలుసు. కాబట్టి ఇది అత్యంత అవసరం అయింది. ఈ రోజు 7 గంటల నుంచి 9 గంటలు కరెంటు ఇస్తామని మనం ఈ రోజు వాగ్దానం చేశాం. మీకు ఎక్కడ కూడా సోర్స్ లేదు. దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్ర ప్రభుత్వ పరంగా పూర్తి స్థాయిలో ప్రయత్నం చేయాల్సినటువంటి అవసరం వున్నది. మేము మొన్న కోర్టులో చూశాం, అనిల్ అంబాని గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ప్రభుత్వం తలుచుకుంటే, ప్రభుత్వం అవసరం అనుకుంటే ఖచ్చితంగా తీసుకోనే వీలు వుందనే సందర్భాన్ని చెబుతున్నాను. దాని ద్వారా మాత్రమే ఈ సమస్య పరిష్కారం అయ్యేందుకు వీలు వుంది. కాబట్టి దయచేసి తెలంగాణ ప్రాంతంలో కరెంట్ యూనిట్స్ రావడానికి వుంది. కాబట్టి ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు ఒకింత ఆసక్తి తీసుకొని, అవసరమైతే కొంత ఉద్యమం అయినా చేసి దీనిని పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ జి. మల్లేష్ (బెల్లంపల్లి)ః అధ్యక్షా, కృష్ణా, గోదావరి బేసిన్‌లో అపారమైనటువంటి గ్యాస్ నిక్షేపాలు వుండే విషయం అందరికీ తెలిసినదే. గౌరవ ముఖ్యమంత్రి గారు దీనిపట్ల సానుకూలంగానే వున్నారనే విషయం మా మనస్సుకు కూడా తెలుసు. నేను ఈ సందర్భముగా తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరేదేమిటంటే వారు శాసనసభలో ఒక ప్రకటన చేసి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మన రాష్ట్రానికి సంబంధించిన దాని మీద పూర్తి అధికారం వుండే మాదిరిగా మన గ్యాస్ అవసరాలను తీర్చే విధంగా ముఖ్యమంత్రి గారు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు(నిజామాబాద్-రూరల్)ః అధ్యక్షా, కరీంనగర్ విద్యుత్ ప్లాంట్ గ్యాస్‌తో నడవడానికి కనెక్షన్స్ కోసం ప్రయత్నం చేస్తున్నాము. ఖచ్చితంగా కరీంనగరే కాదు, మన రాష్ట్రంలో వున్నటువంటి గ్యాస్ సప్లైలన్నింటికి కూడా కె.జి. బేసిన్ నుండి వచ్చే దానితో ముందు ఇవ్వాల్సినటువంటి దానితో నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. దానికి సంబంధించి పార్లమెంటులో కూడా ఇది చర్చ జరుగుతుంది. అందుకనే ఇక్కడ చర్చించడానికి అర్థ గంట సమయం తీసుకుని ఖచ్చితంగా ఈ రాష్ట్రానికి గ్యాస్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, గౌరవ సభ్యులందరు కూడా వారి ఉపప్రశ్నలలో కాని, వారి ఆలోచనలలో కానివ్వండి మన గ్యాస్‌ను ఎక్కువగా పొందడం కోసం గట్టి ప్రయత్నం చేయాలని వారు ఏకీభావం వ్యక్తం చేశారు. వారి అందరికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత కంటే ఎక్కువ పట్టుదలతో వున్నదనే మాట కూడా మనవి చేస్తున్నాను. ఈ రోజు అందరికి తెలిసినటువంటి మాటే ఆఫ్‌షోర్ వున్నటువంటి గ్యాస్ కానివ్వండి, మరొకటి నిక్షేపాలు ఏమున్నావుంటే అది

అంతా కూడా భారత ప్రభుత్వానికి చట్టపరంగా కేంద్ర ప్రభుత్వ పరిధిలో వుంటుంది. ఆన్‌షోర్ అయితే మనకు అధికారం వుంటుంది. కాని ఇది ఆఫ్‌షోర్‌లోకి వచ్చినటువంటి గ్యాస్ అయితే గతంలో ఏమి జరిగిందనే దాని విషయంలోకి నేను వెళ్లను. ఆ గ్యాస్‌ను ఇక్కడ నుంచి గుజరాత్‌కు కానివ్వండి, మహారాష్ట్రకు కానివ్వండి తీసుకుని వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నప్పుడు గ్యాస్ పైపు లైన్ మన ల్యాండ్ మీదుగా పోవాలి. సహజంగా కేంద్రప్రభుత్వానికి వున్నటువంటి అధికారం గ్యాస్ నిక్షేపాలకు సంబంధించి వారికే అథారిటీ వుంది. కాబట్టి వారే పంపిణీ చేయాలి. కాబట్టి వారు పర్మిషన్ ఇస్తే, సహజంగా రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలి. కాని, ముఖ్యమంత్రి గారు అందరి ఆలోచనల మేరకు గట్టిగా పట్టుపట్టి మా ల్యాండ్ మీదగా మీ గ్యాస్ లైన్ వెళ్లుతున్నది. గ్యాస్ ఆన్‌షోర్‌లో వున్నది. కాబట్టి కేంద్రప్రభుత్వం చెబితే ల్యాండ్ ఇవ్వవల్సింది మేము సహకరించవల్సింది మేము. మేము దానికి తయారుగా లేమని చెప్పి ప్రధానమంత్రి గారితో దానికి సంబంధించిన వారితో తరుచుగా మాట్లాడి కొంత గ్యాస్ డ్రిల్ చేస్తున్నటువంటి కంపెనీలు ఉదాహరణకు అంబాని బ్రదర్స్ వారిద్దరికి ఏదో అన్నదమ్ముల తగాదా వుండి సుప్రీం కోర్టుకు వెళ్లడం జరిగింది. నేను దాని గురించి వెళ్లడం లేదు. కాని ఎవరు డ్రిల్ చేసినా ఇక్కడ నుంచి తీసుకొని వెళ్లేటప్పుడు మాకు ప్రయారిటీ ఇవ్వాలనేది గట్టిగా మాట్లాడుతున్నారు. ఇక్కడ అంతా తల వూపుతున్నారు. ఇంకా మనకు ఫైనల్‌గా రాలేదు.

ఉ.9.10

మన రాష్ట్రంలో అనేకమైన థర్మల్ పవర్ స్టేషన్స్ పెట్టుకున్నాం. నేదునూరులోని ప్రాజెక్టుకు 8 ఎమ్‌సిఎమ్‌డిని మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని అన్ని పవర్ స్టేషన్స్‌కు కావలసిన రిక్వైర్‌మెంట్ మొత్తాన్ని కూడా దృష్టిలో పెట్టుకున్నాం. వివిధ దశలలో ఉన్న ప్రాజక్టులను కూడా జెన్‌కో వారు టేకప్ చేస్తున్నారు. కావలసినంత గ్యాస్ అక్కడ ఉంది. దానిని పొందటం కోసం సభ్యులందరి సహకారం కూడా తీసుకొని, ప్రభుత్వం ఇప్పుడు చేస్తున్న ప్రయత్నాల్ని ఇంకా ముమ్మరంగా చేస్తాం. పార్లమెంటు సభ్యులు కూడా గ్యాస్ విషయంలో ప్రయత్నాలు చేస్తున్నారు. మన సముద్ర తీరంలో ఉన్న గ్యాస్‌ను మనమే వాడుకోవాలనే పార్లమెంటు సభ్యులు, ఇక్కడి శాసనసభ్యుల ఆకాంక్ష. గ్యాస్ మన సముద్రతీరంలో ఉంది, అటువంటి గ్యాస్‌ను మనం అనుభవించడం న్యాయం. కాని చట్టాల వల్ల కొంత ఇబ్బంది వస్తుంది. ప్రభుత్వం కూడా పట్టుదలతో వ్యవహరించి గ్యాస్‌ను పొందడానికి ప్రయత్నం చేస్తోంది. గ్యాస్‌ను పొందడానికి అన్ని క్లియరెన్సెస్ ఉన్నాయి. గ్యాస్ కనెక్షన్ వస్తే, వెంటనే ప్రాజక్టును టేకప్ చేయవచ్చు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు(కుప్పం)ః అధ్యక్షా, గవర్నమెంట్‌కు మీ ద్వారా ఒక సజెషన్‌ను ఇస్తున్నాను. మినిస్టర్ గారు చెప్పినట్లు గ్యాస్ అంతా ఆఫ్ షోర్‌లో ఉంది కాబట్టి, ఇది పూర్తిగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో వస్తుందనే ఉద్దేశ్యంతో, గ్యాస్ ఎలోకేషన్ కాని, దాని ద్వారా వచ్చే రెవెన్యూ కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియానే తీసుకుంటున్నది. జనరల్‌గా ఇలాంటివి వచ్చినప్పుడు మన రాష్ట్రానికి సంబంధించి మనం ఆలోచిస్తే, కె.జి. బేసిన్‌లో గ్యాస్ నిక్షేపాలు ముఖ్యమైన పెద్ద వనరులు. కె.జి. బేసిన్‌లో గ్యాస్ రావడం మన అదృష్టం. కాబట్టి, మన అవసరాలకు గ్యాస్‌ను ఉపయోగించుకోవడానికి, కేంద్రంను గట్టిగా డిమాండ్ చేయాలి. కేంద్రంలోనే ఒక కమిటీని పెట్టుకొని వారే గ్యాస్ అలోకేట్ చేస్తున్నారు. గ్యాస్ ద్వారా వచ్చే రెవిన్యూలో కూడా కేంద్రం మనకు వాటా ఇవ్వవలసిన అవసరం ఉంది. గ్యాస్ వలన కేంద్రానికి పెద్దఎత్తున రెవిన్యూ వస్తోంది. మనకు చాలా కష్టాలు ఉన్నాయి కనుక, ఇటువంటి సందర్భంలో మనం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాపై గట్టిగా వత్తిడి తెస్తే, మనకు కొంతవరకు వాటాలు వస్తే, మనకున్న సమస్యలు కొన్ని పరిష్కారమవుతాయి. అందుకు మేము కూడా ప్రభుత్వానికి అన్ని విధాలా పూర్తిగా సహకరిస్తాం. రాబోయే కాలంలో గ్యాస్‌పై గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు కొన్ని వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందనే విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పిన విషయంతో నేను ఏకీభవిస్తున్నాను. తమరు కూడా ఆ విషయాన్ని స్టడీ చేయించండి. మనం కేంద్రం నుండి క్లెయిమ్ చేయవలసిన రాయల్టీకి ఉన్న అవకాశాలు ఏమిటి? ఆఫ్ షోర్‌లో గల గ్యాస్ నిక్షేపాలు, ఆయిల్ నిక్షేపాలపై మనకు ఉన్న పరిమితమైన అధికారాలు ఏమిటి? చట్టాలు పక్కన పెట్టి , మన రాష్ట్రం నైతికంగా కేంద్రప్రభుత్వం మీద గట్టిగా వత్తిడి తెస్తుంది. ఆ విషయంలో ఎటువంటి అరమరికలు ఏమీ లేకుండా, రాష్ట్రంలోని మనమందరం కలిసి చేస్తున్న ప్రయత్నమే ఇది అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మహేశ్వర్ రెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వం ఎప్పటిలోగ కరీంనగర్ పవర్ ప్లాంట్‌ను పెట్టగలరు? టైమ్ బౌండ్ చెప్పమని మంత్రిగారిని కోరుతున్నాను. డిసెంబర్, 20 తేదిలోగ ఎన్ని

మెగావాట్ల విద్యుత్ మనం తయారు చేయగలుగుతామనే విషయాన్ని కూడా తెలుపవలసిందిగా వారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, గౌరవ మిత్రులు అడిగింది డిఫరెంట్ క్వశ్చన్. మనం 2012 సంవత్సరం లోపల ఎన్ని ప్రాజెక్టులు పూర్తి చేయగలుగుతారని మరియు ఆ ప్రాజెక్టులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారని వారు అడుగుతున్నారు. గ్యాస్ లింకేజ్ కోసం మాత్రమే మేము వెయిట్ చేస్తున్నాం. ల్యాండ్ ఎక్విజిషన్ మరియు ఇతర పర్మిషన్స్ అన్నీ కూడా పూర్తి అయిపోయాయి. సంబంధిత టెండర్స్ కూడా తయారు చేశాం. కాని, గ్యాస్ లింకేజి రాకుండా టెండర్ కాల్ ఫర్ చేస్తే తప్పవుతుందని మేము టెండర్స్ కాల్ ఫర్ చేయలేదు. గ్యాస్‌తో నడుస్తున్న ప్రాజెక్టులు ఇప్పటివరకూ మనకు కొన్ని ఉన్నాయి. మరికొన్ని కంటెమ్‌ప్లేట్ చేస్తున్న ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. జేగురుపాడు, సిసిజిటి (జివికె వారిది) స్టేజ్ వన్‌లో. 216 మెగావాట్లు. గోదావరి సిసిజిటి (స్పెక్ట్రమ్ వారిది 208 మెగావాట్లు, కొండపల్లి దగ్గర ఉన్న ల్యాంకో కంపెనీ నుండి 355 మెగావాట్లు, పెద్దాపురం వద్ద సామర్లకోటలో 220 మెగావాట్లు, విజ్జేశ్వరంలో ఎడిషనల్ కెపాసిటీ జోడించిన తర్వాత 272 మెగావాట్లు, వేమగిరి సిసిపిపి 370 మెగావాట్లు, జేగురుపాడు సిసిజిటి, జివికె ఎక్స్‌టెన్షన్ -2 ద్వారా 220 మెగావాట్లు, గౌతమి సిసిపిపి 464 మెగావాట్లు, కోనసీమ సిసిపిపి 445 మొత్తం 2,770 మెగావాట్లు ఈ విధంగా ప్రస్తుతం మనం గ్యాస్‌తో నడుపుతన్న ప్రాజక్టులు ఇవి. ఇవి కాకుండా We are contemplating number of other projects through GENCO.

## గనుల కేటాయింపు

ప్రశ్న నెం. 63(441)

సర్వశ్రీ పయ్యావుల కేశవ్(ఉరవకొండ), ఎ. రేవంత్ రెడ్డి(కొడంగల్), డి. నరేంద్రకుమార్ (పొన్నూరు), ఎం. లింగారెడ్డి(ప్రొద్దుటూరు), ఎన్. అమరనాథ్ రెడ్డి (పలమనేరు)– గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. 2004 సంవత్సరం నుండి కేటాయించిన గనులు (ముగ్గురాయి, ఇనుప ఖనిజం, గ్రానైటు, బాక్సైట్, సముద్ర ఇసుక ) ఎన్ని, వాటి కంపెనీ – వారీగా, ప్రాంత వారీగా వివరాలు ఏమిటి?

ఆ. వాటిని కేటాయింపు చేయడంలో నియమోల్లంఘనం జరిగిన విషయం వాస్తవమేనా?

ఇ. అయితే, ఉల్లంఘనల వివరాలు, వాటిపై తీసుకున్న చర్య ఏమిటి?

**గనులు, భూగర్భ, చేనేత, జౌళి, స్పిన్నింగ్ మిల్లుల శాఖ మంత్రిగారు (శ్రీ బి. శ్రీనివాస రెడ్డి) :**

అ. 2004 సంవత్సరం నుండి గ్రాంటు చేసిన లీజులకు సంబంధించి కంపెనీ వారీగా, ప్రాంతం-వారీగా, ఖనిజం-వారీగా తెలియజేసే జాబితా నుస సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ. లేదండీ

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్: సమాధానమే 60,70 పేజీలు ఉంది. ఇంత పెద్ద సమాధానం కావలసిన ప్రశ్న అడిగితే ఎలా చెప్పండి.

శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి: అధ్యక్షా, శాసనసభ చరిత్రలో ఇంత పెద్ద సమాధానం ఎప్పుడూ వచ్చి ఉండకపోవచ్చు.

మిస్టర్ స్పీకర్: రేవంత్ రెడ్డిగారూ, ఇది క్వశ్చన్ అవర్. Kindly keep it in mind. My request to all the Members is that in Question Hour we have 10 questions that means we have approximately six minutes for each question. షార్ట్ నోటీసులు రెండు ఉంటాయి. అందుకని try to be brief. They have given about 60 - 70 pages. please be short.

శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి: అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు పూర్తిగా సమాధానం రాలేదని చెప్పడానికే, సమాధానం యొక్క బుక్‌సైజ్ తమరికి చూపించవలసి వచ్చింది. మైనింగ్ కార్పొరేషన్ వారు ఎపిఎమ్‌డిసికి ఇచ్చేది లీజింగా కాదా? ఒకవేళ లీజింగ్‌కు ఇస్తే, ఎపిఎమ్‌డిసికి మైనింగ్ లీజు ఇచ్చిన వివరాలు ఇందులో లేవు. లీజుకు సంబంధించిన వివరాలు చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. బాక్సైట్ విషయంలో గ్లోబల్ టెండర్ పిలవలేదు. రాష్ట్రప్రభుత్వానికి చాలా నష్టం జరిగింది. సరిదిద్దవలసిన అవసరం ఉందని రాష్ట్రంలోని ప్రతిపక్ష సభ్యులు మరియు ప్రజలందరూ కూడా అబ్జెక్షన్ పెట్టారు. బాక్సైట్ ఖనిజాన్ని ఎపిఎమ్‌డిసికి ఇచ్చి దాని ద్వారా జిల్లాలకు మెటీరియల్ సప్లై చేయాలనుకున్న దాన్ని అందరూ అభ్యంతరం పెట్టారు. అంతేగాక ఈ రోజు ఎపిఎమ్‌డిసి కొంత మంది స్వంత అవసరాలను కాపాడటానికి ఉన్నట్లుగా ఉంది. ట్రైబల్ యాక్ట్ అప్లయ్ అయ్యే అన్ని ట్రైబల్ ఏరియాల్లో ఎపిఎమ్‌డిసి లీజింగ్ తీసుకుంటోంది. తీసుకున్న తర్వాత, కొంతమంది వ్యక్తులకు, కావలసిన కంపెనీలకు లేక కార్పొరేట్ సంస్థలకు లీజ్‌కు ఇస్తున్నారు. ఎక్కడయితే ట్రైబల్ యాక్ట్ అప్లై అవుతోందో అక్కడ మాత్రమే ఎపిఎమ్‌డిసి ఎందుకు లీజింగ్ తీసుకుంటోందో చెప్పవలసిన అవసరం ఉంది. అత్యంత ఆదాయం వచ్చే అనంతపురం జిల్లాలోని అయిననూరు, ఓబులాపురం ప్రాజక్టులను ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇస్తున్నారు. ఇంకొక అంశం ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్. ఆల్‌రెడీ లీజింగ్ కొరకు ఎపిఎండిసి దగ్గర అప్లికేషన్స్ ఉన్నాయి. వాటిని ఒకవేళ ప్రక్కన పెట్టాలనుకుంటే, మైనింగ్ కార్పొరేషన్‌లో ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ అనే పద్ధతి ఉంటే, ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ అని ఏదో ఒక పత్రికలో ఒక మూల ఒక ప్రకటన ఇచ్చి వారికి కావలసిన కంపెనీల అప్లికేషన్స్ ముందు తీసుకొని, అంతకు ముందున్న అప్లికేషన్స్‌ను రిజక్టు చేసే పరిస్థితి వస్తోంది. అంతకంటే ముందున్న అప్లికేషన్స్‌కి ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ఇచ్చినప్పుడు, వారికి కూడా ఒక నోటీసు ఇవ్వడం లేక వారికి కూడా

ఇవ్వవలసిన అవసరం ఉందా లేదా? వారి అప్లికేషన్స్‌ను ఎందుకు రిజక్టు చేసిందో కూడా చెప్పవలసిన అవసరం ఉంది.

ఉ.9.20

అదే విధంగా అవసరం ఉన్నా, లేకపోయినా అన్ని పత్రికల్లో ఫుల్ పేజీ ప్రకటనలు ఇచ్చే ప్రభుత్వము 'రక్షణ స్టీల్స్ లిమిటెడ్ ' ఖమ్మంలో ట్రైబల్ ఏరియాలో ఎస్టాబ్లిష్ చేయాల్సిన ఒక స్టీలు ఫ్యాక్టరీ కోసం expression of interest ఒక్క పత్రికలో మాత్రమే ప్రకటన ఇచ్చి, దాని ద్వారా హడావిడిగా జి.ఓ.ఎమ్.ఎస్. నెం 69 తేదీ 24.2.09 ఇచ్చింది. ట్రైబల్ ఏరియాకి సంబంధించి ఉన్న మండలాల్లో ఈ 'రక్షణ స్టీల్స్ లిమిటెడ్ 'ని 2008వ సంవత్సరంలో పెట్టారు. దీనికి సంబంధించిన వివరాలు ఎక్కడా దొరకడం లేదు.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్నవేయండి.

శ్రీ ఏ.రేవంత్‌రెడ్డి : ఎ.పి.ఎమ్.డి.సి ఇచ్చిన లీజుల గురించి ఈ సమాధానంలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నిస్తున్నాను. ట్రైబల్ ఏరియాల్లో ఉన్న ఖనిజ సంపదను ప్రైవేటు కంపెనీల వారికి కట్టబెట్టడానికి ఏ.పి.ఎమ్.డి.సి..ని ఉపయెగించుకొంటున్నారు. ఖమ్మంలో పెట్టాల్సిన స్టీల్ ఫ్యాక్టరీ కోసం, ఐదు వందల కోట్ల రూపాయల ఇన్‌వెస్ట్‌మెంట్ పెట్టి అభివృద్ధి చేయాల్సిన ఏరియాలో, ఖమ్మంలోని మూడు మండలాలు, వరంగల్‌లో ఒక మండలం అది ట్రైబల్ ఏరియాగా గుర్తించబడింది. అక్కడి ఐరన్ ఓర్‌ని రక్షణా స్టీల్స్‌కి ఈ ఎ.పి.ఎమ్.డి.సి అప్పుజెప్పడానికి ఇచ్చిన ప్రకటనను ఒకే ఒక పేపర్‌కి ఇచ్చి, మిగతా పత్రికలకు ఉద్ధేశ్యపూర్వకంగా ఇవ్వలేదా స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, ఇచ్చిన ప్రశ్నకు సంబంధించి సప్లమెంటరీ ప్రశ్న వేయకుండా, సంబంధం లేని విషయాలు అడుగుతున్నారు. ఎ.పి.ఎమ్.డి.సి.కి లీజ్‌కి ఇచ్చిన వివరాలు ఇవ్వడం జరిగింది. బాక్సైట్ కి సంబంధించినటువంటి, ఎ.పి.ఎమ్.డి.సి.కి గ్రాంట్ ఇంకా సాంక్షన్ కాలేదు. ఎందుకంటే ఇంకా ఫారెస్ట్ క్లియరెన్స్ లభించలేదు. ఎ.పి.ఎమ్.డి.సి. ద్వారా పరిశ్రమలు ఎవరు పెట్టినా, ముందుకు వచ్చినా ప్రోత్సహించడానికి ముందు ఉంది. ఎ.పి.ఎమ్.డి.సి. ద్వారా ఇచ్చిన లీజుల ద్వారా, ప్రభుత్వానికి ఆదాయం ఎక్కువగా రావ డం జరిగింది. కడప జిల్లాలోని బొగ్గు గనుల ద్వారా ఎ.పి.ఎమ్.డి.సి. కి ఐదు వేల కోట్ల రూపాయల వరకు ప్రభుత్వానికి ఆదాయం రావడం జరిగింది. ఏ లీజులనైనా ట్రాన్స్‌పరెంట్‌గానే ఇవ్వడం జరిగింది. 1.4.2004 నుండి నేటి వరకు 1917 మైనింగ్ లీజులకు అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. రాష్ట్రంలో Mines and Minerals Development Regulation చట్టం మరియు సంబంధిత రూల్స్ క్రింద మైనింగ్ లీజ్‌లను గ్రాంట్ చేయడం జరిగింది. కొన్ని మేజర్ మినరల్స్ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ముందుస్తు అనుమతి కావాల్సి ఉంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కొంత జాప్యం చేయడం వల్ల, ప్రస్తుతం కొన్ని లీజ్ లు ఆగిపోయి ఉన్నాయి. మైనింగ్ లీజ్‌లను గ్రాంట్ చేసిన తరువాత, వివిధ రకాలైన డిపార్ట్‌మెంట్స్ నుండి క్లియరెన్స్ వచ్చిన తరువాత మాత్రమే మైనింగ్ లీజ్ ఆపరేషన్స్ మొదలౌతాయి. సభ్యులు బాక్సైట్ విషయం అడిగారు. ఇంతవరకు ఎ.పి.ఎమ్.డి.సి.కి అది సాంక్షన్ కాలేదు.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : ట్రైబల్ ఏరియాల్లో మాత్రమే ఎ.పి.ఎమ్.డి.సి.ని ఇన్‌వాల్వు చేసి ప్రభుత్వం మేజర్‌గా ఎందుకు లీజింగ్ తీసుకొంటోంది. ఎ.పి.ఎమ్.డి.సి. ఓపెన్ ఏరియాల్లో తీసుకొన్న లీజింగ్ చాలా తక్కువ అని తెలియజేస్తున్నాను. బాక్సైట్ అంశం చాలా సార్లు సభలో చర్చకు రావడం జరిగింది.. ఇటువంటివి ఎ.పి.ఎమ్.డి.సి ఇవ్వాలంటే గ్లోబల్‌టెండర్లను పిలివాలని ఇక్కడ స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎన్నికల నోటిఫికేషన్ కంటే 15 రోజుల ముందు, రక్షణా స్టీల్స్ ఖమ్మం జిల్లాలో లీజ్‌కి సంబంధించి జి.ఓ. ఇచ్చారు. ఈ రక్షణా స్టీల్స్ లిమిటెడ్ అనే కంపెని 2008లో మొదలు పెట్టారు. 'కన్సార్షియం' అని ఇచ్చారు. దీంట్లో ఇచ్చిన 'ఆమోద పబ్లికేషన్' రక్షణ స్టీల్స్ వెనకాల జె. అనీల్ కుమార్ ఉన్నారని వెబ్‌సైట్స్ తదితరచోట్ల ఇచ్చారు. దీనికి సంబంధించిన వివరాలను ఇవ్వడం లేదు. మంత్రి గారు స్పెసిఫిక్ గా సమాధానం చెప్పకుండా జనరలైజ్‌చేసి చెపుతున్నారు. రంగారెడ్డి జిల్లాలో కూడా ఎ.పి.ఎమ్.డి.సి. వారే కంకర కొట్టుకొనే పనులను లీజ్‌కి తీసుకొన్నారు. ఐరన్ ఓర్‌ద్వారా రాష్ట్రానికి కొన్ని వేలకోట్ల రూపాయలు ఆదాయం రావాల్సినది మాత్రం కొన్ని ప్రాంతాల్లో, కొద్ది మంది ప్రైవేటు వ్యక్తులకు కట్టపెడుతున్నారు. కంకర లీజ్‌ని తీసుకొన్న ఎ.పి.ఎమ్.డి.సి., ఎందుకు ఈ ట్రైబల్ ఏరియాల్లోనే చేస్తోంది. ఈ రక్షణ స్టీల్స్‌కి సంబంధించిన వివరాలు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, ఎ.పి.ఎమ్.డి.సి. కేవలం ట్రైబల్ ఏరియాల్లోనే తీసుకొంటోందని చెప్పారు. అది అవాస్తవం.ఇది ఎక్కడ ఏ ఏరియాలో అప్లై చేసినా ఇవ్వడం జరుగుతోంది. కడపలో ఉన్న బెరైటీస్‌లో కానీ, జింక్ గెలాక్సీ విషయంలో ఎ.పి.ఎమ్.డి.సి. అప్లై చేస్తే ఇవ్వడం జరిగింది. ఫారెస్ట్ ఏరియాల్లో గవర్నమెంట్ ఏజన్సీ మాత్రమే మైనింగ్ లీజింగ్ చేయాలన్న నిబంధన ఒకటి పెట్టడం జరిగింది. అందువల్ల ఎ.పి.ఎమ్.డి.సి. అప్లై చేయడం వల్లే ఇవ్వడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, టోటల్‌గా, ట్రాన్స్‌పరెంట్‌గా ప్రభుత్వం ముందుకు వచ్చింది. 1.4.2004వ సంవత్సరం నుండి నేటి వరకు ఈ ఐదు సంవత్సరాల్లో ఇచ్చిన మైనింగ్ లీజులు 1917 అని సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఈ 1917 లీజ్ వివరాలు స్పెసిఫిక్‌గా చెప్పాలంటే కష్టమౌతుంది. ఇర్రెగ్యులర్‌గా ఎక్కడైనా జరిగిందని స్పెసిఫిక్‌గా వారు చెపుతూ మరో ప్రశ్న వేస్తే సమాధానం చెప్పడానికి ప్రభుత్వం ముందుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, నేనడిగిన ప్రశ్నలకు మంత్రి గారు సమాధానం చెప్పడం లేదు. అత్యంత విలువైన ఐరన్ ఓర్, బాక్సైట్ మైనింగ్ లీజులు కేటాయించేప్పుడు ప్రభుత్వం గ్లోబల్ టెండర్లను ఎందుకు పిలవడం లేదు. గతంలో 'జిందాల్' వారికి ఇచ్చినప్పుడు ఈ సభలో చర్చ జరిగింది. గ్లోబల్‌టెండర్లను పిలిస్తే రాష్ట్రానికి ఆదాయం వస్తుందని చెప్పారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసే స్టీల్ ఫ్యాక్టరీకి ఈ రక్షణా సీల్స్ లిమిటెడ్‌కి ఇచ్చేప్పుడు ఎందుకు ప్రభుత్వం ఆ విధానాన్ని పాటించలేదు. ఈ బాక్సైట్‌కి సంబంధించిన వివరాలు ప్రభుత్వం దగ్గర ఏమి ఉన్నాయి. ఈ రక్షణా స్టీల్స్ లిమిటెడ్‌కి ఎ.పి.ఎమ్.డి.సి. ఏదైతే సప్లైచేస్తామని అంటున్నదో.. 500 కోట్ల రూపాయలు వీరు ఇన్‌వెస్ట్‌మెంట్‌చేస్తారని అన్నారు. కన్‌సార్షియం చేస్తారని అన్నారు. ఇస్పాత్ లిమిటెడ్, ఆమోద ప్రైవేట్

లిమిటెడ్ అనే కంపెనీలు, ఏ కంపెనీల చరిత్ర ఏమిటి అన్న వివరాలను అడిగితే మంత్రి గారు ఆ వివరాలు చెప్పకుండా జనరలైజ్ చేసి చెపుతున్నారు. మంత్రి గార్ని స్పష్టంగా సమాధానం చెప్పమనండి.

శ్రీ బి. శ్రీనివాసరెడ్డి :అధ్యక్షా, వారు ప్రశ్న జనరల్‌గా అడిగారు. ఇప్పుడు స్పెసిఫిక్‌గా చెపుతున్నారు. ఖమ్మంకి సంబంధించిన విషయంలో సభ్యులు స్పెసిఫిక్‌గా ప్రశ్న వేస్తే తప్పకుండా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము.
ఉ.9.30

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, మీరు ఈ ప్రశ్న చూడండి . ఇలాగ సభా సమయాన్ని వృథా చేయడం అంటే యింతకంటే యింకొక ఎగ్జాంపుల్ లేదు. ఎగ్జాట్లీ క్వశ్చన్ చూడండి. రాష్ట్రంలో 2004 వ సంవత్సరం నుండి ప్రాంతాల వారీగా, కంపెనీల వారీగా కేటాయించిన గనుల సంఖ్య ఎంత? సభా సమక్షంలో పెట్టారు. పందొమ్మిది వందల చిల్లర వున్నాయని చెప్పారు.

రెండవది అట్టి కేటాయింపులలో నిబంధనలను అతిక్రమించిన విషయం వాస్తవమేనా?

ఏంటిది? అర్థంపర్థం లేదా? క్వశ్చనేంటి? దానికి స్పెసిఫిక్‌గా కంపెనీకి సంబంధించి వివరాలు అడిగితే ఏమంత్రైనా సమాధానం చెప్పగలడు. నిజంగా మీకు సమాధాం కావాలనే యిలాంటి ప్రశ్న వేస్తారా? స్పెసిఫిక్‌గా ఎందుకు ప్రశ్న వేయరు? మీకు ప్రొవిజను వుంది కదా ఆ పర్టిక్యులర్ కేటాయింపుల గురించి అడగండి. ఎందుకు సభా సమయాన్ని వృథా చేస్తారు? ఏ మంత్రి అయినా 1900 లీజులకు సంబంధించి సమాధానం పట్టుకుని సభకు రాగలడా? ఇది పూర్తిగా అర్థం పర్థం లేనటువంటిది. కేవలం క్వశ్చనవర్ అంతా పాడుచేసే కార్యక్రమం తప్ప మరొకటి కాదు.

శ్రీ పయ్యావుల కేశవ్ : స్పీకర్ సార్, సీనియర్ మంత్రి గారు మాట్లాడుతూ అర్థం పర్థం లేని ప్రశ్నలంటే, మీరు చూడకుండానే వీటిని అనుమతించారా సార్? అంటే వారు అక్యూజింగ్ ది ఛెయిర్. మేం వేసిన ప్రశ్నలన్నీ సభాపతి గారు ఆమోదించిన తర్వాతనే లిస్టులో వస్తాయి. అర్థం పర్థం లేని ప్రశ్నలు మేం వేస్తే సభాపతి గారు అనుమతించారని మధ్యలో నిందించడమా సార్? ఏం మాట్లాడుతున్నారు సార్? వారు ఏం మాట్లాడుతున్నారు? సభాధిపతిని కించపరచడం కాదా? సభ్యులను కించపరచి, సభను కించపరచి...... చాలా స్పష్టంగా మేం అడిగిన ప్రశ్నకు ఇందులో అర్థం పర్థం లేదా సార్? మేం అడిగింది బెరై టీస్, ఐరన్ ఓర్, గ్రనైట్ ......

MR.SPEAKER: Keshav garu one minute.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : ఇప్పుడు ఒక స్పెసిఫిక్ కంపెనీ గురించి జీవో గురించి అడిగారు. మీరు అడిగిన ......

శ్రీ పయ్యావుల కేశవ్ : మేం అడిగినటువంటిది 5 అంశాల మీద మాత్రమే. మహా అయితే, 10 కంపెనీలు 20 కంపెనీలూ లేక 30 కంపెనీలో. కాని యిందులో ఏముంది సార్? రాళ్లు కొట్టుకునే వారి జాబితాలు యిచ్చి, 1900 కంపెనీల జాబితా యిచ్చామని చెప్పి , మేమేదో ఎలాబరేట్‌గా, ట్రాన్స్‌పరెంట్‌గా యిచ్చామని చెప్పి, వాంటెడ్ ఇన్ఫర్మేషన్ తక్కువ యిచ్చి, అన్ వాంటెడ్ ఇన్ఫర్మేషన్ ఎక్కువగా యిచ్చి........ మళ్లా మంత్రి గారు సమర్థించుకునే ప్రయత్నం ఏమిటండీ?

MR.SPEAKER: - Keshav garu one minute please. Please confine to your question.

శ్రీ పయ్యావుల కేశవ్ : మంత్రి గారు యింకా సమర్థించుకునే ప్రయత్నం చేయకూడదు. వారి సభ్యులను కించపరచే విధమైన ధోరణిని ఖండించాలి సార్.

మిస్టర్ స్పీకర్ : మినిష్టరు గారూ ఆ స్పెసిఫిక్ ఆన్సర్, వివరాలు తీసుకుని వచ్చి దానిని మీరు సంబంధిత మెంబర్సుకు పంపించండి. వుయ్‌విల్ గో టు ది నెక్స్ట్ క్వశ్చన్. కేశవ్ గారు చెప్పినట్లు మీరు అడిగిన ప్రశ్నలో గ్రనైట్ కూడా వుంది. బెరైటీస్, ఐరన్ ఓర్, బాక్సైట్ , సీశాండ్ అన్నీ వున్నాయి. అన్నిటిని గురించి కూడా 5 సంవత్సరాలకు సంబంధించి అంటే 2004 నుంచి అడిగారు. it is very difficult. ఎందుకంటే యింత ఎలాబరేట్ వుంటే కష్టం . నేను ఫస్టే చెప్పాను.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

నరేంద్ర గారూ ప్లీజ్ టేక్ యువర్ సీట్.

మిస్టర్ స్పీకర్ : అందుకే, ఇప్పుడు జనరలైజ్డ్ క్వశ్చన్ అయితే, it becomes very difficult to answer. When you want the specific answer, ask specific question. రేవంత్ రెడ్డి గారు స్పెసిఫిక్ గా అడిగారు.

శ్రీ బి. శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, కేశవ్ గారు చెబుతున్నారు. మంత్రి గారూ అన్నిటికీ స్పెసిఫిక్‌గా డీటెయిల్డు ఆన్సర్సు కావాలని. ఇక్కడ 1917 లీజులున్నాయి. ఆ 1917

లీజులకు సంబంధించి గుర్తు పెట్టుకోవాలంటే, కేశవ్ గారికి వీలవుతుందేమో గాని , నా వల్ల కాదు. కేశవ్ గారి లాగా ......

(అంతరాయం )

MR.SPEAKER: Narendra garu let him complete.

(అంతరాయం )

శ్రీ బి. శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, ఏదైనా సభ్యులు అడిగిన ప్రశ్నకు కరెక్టుగా సమాధానం చెబితే బాగుంటుంది. కేశవ్ గారి లాగా నాకు అంత పెద్ద గొంతూ కాదు. చిన్న గొంతు అధ్యక్షా. ఏదో ఒక రకంగా మాట్లాడితే సమాధానం చెప్పడం కరెక్టు కాదు అధ్యక్షా. సభ్యులు రేవంత్ రెడ్డి గారు చెప్పినటువంటి , స్పెసిఫిక్‌గా అడిగినటువంటి రక్షణ సీడ్స్ విషయంలో దానికి సంబంధించిన పూర్తి వివరాలు వారికి పంపిస్తాము.

MR.SPEAKER: O.K.

డా. నాగం జనార్దన రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారిని కొన్ని విషయాలు మీరు స్పెసిఫిక్‌గా అడగమన్నారు. నేను యిప్పుడు స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను.

MR.SPEAKER: One minute. స్పెసిఫిక్‌గా ఒక పర్టిక్యులర్ సంస్థ గురించి అడిగారు. The Minister does not have the answer now, He will send the answer to the Member. ఇప్పుడు మీరు జనరల్‌గా అడిగినప్పుడు అన్నీ 2000 లీజెస్ it is very difficult to rely....

డా. నాగం జనార్దన రెడ్డి : ఓకె. గతంలో ఓబులాపురం విషయం .....

MR.SPEAKER: - You come in some other form. స్పెసిఫిక్‌గా రండి. నా దృష్టంతా మీ పైనే వుంది. గవర్నమెంట్ పైన లేదు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినటువంటి ప్రశ్న గురించి పెద్దలు రెవిన్యూ మినిస్టరు గారు చాలా సవివరంగాచెప్పడం జరిగింది. అయితే ఈ సందర్భంలో తమరి దృష్టికి తీసుకు రావలసిందేమంటే, యిటువంటి జనరలైజ్డ్ క్వశ్చన్స్ వచ్చినప్పుడు నేను తమరిని కోరుకునేది మీ సెక్రెటేరియట్‌కు కూడా కొన్ని ఆదేశాలు యిస్తే బాగుంటుంది. చూడండి అధ్యక్షా, యింత పెద్ద ఆన్సరు తయారు చేసి దీనిని స్టార్డ్ క్వశ్చన్ కింద సప్లిమెంటరీస్‌ని ఎలవ్ చేసి చెప్పమంటే చెప్పడం, అది ఎవరికీ

సాధ్యపడేది కాదు అధ్యక్షా. కాబట్టి, తమరు కూడా యిటువంటి విషయాలలో మన సెక్ర టేరియట్‌ను జాగ్రత్తపడమని చెప్పాలనేది ఒకటి అధ్యక్షా.

ఈ రోజు మీరు గౌరవ మంత్రివర్యులకు ఒక డైరెక్షన్ యిచ్చారు అధ్యక్షా. పర్టి క్యులర్‌గా అడిగినటువంటి స్పెసిఫిక్ క్వశ్చన్‌కి రిటన్ ఆన్సర్ పంపండని చెప్పారు. మీరు చెప్పిన దానిమీద మంత్రి గారు కూడా వెంటనే స్పందించారు. గౌరవ సభ్యులు అడిగిన టువంటి స్పెసిఫిక్ క్వశ్చన్‌కు ఆన్సర్ పంపడం జరుగుతుంది. దీని మీద మనం యింకా కూడా ఎలవ్ చేస్తే , నిన్న మనం యిక్కడ సభలోచూశాము, మెట్రోదగ్గర మొదలై మేఘ మథనం దాకా పోయింది. మొత్తం హౌస్ అంతా ఆ ఒక్క దానితోనే సరిపోయింది. ఈ విధంగా క్వశ్చనవర్‌కు పోతే చాలా మంది మా పార్టీకి చెందినటువంటి సభ్యులు చాలా మందిలో ఈవేళ తమకు ప్రసంగించేందుకు అవకాశం రావడం లేదంటున్నారు. ఆ విషయం చాలా ప్రధానంగా వారిలో వుంది. కాబట్టి దయచేసి ఆ విషయంపై ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుందనేది నా మనవి.
ఉ.9.40

డా. ఎన్. జనార్ధనరెడ్డి(నాగర్‌కర్నూల్): సర్, జి.ఓ.ఎమ్.ఎస్. నంబర్ 151, 152లు హీరాలాల్ మండలం, అనంతపురం డిస్ట్రిక్ట్, ఓబులాపురం మైనింగ్‌కు సంబంధించినవి. అంతర్ గంగమ్మకొండ, సిద్దాపురం మండలం, సిద్దాపురం విలేజ్ మరియు కల్పనగుడి విలేజ్‌లకు సంబంధించినవి. ఓబులాపురం మైనింగ్ కార్పొరేషన్‌కు ప్రయారిటి అప్లికేషన్స్ ప్రక్కనపెట్టి కొన్ని నిబంధనలతో ఈ లీజ్‌లు ఇచ్చారు. 39.48 హెక్టార్స్ ఇచ్చింది వాస్తవమా, కాదా? ఇప్పుడు అక్కడ మైనింగ్ జరుగుతున్న విషయం వాస్తవమా, కాదా? మీరు జి.ఓ.లు పెట్టిన నిబంధనలను అతిక్రమించి మైనింగ్ జరుపుతున్నారా, లేదా? దీని విషయమై మంత్రిగారు చెప్పాలి. రెండవ విషయం ఏమంటే సుంకాలమ్మ టెంపుల్, జి.టి.ఎస్. స్టేషన్స్‌గురించి గత అసెంబ్లీలోనే చర్చించాము. స్పీకర్‌గారి అనుమతితో మేము ఆ ప్రాంతాలను సందర్శించటం కూడా జరిగింది. అక్కడ ఎంతమేరకు అక్రమ మైనింగ్ జరుగుతుందో మీ దృష్టికి తీసుకురావటం జరిగింది. దీనిగురించి మరియు జి.ఓ.151 మరియు 152 గురించి చెప్పాలి.

శ్రీ బి. శ్రీనివాసరెడ్డి: ఓబులాపురం మైనింగ్‌గురించి జనార్ధనరెడ్డిగారు మాట్లాడారు. ఎల్లుండి దీనిపై క్వశ్చన్ ఉన్నది కాబట్టి స్పెసిఫిక్‌గా అప్పుడు సమాధానమిస్తాను. జనార్ధనరెడ్డిగారు చెప్పిన 151, 152 సర్వే నంబర్ల విషయాలు పూర్తిగా హైకోర్ట్‌లో పెండింగ్‌లో ఉన్నాయి.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: అవి జి.ఓ.లు, సర్వే నంబర్లు కావు.

శ్రీ బి. శ్రీనివాసులురెడ్డి: ఇవి పూర్తిగా హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. హైకోర్ట్ డైరెక్షన్ ఇస్తే ఆ ప్రకారం చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. ఓబులాపురంపై ఎల్లుండి క్వశ్చన్ ఉన్నది కాబట్టి పూర్తి సమాధానం అప్పుడు చెబుతాము.

Dr. N. JANARDHANA REDDY: Nothing is in the High Court.

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకర్: ఒక్క నిమిషం ఆగండి. Just sit down, let me finish. I will give you an opportunity, let me allow to talk. Please sit down. There is other Question posted on the issue of Obulapuram mining and it will come up for discussion within two days. స్పెసిఫిక్‌గా ఓబులాపురంపై క్వశ్చన్ ఉన్నది. అప్పుడు I will come out with specific answer అని మంత్రిగారు అన్నారు.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: అప్పుడు నాకు మాట్లాడటానికి అవకాశం ఇస్తారా?

MR. SPEAKER: Yes, I will give you an opportunity at that time. Answer to the question posed by Revant Reddy will be sent to him. Next Question Number ...............

(INTERRUPTIONS)

(ఈ సందర్భంగా శ్రీ ఎమ్. లింగారెడ్డి తనకు కేటాయించిన సీటునుండి లేచి వెల్‌వద్దకు వచ్చారు)

శ్రీ ఎమ్. లింగారెడ్డి: నేను క్వశ్చన్ వేసిన సిగ్నటరి. ఓబులాపురం మైనింగ్‌కు సంబంధించి వచ్చే ప్రశ్నలో నా పేరు లేదు, నా ఛాన్స్ పోతుంది. నేను మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి.............. (అంతరాయం)

(సహచర తెలుగుదేశంపార్టీ శాసనసభ్యుల అభ్యర్థనమేరకు శ్రీ ఎమ్. లింగారెడ్డి తనకు కేటాయించిన సీటువద్దకు వెళ్లారు.)

MR. SPEAKER: Your emotions should be controlled. I don't know whether you are a new Member or old Member. Your emotions should be controlled. Question No. 64(143) is postponed at the request of the Member. Now, Question No.65(242), Minister for Major Irrigation.

(అంతరాయం)

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ శాసనసభ్యులు తమతమ సీట్లనుండి లేచి నిలబడి మాట్లాడే అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు.)

**పుష్కర ఎత్తిపోతల సాగునీటి పథకం**

ప్రశ్న నెం.65(242)

Sri T. Narasimham(Jaggampeta) - Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state:

a) Whether it is a fact that Pushkara Lift Irrigation Scheme started in 2004 with an aim to supply water for irrigation to one Lakh acres in first phase and 85,000 acres in second phase is nearing completion.

b) whether it is also a fact that the works have not been completed within the time frame though the funds have already been released; and

c) If so, the reasons therefore and the time by which it will be completed?

**Minister for Major & Medium Irrigation ( Sri Ponnala Lakshmaiah):**

a) Yes, sir.

b) & C)No Sir,

The Pushkara Lift Irrigation Irrigation Scheme is proposed to give ultimate irrigation potential of 1,86,000 acres. Irrigation potential created so for is 86,094 acres .Government accorded administrative approval for Rs. 606.04 crores for this scheme and the expenditure incurred so for is Rs. 474.69 cores. Two pump houses have been completed. Main canal work will be completed by 6/2010. 27 distributaries are completed out of 30 numbers and the balance of works are proposed to be completed by 6/2010. Out of 11 lifts, 6 lifts have been completed. Some of the works could not be completed due to land acquisition problems, court cases, delay in according permission by the HPC/GAIL/NH/RAILWAYS authorities etc. However the Pushkara Lift Irrigation Scheme is proposed to be completed by 06/2010.

శ్రీ తోట నరసింహం: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పినందుకు వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. మా తూర్పు గోదావరి జిల్లాలోని మెట్ట ప్రాంతానికి నీరందించటానికి ఉద్దేశించిన శ్రీ తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకానికి 2004లో మన గౌరవ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ప్రారంభోత్సవం చేయటం, దానికి రూ.606 కోట్లు నిధులు కేటాయించటం జరిగింది. ఈరోజు వరకు సుమారు రూ.475 కోట్లు ఖర్చుపెట్టటం జరిగింది. మంత్రిగారు చెప్పినట్లుగా ఇప్పటివరకు ఈ పథకంద్వారా 86,094 ఎకరాలకు సాగునీరు కల్పించటం జరిగింది. ఈ పథకం పూర్తయితే మొత్తం 1.86,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. అయితే చాలా చోట్ల కొన్ని పనులు పూర్తికాకపోవటం వలన కాల్వలలోకి నీరు వెళ్లే పరిస్థితి లేదు. పనుల్లో కూడా కొన్నిచోట్ల లోపాలు జరుగుతున్నాయి. కొన్ని ఆటంకాలు ఏర్పడటం వలన టేల్ఎండ్ వరకు నీరు వెళ్లటంలేదు. మెట్ట ప్రాంతమైన మా నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో పనులు జరగని కారణంగా నీరు అందటంలేదు. కొన్ని చోట్ల ఇబ్బందికర పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇతర కారణాలవలన కూడా పూర్తి స్థాయిలో నీరు వెళ్లే పరిస్థితి కనపడుటలేదు. కొన్నిచోట్ల లీకేజెస్ కన్పిస్తున్నాయి. లీకేజెస్‌కు సంబంధించిన ఫోటోస్ మీద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను. తక్షణమే చర్యలు తీసుకుని మా మెట్ట ప్రాంతాన్ని ఆదుకోవాలని సభాముఖంగా కోరుతున్నాను.

(తెలుగుదేశం సభ్యులనుండి అంతరాయం)

ఎవరికీ వినపడే పరిస్థితి లేదు. మెట్ట ప్రాంతానికి వరప్రసాదిని అయిన ........... ................(అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: అధ్యక్షా,............................(అంతరాయం)

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా,............................(అంతరాయం)

శ్రీ ఎమ్. లింగారెడ్డి : అధ్యక్షా,............................(అంతరాయం)

MR. SPEAKER: Yesterday we lost Question Hour. Today again we are going in that direction. You are not interested in finishing the Question Hour. I cannot help it. We have taken enough time for the question. I will not yield to pressure. Please sit down. If anything is there I will allow you. You are not interested in running the House. Question Hour is the property of the House and the Members. We cannot hijack the Question Hour. Please take your seat. I have asked the Minister to give a specific answer regarding the question asked. Written answer will be sent to the Member. Second aspect you come in some other form I will allow you. Disturbing the Question Hour is not proper. It is very important that we finish our Question Hour. Question is over. You want to postpone on the question again?

.

శ్రీ ఎమ్. లింగారెడ్డి : వారిని ప్రభావితం చేయడం చేతకాక మాకు చెబుతున్నారు. డిమాండ్స్‌పైన మాట్లాడమంటున్నారు. అన్నీ డిమాండ్స్‌లో మాట్లాడేటట్లయితే క్వశ్చన్ అవర్ ఎందుకు? ............................(అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: పోస్ట్‌పోన్ చేయండి సర్.

MR. SPEAKER: Question is already answered. Anyway, Minister for Mines, are you willing to repost this Question?

శ్రీ బి. శ్రీనివాసరెడ్డి: అలాగే సర్.

MR. SPEAKER: We will repost this Question, Minister for Mines, please come with the answer.

(ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీకి చెందిన గౌరవసభ్యులు వారికి కేటాయించిన స్థానాలలో ఆశీనులయ్యారు.)

**ఉ.9.50**

MR. SPEAKER : Keep your emotions at home. You cannot express your emotions in the House. This is not proper. When I got emotion, I apologize the Member because it is not right to express our emotions here. We are here to discuss public issues. Public issues are very important. Please sit down.

శ్రీ తోట నరసింహంః అధ్యక్షా, ఈ తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకానికి సంబంధించి కొన్ని ఫీల్డ్ ఛానల్ వర్క్స్ చేయాల్సి వుంది. అట్లాగే చాలా చోట్ల కెనాల్స్ దగ్గర రైతులు తమ పొలాల్లో పని చేయించుకోవాలంటే సరియైన బ్రిడ్జీల నిర్మాణం కూడా చేయాల్సిన అవసరముంది.దాని మీద గతంలో అధికారులకు చాలాసార్లు రిప్రజెంటేషన్స్ కూడా ఇవ్వటం జరిగింది. అలాగే లిఫ్టుకి సంబంధించి చాలా చోట్ల కొన్ని లోపాలు బయటపడ్డాయి. నీరిచ్చే సందర్భంలో కెనాల్‌కి సంబంధించి, పైప్‌లైన్స్‌కు సంబంధించి కొన్ని లీకేజెస్ బయటపడ్డాయి. వాటికి సంబంధించిన ఫోటోలను మీ ద్వారా మంత్రి గారికి పంపిస్తున్నాను.

అధ్యక్షా, ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇంకా కొన్ని పనులు పూర్తి చేయాల్సి వుంది. ఫీల్డ్ ఛానెల్స్ లీకేజీలను అరికట్టాలి. మొన్న శనివారం నీరు రిలీజ్ చేశారు. అయితే ఈ ఫీల్డ్ ఛానల్స్ పూర్తి చేసి కన్‌స్ట్రక్షన్ ఆఫ్ బ్రిడ్జెస్ పూర్తి చేసి ఆశించిన విధంగా లక్షా 86 వేల ఎకరాలకు అంటే తుని వరకు నీరు వెళ్లాల్సిన అవసరముంది. కాని ఈ రోజున కొంత ప్రాంతానికే నీరిచ్చే అవకాశముంది. మిగతా ప్రాంతానికి కూడా నీరివ్వాలని, అలాగే మాకు, ముఖ్యంగా మా మెట్ట ప్రాంతానికి ఈ ప్రాజెక్టు వరప్రదాయిని కాబట్టి దీనికి మా ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు అక్కడి శాసనసభ్యులు శ్రీ తోట వెంకటాచలం పేరు మీద నామకరణం చేయటం జరిగింది. కాని ఈ ప్రశ్నకు సంబంధించిన క్వశ్చన్ అండ్ ఆన్సర్ పేపర్లలో ఎక్కడా ఆ పేరు ప్రస్తావించ లేదు కాబట్టి దాని మీద దృ ష్టి పెట్టాలని, ఈ ఎత్తిపోతల పథకాన్ని సమగ్రంగా, సకాలంలోపూర్తి చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఫీల్డ్ ఛానల్స్‌కు, కెనాల్‌కు సంబంధించిన కొన్ని లీకేజీల గురించి, అట్లాగే బ్రిడ్జీల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం గురించి, అదేవిధంగా బ్యాలెన్స్ ఆయకట్టుకు నీరివ్వాలని అడిగారు. జూన్, 2010 నాటికి ఫీల్డ్ ఛానల్స్, కన్‌స్ట్రక్షన్ ఆఫ్ బ్రిడ్జెస్ పూర్తి చేసి అనుకున్న మేరకు లక్షా 86 వేల ఎకరాలకు నీరిచ్చే వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతోంది. అదేవిధంగా గత సంవత్సరం 86 వేల ఎకరాలకు నీరివ్వడం జరిగింది. ఈ సంవత్సరం లక్షా మూడు వేల ఎకరాలకు నీరిచ్చే కార్యక్రమం జరుగుతోంది. దానికి సంబంధించి జూలై 23న పంపింగ్ ప్రారంభించడం జరిగింది. అనేక కారణాల వల్ల కొంత కాలయాపన జరిగింది. ముఖ్యంగా ఐదు కోర్టు కేసులు ఉండడం వల్ల, రైల్వే లైన్స్ క్రాసింగ్స్ 11 డిస్ట్రిబ్యూటరీలలో ఉండడం వల్ల, అలాగే గెయిల్ మరియు హెచ్‌పిసిసి పైప్‌లైన్స్ నాలుగు చోట్ల ఉండడంవల్ల కాలయాపన జరిగింది. అయినప్పటికీ ఆ ఇబ్బందులన్నీ అధిగమించాము. ఈ పనులన్నీ పురోగతిలో ఉన్నాయి. తప్పకుండా లక్షా 86 వేల ఎకరాలకు వచ్చే ఖరీఫ్‌లో నీరివ్వడం జరుగుతుంది. అలాగే ప్రస్తుతం ట్రయల్ రన్‌లో ఉంది కాబట్టి అందులో తలెత్తిన లోపాల్ని పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయించి అనుకున్న మేరకు నీరిచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

మిస్టర్ స్పీకర్ః ఆ ప్రాజెక్టుకు సంబంధించిన పేరు గురించి సభ్యులు ప్రస్తావించారు. ఆ పేరుతో జీవోవిడుదలైందా? లేదా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః ఇప్పటికే జీవో ఇష్యూ చేశాం అధ్యక్షా.

## మైలవరం త్రాగునీటి పథకం

ప్రశ్న నెం.**66 (514)**

సర్వశ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు(మైలవరం), శ్రీరాం రాజ్‌గోపాల్(జగ్గయ్యపేట),డి.బాలవర్ధన రావు (గన్నవరం)– గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. మైలవరం త్రాగునీటి ప్రాజెక్టును పూర్తి చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

ఆ. సదరు ప్రాజెక్టును రెడ్డిగూడెం, విజయవాడలోని కొన్ని మండలాలలకు విస్తరింపజేసిన విషయం వాస్తవమేనా?

ఇ. సదరు పథకం క్రింద ఇప్పటివరకు ఖర్చు చేసిన మొత్తమెంత? త్రాగునీటి సదుపాయాన్ని సమకూర్చిన గృహాలెన్ని?

**గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ పి. విశ్వరూప్) :**

అ. మైలవరం ప్రాంతంలో త్రాగునీటిని సరఫరా చేయడానికి త్రాగునీటి ప్రాజెక్టును మూడు దశలలో చేపట్టడమయింది. రెండు దశలలోని ప్రాజెక్టులను ఇప్పటికే పూర్తి చేయడమయింది. ఇప్పటివరకు 53 జనావాసాలకు నీటిని సరఫరా చేయడమవుతున్నది. 24 జనావాసాలకు వర్తింపు చేయడానికి మూడవ దశలోని మిగిలిన పని అమలు జరుగుతున్నది.

ఆ. లేదండీ.

ఇ. అన్ని దశలకు రు. 1359.00 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది. సిపిడబ్ల్యుఎస్ పథకం ద్వారా ప్రజా పంపిణీ విధానం కోసం మాత్రమే త్రాగునీటి సరఫరాను రూపొందించడమయింది. ఈ శాఖ ఇళ్లకు ఎటువంటి కనెక్షన్స్ ఇవ్వలేదు.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు: అధ్యక్షా మైలవరం నియోజకవర్గంలో 2000 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావుగారు ఈ స్కీంను మొదలుపెట్టటం జరిగింది.రు. 20 కోట్లతో మొదలు పెట్టిన ఈ స్కీంకు ఈ తొమ్మిదేళ్ల కాలంలో కేవలం రు. 13 కోట్లుఖర్చు పెట్టారంటేనే పనులు ఏ విధంగా జరుగుతున్నాయో అర్థమౌతుంది. క్రిష్ణా నది పక్కనే వున్న రెడ్డిగూడెం మండలంలోని గ్రామాలను కూడా ఈ పథకం క్రింద కవర్ చేస్తామని ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు 2006లో హామీ ఇవ్వటం జరిగింది. దాని గురించి మంత్రి గారు ప్రస్తావించలేదు. అట్లాగే గతంలో లోక్‌సభ స్పీకర్ గారు ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడు మరి కొన్ని హేబిటేషన్స్‌కు శంకుస్థాపన చేశారు. అది ఇంతవరకుపూర్తి కాలేదు. మైలవరం హెడ్‌క్వార్టర్స్‌కు ఇంతవరకు కూడా త్రాగు నీరివ్వలేదు. మంత్రి గారేమో కొత్తగా వచ్చారు. 20 లీటర్ల నీటి క్యాన్‌ను రెండు రూపాయలకు అమ్మటం కాదు. శ్రీ ఎర్రంనాయుడు గారు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నప్పుడు పెద్దయెత్తున వేల కోట్ల రూపాయలు మేం

తీసుకొచ్చిన సంగతి మీకు తెలుసు. మైలవరం హెడ్‌క్వార్టర్స్‌కు త్రాగు నీరివ్వలేదని గతంలో శాసనసభ్యునిగా, మంత్రిగా పని చేసిన కీర్తిశేషులు చనుమోలు వెంకట్రావు గారు తన చివరి రోజులలో ఆవేదన చెందారు. ఈ సిపిడబ్ల్యుఎస్ స్కీంను పూర్తి చేయాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను. మైలవరం హెడ్‌క్వార్టర్స్‌కు మంచినీరివ్వాలంటే రు. 90 లక్షలివ్వాల్సి ఉంటుంది.

మాజీ లోక్‌సభ స్పీకర్ గారు శంకుస్థాపన చేసిన గ్రామాలకు నీరిచ్చేందుకు రు. ఒక కోటి 50 లక్షల రూపాయలు అట్లాగే ముఖ్యమంత్రి గారిచ్చిన హామీ మేరకు రెడ్డిగూడెం మండలంలోని గ్రామాలకు నీరించ్చేందుకు, అట్లాగే విజయవాడ రూరల్ మండలలోతట్టు నియోజకవర్గం, కొత్తగా ఏర్పడ్డ గొల్లపూడి గ్రామాలలో మంచినీటి ఫిల్టర్స్ పెట్ట లేదు. దానిపై శ్రద్ధ వహించాలని నేను మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ః అధ్యక్షా, ఈ సిపిడబ్ల్యుఎస్ స్కీంను రు. 20 కోట్లతో ప్రతిపాదించటం జరిగింది. ఇప్పటికే రెండు దశలు పూర్తయ్యాయి. మొదటి దశలో రు. 645 లక్షలు, రెండవ దశలో రు.655 లక్షలు ఇప్పటికే ఖర్చు చేయటం జరిగింది. రెండు దశలకు కలిపి రు. 13 కోట్లకు పైగా ఖర్చయ్యింది. మూడవ దశలో రు. ఐదు కోట్లకు సంబంధించిన పనుల విషయంలో టెండర్లు కొంత ఆలస్యమయ్యాయి. మూడవ దశలో ఇప్పటికే చంద్రగూడెం, రామచంద్రాపురం గ్రామాలలో పంపులు వేయటం పూర్తయ్యింది. అదేవిధంగా వెల్వడం, పుల్లూరులలో పంపులు వేయటం జరుగుతున్నది. పైప్‌లైన్ నిర్మాణం ఇప్పటికే 18.2 కిలోమీటర్ల మేరకు పూర్తయ్యాయి.
ఉ.10.00

ఆవిధంగా మిగిలిన పని జరుగుతోంది. ఈ మూడు దశలకు కలిపి ఇప్పటి వరకు రూ. 14.92 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. మిగిలిన మూడు పనులు అక్టోబరులో పూర్తి చేసి, మూడు దశల ద్వారా ప్రజలకు తాగునీటిని అందిస్తామని తెలియజేస్తున్నాను. అదే విధంగా మిగిలిన 22 గ్రామాలకు ఇంకా రూ. 15 కోట్లు అవసరమవుతాయి. ఈ రూ. 15 కోట్లను నాబార్డు నుంచి తీసుకొచ్చి గతంలో ఇచ్చిన హామీ మేరకు నాలుగో దశలో ఈ పనులను శాంక్షన్ చేయడం జరుగుతుంది. రెడ్డిగూడెం గురించి గౌరవ సభ్యులు చెప్పారు. ఇప్పటికే అక్కడ fully covered habitations వున్నాయి. అక్కడ 33 గ్రామాలకు గాను 19 పిడబ్ల్యుయస్ పథకాలు, 8 యంపిడబ్ల్యుయస్ పథకాలున్నాయి. మిగిలిన ఆరు గ్రామాలలో – సగటున 500 కన్నా తక్కువ జనాభా వుంది కాబట్టి ఈ పథకాన్ని అక్కడ వర్తింపజేసే అవకాశం లేదు. నాలుగో దశ పూర్తయిన తర్వాత తప్పనిసరిగా ఈ గ్రామాల విషయాన్ని పరిశీలిస్తాం . స్వర్గీయ చనుమోలు వెంకట్రావుగారు ఈ పథకం కావాలని గతంలో ముఖ్యమంత్రిగారి పేషీకి వచ్చి అడగడం జరిగింది. వారి దగ్గరి నుంచి విషయం మా పేషీకి పంపించి, ఈ పథకాన్ని అమలు చేయడానికి ఎంత ఖర్చవుతుందని అడిగారే తప్ప ముఖ్యమంత్రిగారి ఎస్యూరెన్స్ ఏమీ లేదు. ఏదేమైనప్పటికీ ప్రతి గ్రామానికి రక్షిత మంచినీటిని అందించాలని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలు ఇవ్వడం జరిగింది కాబట్టి ఆ మేరకు రాబోయే రోజుల్లో రెడ్డిగూడెం గురించి కూడా ఆలోచిస్తాం . ఇప్పుడు మాత్రం ఈ స్కీము దానికి వర్తింపజేసే అవకాశం లేదు.

(ఈ దశలో సభ్యులు దేవినేని ఉమామహేశ్వరరావు ఇంకా ఏదో చెప్పాలని ప్రయత్నించారు. )

MR. SPEAKER : Umamaheswara Rao garu, you may send it to the Minister.

## కొల్లేరు సరస్సును విహార యాత్రా ప్రాంతంగా అభివృద్ధి పరచుట

ప్రశ్న నెం.67(286)

శ్రీ కె.వెంకట నాగేశ్వరరావు(తణుకు) - గౌరవనీయులైన పర్యాటక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) కొల్లేరు సరస్సును పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం వద్ద ఏవైనా ప్రతిపాదనలున్నాయా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**పర్యాటక శాఖామంత్రి( డాక్టర్ జె. గీతారెడ్డి):**

అ) అవునండీ.

ఆ) కొల్లేరు పక్షుల సంరక్షణాలయాన్ని సందర్శించే పర్యాటకులకు ఎకో-టూరిజం సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి గాను, కేంద్ర ప్రభుత్వం 2007-08 సంవత్సరానికి గాను కేంద్ర ఆర్థిక సహాయం క్రింద రూ. 447.61 లక్షలను కేటాయించి, రూ. 358.09 లక్షలన విడుదల చేసింది. పర్యాటక సౌకర్యాలను కల్పించేందుకు గుడివాకలంక, కాలకుర్రు అనే రెండు ప్రదేశాలను గుర్తించడమైంది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ రూ. 340 లక్షల మొత్తంతో గుడివాకలంకలోను, రూ. 120 లక్షలతో కాలకుర్రులోను పర్యాటక సౌకర్యాలను పెంపొందించేందుకు టెండర్లను ఖరారు చేసింది. గుడివాకలంకలోని పనులను కాంట్రాక్టర్‌కు అప్పగించడమైంది. కాలకుర్రు భూమి వివాదంలో వుంది.

శ్రీ వెంకట నాగేశ్వరరావు: అధ్యక్షా, కొల్లేరు సరస్సు అంతర్జాతీయంగా చాలా ప్రఖ్యాతి గాంచిన సరస్సు . 77 వేల ఎకరాలలో ఇది విస్తరించి వుంది. ఇది గతంలో అన్యాక్రాంతమైతే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మన గౌరవ ముఖ్యమంత్రిగారు దాన్ని ప్రక్షాళన గావించారు. గత 15 సంవత్సరాలు వేలాది పక్షులు అక్కడికి రాకుండా ఆగిపోయిన పరిస్థితుల్లో, ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని ప్రక్షాళన గావించిన తర్వాత మళ్లీ నేడు దేశ, విదేశాల నుంచి వేల కిలోమీటర్ల నుంచి పక్షులు రావడం మొదలైంది. ఆ పక్షులను తిలకించడానికి స్వదేశం నుంచే గాక విదేశాల నుంచి కూడా పర్యాటకులు రావడం జరుగుతోంది. కాబట్టి దాన్ని ఒక మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని మంత్రిగారిని కోరుతున్నాను. 77 వేల ఎకరాల చుట్టూ తిరగడానికి బోటు సౌకర్యం కల్పిస్తే అక్కడ వున్న వారికి జీవనాధారం దొరుకుతుంది. కేరళలోని అలిపి ఏరియాలో బోటు సౌకర్యం కల్పించడంతో వేలాది

మంది విదేశీ, స్వదేశీ యాత్రికులు అక్కడకు వెళ్లడం జరుగుతోంది. కొల్లేరు సరస్సు ప్రాంతంలో కూడా అటువంటి సౌకర్యం ఏర్పాటు చేసే అవకాశం ఏదైనా వుందా? అటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి, పక్షుల సంరక్షణాలయాలకు అంతర్జాతీయంగా నిధులు వచ్చే అవకాశం వుందన్నారు. దాని గురించి ఏమైనా ఆలోచించారా? దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు తేవడానికి అవకాశం వుంది కాబట్టి దాని గురించి మీరు ఆలోచన చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. దీని గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బాగా అభివృద్ధి చేస్తే, విదేశీ పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చి మనకు విదేశీమారక ద్రవ్యం పెద్ద మొత్తంలో రావడానికి అవకాశం వుంది కాబట్టి ఆ దిశలో ఆలోచించమని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

డాక్టర్ జె. గీతారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసిన సూచనలలో కొన్నింటిని ఇప్పటికే పాటించడం జరుగుతోంది. వారు సభకు చెప్పినట్లుగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గౌరవ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారు ఎంతో ధైర్య సాహసాలతో కొల్లేరు సరస్సు ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టడం నిజంగా చారిత్రాత్మకమైనది. ఈరోజు ఆ సరస్సు మళ్లీ మనకు దక్కిందంటే, ఆ ఘనత మన ముఖ్యమంత్రిగారికే దక్కుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. దీని అభివృద్ధికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి వనరులు తెచ్చుకునే దిశలో మేము పయనిస్తున్నాం . కొల్లేరు సరస్సును ఒక మేజర్ పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దే దిశంలో మేము నడుస్తున్నాం . భారత ప్రభుత్వం నుంచి దీనికి ఎన్ని నిధులు వచ్చాయో ఇంతకు ముందే చెప్పడం జరిగింది. మేము ఏమి చేయబోతున్నాం, ఎక్కడ ఏది ఐడెంటిఫై చేస్తున్నాం తదితర సమాచారం కావాలంటే వారికి రాసి పంపిస్తాను. ప్రస్తుతం నాదగ్గర వున్న వివరాల మేరకు – గుడివాకలంకలో 12 కాటేజీలు, రెస్పెషన్, రెస్టారెంట్, యుటిలిటీ బ్లాక్ అంటే ఒక హెల్త్ క్లబ్, వాషింగ్ రూము, ఛేంజింగ్ క్యాబికల్స్, ఎకో క్యాంప్, టూరిజం ఎమినిటీస్, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్స్ కట్టడం జరుగుతోంది. కాలకుర్రు లో బేస్ క్యాంపు అంటే రిస్పెషన్, రెస్టారెంట్, విజిటర్స్ ఫెసిలిటీస్, ఆరు రూములు, టాయిలెట్స్ కడుతున్నాం . బోటింగ్ కొరకు జెట్టీ కూడా కట్టిస్తున్నాం . కాంపౌండ్ వాల్, ల్యాండ్ స్కేపింగ్ తదితరవి ఏర్పాటు చేసి చాలాచాలా సుందరంగా ఆ ప్రాంతాన్ని తీర్చిదిద్దే దిశలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డిగారి ఆధ్వర్యంలో మా శాఖ పయనిస్తోంది. వచ్చే రోజుల్లో వాళ్లు మమ్ములను తప్పకుండా అభినందిస్తారని నమ్ముతూ, ఇది సంపూర్ణమైన జవాబు అయినప్పటికీ, ఇంకా ఏవైనా వివరాలు కావాలంటే రాసి పంపిస్తాను .

## భూపాలపల్లి నియోజకవర్గం, మొగుళ్లపల్లి వద్ద వంతెన

ప్రశ్న నెం.68(165)

శ్రీ జి. వెంకటరమణారెడ్డి (భూపాలపల్లె)–గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రూ. 4.00 కోట్ల అంచనా వ్యయంతో వరంగల్లు జిల్లా, భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని మొగుల్లపల్లి మండలంలో మొగుల్లపల్లిని నవాబ్‌పేటను కలుపుతూ వంతెనను నిర్మించడానికి ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ ) సదరు మొత్తాన్ని రూ. 4.00 కోట్ల నుండి రూ. 9.50 కోట్లకు పెంచిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, సదరు వంతెన నిర్మాణాన్ని ఆరంభించడమైందా? అయితే, దాన్ని ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి( శ్రీ బొత్స సత్యనారాయణ):**

అ) అవునండీ . రూ. 5.00కోట్ల అంచనా వ్యయంతో సదరు వంతెనకు ప్రభుత్వం పరిపాలక మంజూరు నిచ్చింది.

ఆ) అవునండీ. రూ. 9.50 కోట్ల అంచనా వ్యయంతో (ఆర్ఐడియఫ్-xv ) క్రింద మంజూరు నిమిత్తం ప్రతిపాదన పరిశీలనలో వుంది.

ఇ) లేదండీ

శ్రీ జి. వెంకటరమణారెడ్డి : అధ్యక్షా, 2007 సంవత్సరంలో రూ. 4.5కోట్లలతో ఈ బ్రిడ్జీని పూర్తి చేయాలని ఆనాడు మా జిల్లా మంత్రి పొన్నాల లక్ష్మయ్య గారి చేతుల మీదుగా దానికి ఫౌండేషన్ వేశారు గానీ ఇంతవరకు అది కార్యరూపం దాల్చలేదు. రెండు మండలాలను కలిపే ఈ వాగుపై వంతెన లేకపోవడంతో ఆ రెండు మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంత్రిగారు మూడో ప్రశ్నకు సమాధానం చెబుతూ, లేదండీ అన్నారు. దీన్ని ఎప్పటిలోగాపూర్తి చేస్తారు? ఇది పూర్తి కాకపోతే, వర్షాకాలంలో ప్రక్కన వున్న మండలానికి వెళ్లాలంటే ఆ ప్రజలు వంద కిలోమీటర్లు చుట్టూ తిరిగి పోవలసి వస్తుంది. కాబట్టి తక్షణమే ఈ బ్రిడ్జీ నిర్మాణం చేపట్టి ఆ రెండు మండలాల ప్రజలకు ఆ సౌకర్యం కల్పించవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన వంతెనకు సంబంధించి 2008 లో పరిపాలనా అనుమతి ఇవ్వడం జరిగింది. వారు రూ. 4కోట్ల అంచనా వ్యయం అన్నారు. కాదు, రూ. 5కోట్లకు అనుమతి ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత డీటెయిల్డ్ ఎస్టిమేషన్ ప్రిపేర్ చేసి, డిజైన్స్, ప్రస్తుతం వున్న రేట్లు మొత్తం కలుపుకుని రూ. 9.50 కోట్లకు పెంచడం జరిగింది. టెండర్లు పిలవడం జరగలేదు. రూ. 9.50 కోట్లతో ఈ పనిని పూర్తి చేయాలన్నది ప్రభుత్వ పరిశీలనలో వుంది. నిధులు సమకూరిన తర్వాత వారు చెప్పిన కార్యక్రమం పరిశీలిస్తాం .

## చిత్తూరు జిల్లాలో గాలేరు నగరి సుజల స్రవంతి

ప్రశ్న నెం. 70 (394)

Sri Bojjala Gopala Krishna Reddy(Srikalahasti), Sri Gali Muddukrishnama Naidu, Sri N.Amarnath Reddy (Palamanar)- Will the Minister for major Irrigation and Medium Irrrigation be pleased to state:

a) whether it is a fact that there is an inordinate delay in implementation of Galeru Nagari Sujala Sravanthi Schemes in Chittoor District,

b) Whether it also la fact that there is delay in payment of compensation to the farmers who lost their lands for the project and that funds allocated were transferred to Kadapa,

c) Whether there is any proposal to feed all Minor Irrigation Tanks reroute for stabilizing ayacut, and

d) If so, the steps taken by the Government in this regard.

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION ( SRI PONNALA LAKSHMAIAH ):**

a) No, Sir,

All the 6 package works of GNSS Phase II in Chittoor District were entrusted to the agencies with agreement period of four years which lass upto l2011.

b) No, Sir,

c) No, Sir,

d) Does not arise.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ః అధ్యక్షా, గాలేరు-నగరి ప్రాజెక్టు పనులను రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించినా ఇప్పటివరకు ఐదు శాతం పనులు కూడా జరగలేదు. మొత్తం నిధులు, నీళ్లు కడపకు తీసుకపోతున్నారు. చిత్తూరు జిల్లాకు అన్యాయం జరుగుతోంది. ముఖ్యంగా ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించి చిత్తూరు జిల్లాకు కేటాయించిన నిధులు కూడా కడప జిల్లాకు పోతున్నాయి. ఈరోజు వారి పేపరైన సాక్షి దినపత్రికలో "గాలేరు-నగరి లో అవినీతి వరద " అని వచ్చింది. ఎవరి పొలాలైతే ఈ ప్రాజెక్టు మూలంగా పోతున్నాయో వారికి డబ్బులు ఇవ్వడం లేదు, ఎవరి పొలాలైతే పోకుండా దూరంగా వున్నాయో అటువంటి వారికి డబ్బులు ఇస్తున్నారు. ఈవిధంగా గోల్‌మాల్ చేస్తున్నారు, ఆ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? చిత్తూరు జిల్లాలో ల్యాండ్ అక్విజిషన్ క్రింద భూములు కోల్పోయిన రైతులకు ఎప్పటిలోగా డబ్బులు చెల్లిస్తారు? ఈ ప్రాజెక్టుకు సంబంధించి నిర్ధిష్టమైన కాలవ్యవధి 2011 సంవత్సరమని చెప్పారు. 2011 కు పూర్తి చేసే పరిస్థితుల్లో నీళ్లు లేరు. మొత్తం కాన్‌సంట్రేషన్ కడప జిల్లాకు సంబంధించే చేస్తున్నారే తప్ప చిత్తూరు జిల్లాకు సంబంధించిన పనులలో ఏమాత్రం శ్రద్ధ వహించడం లేదు.

ఉ.10.10

ఆ దారిలో ఉండే చెరువులకు నీళ్లు ఇవ్వడానికి ఇబ్బంది ఏమిటో తెలియదు. సర్‌ప్లస్ వాటర్ కాదు అస్యూర్డ్ వాటర్ కావాలని ఎన్.టి. రామారావుగారు ఉన్న సమయంలో రాజశేఖర్ రెడ్డిగారు పట్టు పట్టడం జరిగింది. అటువంటి వ్యక్తి ఈ రోజు ట్రిబ్యునల్ ముందు మేము సర్‌ప్లస్ వాటర్ అడగము అని అఫిడవిట్ ఇచ్చారట. అది వాస్తవమా, కాదా? సర్‌ప్లస్ వాటర్ యొక్క హక్కులను మనం కోల్పోయిన వాళ్లమవుతామా, కాదా? నార్త్ ఈస్ట్ మాన్‌సూన్‌లు వస్తే చెరువులు నిండుతాయి. హోల్డింగ్ కెపాసిటీ ఆఫ్ ట్యాంక్ తగ్గిపోతున్నాయి. కనీసం ఈ నీళ్లు అయినా వస్తే చెరువులు నిండుతాయనుకుంటే దానిలో లేదండీ

అంటున్నారు. చెరువులకు నీళ్లు ఇవ్వమని అడుగుతున్నాము. ఇంకో సప్లమెంటరీ ముద్దుకృష్ణమ నాయుడుకి ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ఃమీరు అడిగారు కాబట్టి మీరే అడగండి. But only confine to that question but don't extend to other question.

శ్రీ బొజ్జల గోపాల కృష్ణా రెడ్డిః బాలాజీ రిజర్వాయర్, శ్రీనివాస రిజర్వాయర్, పద్మాసాగర్ ఇవన్నీ స్టార్ట్ చేయలేదు. రామాపురం తిరుపతికి నీళ్లు ఇచ్చే స్కీముకు ఇందులో నీటిని ఇవ్వవచ్చు. అరణ్యార్ ప్రాజెక్ట్ చిత్తూరు జిల్లాలో అన్ని ట్యాంకులలో ఉన్న రిజర్వాయర్సుకు నీళ్లు ఇచ్చే ప్రతిపాదన తీసుకుంటారా, లేదా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, గౌరవసభ్యులు 2011 నాటికి పూర్తి అవుతున్న దానిలో ఆందోళన వ్యక్తం చేస్తే ఫరవాలేదు. కాని చిత్తూరు జిల్లాకు కాకుండా కడప జిల్లాకు తీసుకుపోతున్నారనే అవాస్తవాన్ని ప్రజలకు తెలియచేసి లబ్ధి పొందడం పొరపాటు అధ్యక్షా. మీరు చెప్పింది అవాస్తవమని రుజువు చేస్తాను. కడప జిల్లాకు నిధులన్నీ పోతున్నాయని, పనులు నత్త నడక నడుస్తున్నాయని సభ్యులు అన్నారు. రెండవ దశలో పద్నాలుగు ప్యాకేజిలు ఉన్నాయి. కడపలో 8 ప్యాకేజెస్, చిత్తూరు జిల్లాలో 6 ప్యాకేజెస్ ఉన్నాయి. ఈ ఆరు ప్యాకేజీలలో ఇప్పటి వరకు అయిన ఖర్చు తే.25.3.08 నాటికి రు.80.2 కోట్లు అయితే కడప జిల్లాలో రు.72.89కోట్లు పనులు మాత్రమే జరిగాయి. ఆరు ప్యాకేజీలలో ఎక్కువగా పనులు జరుగుతున్నాయి. కడపలో ఉన్న 8 ప్యాకేజిలలో తక్కువ పనులు జరిగాయని గుర్తించాలి. చిత్తూరు జిల్లా, కడప జిల్లా సంగతి చెప్పాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః నియోజక వర్గాల గురించి చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః నియోజక వర్గాల గురించి కావాలంటే తరువాత చెబుతాను. నా దగ్గర సమాధానం లేదు. 358 ఎకరాల భూసేకరణకుగాను రు.13 కోట్లు పేమెంట్ చేయడం జరిగింది. నిన్ననే ఇంకో రు.30 కోట్లు విడుదల చేయడం జరిగింది. త్వరలోనే ఇస్తాము. మరో 858 ఎకరాలకు వివిధ స్థాయిలలో భూసేకరణ కార్యక్రమం ఉంది. ఎన్‌రూట్‌లో ఉన్న విలేజెస్‌లో ఉన్న చిన్న నీటి వనరులు నింపడానికి ఏమి ప్రతిపాదన ఉందంటే లేదని చెప్పాను. కరువు పీడిత ప్రాంతాలలో భూగర్భ జలాలు అడుగంటుతున్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా వరద నీటిని తీసుకువెళ్లే ఈ కార్యక్రమం క్రింద కొత్త ఆయకట్టు చేయడానికి నిర్దేశించిన ప్రాంతం కాబట్టి ప్రస్తుతం ఉన్న నీటి వనరులు పొందడానికి ఆస్కారం లేదని అర్థం చేసుకోమని కోరుతున్నాను. కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ ముందు వాదన చేశారా?వరద నీటిని తీసుకువెళ్లడానికి వ్రాసిచ్చామని అన్నారు. కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ కాలపరిమితిలో వరదలను వినియోగించుకునే స్వేచ్ఛ ఉండి కూడా చేసుకోలేని స్థితిలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి జలయజ్ఞంలో భాగంగా చేపట్టిన ప్రాజెక్టులను తగ్గించుకోవాలి. ఈ స్వేచ్ఛలో ఇతర రాష్ట్రాలు వాటా అడుగుతున్నప్పటికీ ఈ స్వేచ్ఛను మరీ స్వేచ్ఛ కాకుండా పూర్తి స్థాయి అధికారం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కావాలని కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువెస్తున్నాను.

**MR. SPEAKER : Question Hour is over**.

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము-1)

**All Papers slated in the agenda deemed to have been placed on the Table of the House.**

సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

1) A copy of the 8th Annual Report of the Northern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2007-2008, as required under Sections No.617, 619-A and 619-B of the Companies Act, 1956.

2) A copy of the 8th Annual Report of the Eastern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2007-2008, as required under Sections 617, 619-A and 619-B of the Companies Act, 1956.

3) A copy of each of the 20th and 21st Annual Reports of the Andhra Pradesh Technology Services Limited for the years 2005-2006 and 2006-2007, as required under Section-619-A(3) of the Companies Act, 1956, along with reasons for delay.

MR. SPEAKER : I wish to inform the House that…ఈ రోజు మన విజయ రామరాజుగారి పుట్టిన రోజు. మంత్రిగారు చాలా సీనియర్ మెంబర్. ఆరుసార్లు లెజిస్లేటర్‌గా, మూడు సార్లు ఎమ్.పి.గా ఉన్నారు. మీ అందరి తరపున ... On behalf of the House and on my own behalf, I wish him many happy returns of the day.

**(Thumping of desks by the Members)**

Now, Tea-Break for 10 minutes.

**(The House then adjourned at 10-15 AM for Tea-Break for ten minutes)**

(The House re-assembled at 10.36 AM with Hon'ble Mr. Deputy Speaker in the Chair)

MR. DEPUTY SPEAKER: Now discussion on Budget.

(At that juncture some of the Hon'ble Members reminded about Zero Hour and demanded about taking up of Zero Hour)

MR. DEPUTY SPEAKER: Today, there is no Zero Hour. ఈ రోజు జీరో అవర్ లేదు. We will directly go to the discussion on Budget. Sambasiva Rao garu from CPI.

( అంతరాయం )

## 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

## 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై ఏడవరోజు సాధారణ చర్చ

శ్రీ కె. సాంబశివరావు (కొత్తగూడెం): ఎట్టకేలకు గత 5 రోజుల నుండి మాకు అవకాశం వస్తుందన్న బ్యాక్‌గ్రౌండ్‌లో చివరలో తప్పనిసరి పరిస్థితులలో ఈ అవకాశం కల్పించినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు. ఇదే సందర్భంలో నేను మనవి చేసేదేమంటే సిపిఐ అయినా, సిపిఐ(యం) అయినా, బిజెపి అయినా, లోక్‌సత్తా అయినా మేము చిన్న పార్టీలు అంటే మైనారిటీ విభాగానికి సంబంధించిన వాళ్లము, బలహీన వర్గానికి సంబంధించిన వాళ్లము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : అట్లేమి లేదండీ, మీరు అలా అనుకోకండి సాంబశివరావు గారు. సభా సమయం అనేది పార్టీల వారీగా బిఏసిలో మనం నిర్ణయించుకుంటాము. అది మీరు చిన్న పార్టీ అని, మైనారిటీ పార్టీ అని అటువంటివి ఏమీ అనకండి దయచేసి.

SRI K. SAMBASIVA RAO: My humble request to you is to be considerable towards smaller Parties. సర్, వాస్తవంగా 1956లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు అయిన దగ్గరి నుండి ఈ బడ్జెట్‌లను మనం ప్రతి సంవత్సరమూ ప్రవేశపెట్టుకొనేటటువంటి చట్టబద్ధ ఆచారం మన ముందు వుంది. దానిలో భాగంగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన ప్రతి సందర్భంలో కుడి వైపున వుండేవారు చప్పట్ల ద్వారా లేకపోతే బల్లలు చరచడం ద్వారా బడ్జెట్ ఆమోదాన్ని తెలియజేస్తున్నారు. ఎడమ వైపున వుండేవారు ఆక్షేపణలు తెలియజేస్తున్నారు. ఇది సాంప్రదాయంగా వస్తుంది. కానీ వాస్తవంగా ఇన్ని సంవత్సరాల ఈ కాలంలో ఈ బడ్జెట్‌ల వలన బడ్జెట్ ఏ ప్రయోజనాన్ని ఆశించి ఈ చట్టంలో ఇమిడ్చారో ఆ ప్రయోజనానికి సాఫల్యత లభించలేదు అన్నది నేను బలంగా అభిప్రాయపడుతున్నాను. బడ్జెట్ అనేది రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి, రాష్ట్రంలో వున్నటువంటి అన్ని వర్గాల ప్రజలను ఒక సమాన స్థాయికి తీసుకురావడానికి దోహదకారి కావాలి. కానీ దురదృష్టవశాత్తూ మన ఆంధ్ర రాష్ట్రంలో, భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రం ఒక భాగం అయినా ఈ బడ్జెట్ అనే ప్రక్రియను డబ్బులు ఖర్చు పెట్టుకోవడం కొరకు సాంకేతికంగా ఉపయోగించుకొనేటటువంటి ఒక నిబంధనలాగా దీనిని ఉపయోగించుకుంటున్నారు. అందులో భాగంగా దీని ఒరిజినల్ పర్పస్ ఏమిటో ఆ పర్పస్ సర్వ్ కాకుండా రాష్ట్రంలో పోగైన సంపద మొత్తం కూడా కొద్ది వర్గాలకే చెందే విధంగా ప్రభుత్వాలు, ఏ ప్రభుత్వం పేరూ నేను చెప్పను. ఇంతకాలం జరిగినటువంటి ప్రభుత్వాలు ఆ విధానాలు కొనసాగించాయి. ఈ రాష్ట్రంలో ఎన్ని మనం బడ్జెట్‌లో పెట్టుకున్నా ఇప్పటికీ కూడా ఆచరణలో సామాన్యుడికి, పేదవాడికి, మధ్యతరగతికి సంబంధించిన వర్గీయుడికి ఎటువంటి ప్రయోజనం లభించలేదని నేను బలంగా విశ్వసిస్తున్నాను.

ఉ.10.40

ఇవ్వాళ కొద్దోగొప్పో ఏదైనా అభివృద్ధి జరిగి ఉంటే అది ఈ ప్రపంచంలో వచ్చినటువంటి శాస్త్రసాంకేతిక రంగాల ఫలితాల ద్వారానే గ్రామాలకు వచ్చాయి. ప్రభుత్వ విధానాల వల్ల క్రింది స్థాయి వర్గాల వారికి ఉపాయోగం జరగలేదని భావిస్తున్నాను. పేద వారి కోసమే సంక్షేమ పథకాలని మన మిత్రులు చెబుతున్నారు. సంక్షేమ పథకాల బండారం లోపలికి వెళ్తే పేద వారికి తాయిలాల్లాగ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. తెలుగుదేశం వారు పెన్షన్ పథకం క్రింద డెబ్బై అయిదు రూపాయలిస్తే, మేము రెండు వందల రూపాయలిస్తున్నామని చెబుతున్నారు. ఈ విధంగా వాళ్లు, వీళ్లూ మేము ఎక్కువ చేసామంటే మేము ఎక్కువ చేసామని చెబుతున్నారు. ఈ డబ్బు ఎవరిది? ఈ డబ్బు ఎక్కడ నుండి వచ్చింది? క్రింది స్థాయిలో ఉన్నటువంటి సామాన్యుడు కష్టం చేసి, పొలాలలో, కార్ఖానాలలో,అసంఘటిత రంగంలో మూటలు మోస్తే, బండలు పగలగొడితే వచ్చిన స్వేదం నుండి వెలువడ్డ సంపద ఇది. ఆ సంపద ఒక చోటకి వస్తే, దానిని తిరిగి క్రిందికి తీసుకెళ్లకుండా వారికి భిక్షం లాగ, ఎంగిలి మెతుకుల్లాగ పేద వారికి తాయిలాల్లాగ విదిలిస్తూ మిగిలిందంతా కొద్దిమందికి పోగయ్యేలాగ చేస్తున్నారు. మేము సంక్షేమ చేస్తున్నామని, ఇంతకంటే మంచి బడ్జెట్ ఏముంది అనే ప్రయత్నంలో ఉన్నారు. ఆ విధమైన మాటలను మనం వింటున్నాము. కేంద్రప్రభుత్వం ఈ దేశంలో ఉన్న ప్రజల స్థితిగతులను స్టడీ చేయడానికి సేన్ గుప్తా కమిటీని వేసింది. యు.పి.ఏ ప్రభుత్వం, పార్లమెంట్‌సభ్యుడిగా ఉన్న సేన్ గుప్తా అధ్యక్షతన వేసిన కమిటీ అది. వారు స్పష్టంగా చెప్పారు. ఈ దేశంలో నూటికి డెబ్బై ఎనిమిది మంది కేవలం ఇరవై వేల రూపాయల ఆదాయంతో బ్రతుకుతున్న దుస్థితి ఈ అరవై ఏళ్ల స్వతంత్ర పరిపాలన అనంతరం కూడా కొనసాగుతుందని చెప్పారు. ఈ బడ్జెట్‌లు ఎటు పోయాయి? బడ్జెట్‌లో మన విధానాలు, మన ప్రాధాన్యతాంశాలు ఏమి అయ్యాయి? దాని పర్పస్ నెరవేరిందా లేదా అనేది మనం అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. రోశయ్య గారు లక్షా మూడు వేల కోట్ల రూపాయలతో కూడిన

బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ ఆర్థిక మంద్య కాలంలో, డబ్బులు లేని కాలంలో కూడా మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని సంతృప్తితో ఉన్నారు. పాలకపక్షం కూడా సంతృప్తిగా ఉంది. చాలా మంది తెలియని మా లంటి వాళ్లు కూడా మంచి బడ్జెట్ అంటున్నారు. వాస్తంగా, ఆర్థికమాంద్యం ఉన్నా, డబ్బు లేని పరిస్థితి ఉందా అని అడుగుతున్నాను. డబ్బు ఎక్కడ ఉంటుందో అందరికీ తెలుసు. ఇవ్వాళ ఒక వెయ్యి రూపాయలు తీసుకొచ్చి మనకున్న సంపద ఇదే, దీంట్లోనే పంచుకుందామనే ధోరణికి మనం అలవాటు పడ్డాము. అలా కాకుండా, నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండి, ధైర్యం ఉంటే డబ్బు ఎక్కడుందో ప్రభుత్వం చెప్పాలి. నాలుగు లక్షల కోట్ల రూపాయలు మన భారతదేశంలో పన్నులు కట్టకుండా ఎగ్గొట్టిన వారున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు యాభై వేల కోట్ల రూపాయలు పన్నులు ఎగ్గొట్టిన వారున్నారు. వారికి అవి నిరర్థక ఆస్తులుగా ఉన్నాయి. ఇప్పుడున్న అసెంబ్లీలో కూడా అనేక మంది పన్నులు కట్టకుండా, నిరర్థక ఆస్తుల పేరుతో వాటిని రద్దు చేసిన పరిస్థితి ఉంది. వారి పేర్లు నేను చెప్పడం సబబు కాదు. అందువల్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అ డబ్బును బయటకి తీయాలి. పన్నులు కట్టకుండా ఎగ్గొట్టబడిన డబ్బులు , స్విస్ బ్యాంకులలో దాచుకున్న డబ్బులు తీయవలసి వుంటే, ఆ డబ్బును తీయకుండా, మాకు ఆదాయం ఇంతే ఉంది, సంపదలో ఇంతకంటే మార్గం లేదు దీంట్లో నే చాలా ప్రయోజనాలు చేస్తున్నామని చెప్పడం అనేది కరెక్ట్ కాదు.

అధ్యక్షా, అదే విధంగా ఇంకొక అంశాన్ని ప్రస్తావిస్తున్నాను. ఇవ్వాళ అవినీతి అనేది వట వృక్షం లాగ వేళ్లూని ఉంది. ముఖ్యంగా జయప్రకాశ్ నారాయణ్ గారు అవినీతి పైన ఒక బిల్లును ప్రవేశపెట్టాలని కోరుకుంటున్నారు. మన రాజీవ్ గాంధి గారు చెప్పిన భాషను మనం అర్థం చేసుకుంటే వంద రూపాయలలో కేవలం పదిహేను రూపాయలు మాత్రమే క్రింది స్థాయివారికి అందుతున్నాయి. రాహుల్ గాంధి గారి భాషలో అయితే వందలో అయిదు రూపాయలు మాత్రమే క్రింది స్థాయి వారికి అందుతున్నాయి. అవినీతిని అంతమొందించకుండా అవినీతి పరంగా స్విస్ బ్యాంకులలో దాచుకున్న వేల కోట్ల రూపాయలు నల్ల డబ్బు జోలికి వెళ్లడం లేదు. మనకున్నటువంటి కొద్ది డబ్బులో ఇన్ని ప్రయోజనాలు చేయాలంటే సాధ్యం కాదు. కాబట్టి ఆచరణలో ఈ బడ్జెట్ నిజస్వరూపం ఏమిటంటే, ఇది పేద వాడికి మేలు చేసే బడ్జెట్ కాదని అంటున్నాను. ఇది కేవలం ధనిక వర్గాల ప్రయోజనాలను కాపాడడానికి ఉద్దేశించబడిన బడ్జెట్ మాత్రమే అని భావిస్తున్నాను.

అధ్యక్షా, అదే విధంగా రాజశేఖర రెడ్డి గారు మొన్న సమాధానం చెబుతూ చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడు వారు చేసిన ఒప్పందాలను ప్రస్తావించారు. 2004కు పూర్వం కమ్యూనిస్ట్ పార్టీలు, కాంగ్రెస్ పార్టీ కలిసి చంద్రబాబు గారి తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశాము. అయితే రాజశేఖరరెడ్డి గారు ఆనాడు చెప్పింది ఏమిటంటే, వందలో 1.5 శాతం కార్మిక వర్గాన్ని కుదించుకోడానికి ప్రపంచబ్యాంకుతో తెలుగుదేశం పార్టీ వారు ఒప్పందం చేసుకున్నారు అని అన్నారు. అదే విధంగా జి.వి.కె, స్పెక్ట్రమ్ వంటి పవర్‌ప్లాంట్స్ వద్ద నుండి కమీషన్స్ తీసుకొని తెలుగుదేశం వాళ్లు వారికి రాసిచ్చారని అన్నారు. ఇటువంటివి అన్నింటికీ వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపాము. అదే విధంగా ప్రపంచబ్యాంకు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపాము. అవన్నీ రాజశేఖరరెడ్డి గారు చెబితే మేము సంతోషించాము. విడివిడిగా, గ్రూపుల వారీగా మీటింగ్స్ పెట్టి మరీ చెప్పారు. వారు ఏ విధానాలను అనుసరించారో వాటిని రద్దు చేస్తాము, కొత్త ఒప్పందాలతో మా ప్రభుత్వాన్ని నడుపతామని చెప్పారు. ఆనాడు కాగితాలలో 1.5 శాతం ఎంప్లాయ్‌మెంట్‌ని తగ్గించడానికి వారు ఒప్పుకున్నారు. వీరు ఏదీ ఒప్పుకోకుండానే ప్రతి సంవత్సరం అన్ని విభాగాలలోని ఉద్యోగాలు ఆటోమ్యాటిక్‌గా తగ్గిపోతున్నాయి. రిటైర్డ్ అయ్యేవారు రిటైర్డ్

అవుతున్నారు. వి.ఆర్.ఎస్ పేరుతో కొంత మంది ఉద్యోగులు తొలగించబడుతున్నారు. వారి స్థానంలో ఒక ఉద్యోగి కూడా ఉండడం లేదని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. లక్షా పదిహేను వేల మంది పనిచేస్తున్న సింగరేణి సంస్థలో కేవలం డెబ్బై వేల మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఈ అయిదేళ్లలో దాదాపు 15 నుండి 20 వేల మంది అక్కడే దిగిపోవడం జరిగింది. వాస్తవంగా చూస్తే, ఆనాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో ఈనాటి రాజశేఖరరెడ్డి గారి పాలనలో ఆ అంశంలో ఏ విధమైన తేడాలేదని నేను భావిస్తున్నాను. చంద్రబాబు నాయుడు గారు ఎక్స్‌పోజ్ అయారు, రాజశేఖర రెడ్డి గారు ఎక్స్‌పోజ్ అవ్వడం లేదు. రాజశేఖర రెడ్డి గారు తెలివిగా, అర్థం కాని పద్ధతులను అనుసరిస్తున్నట్లుగా నేను భావిస్తున్నాను. ఇవ్వాళ రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదు. ఇప్పుడే క్వశ్చన్ అవర్ ముందు చర్చ జరిగింది. పర్మినెంట్ ఉద్యోగాలు లేవు. అయిదున్నర లక్షల మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. హోమ్‌గార్డ్స్, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్త్ వర్కర్స్, విద్యా వాలంటీర్లు ఈ విధంగా లక్షలాది మంది ఉద్యోగ భద్రత లేకుండా నెలకు వెయ్యి నుండి మూడు వేల రూపాయల జీతంతో పనిచేస్తున్న పరిస్థితి ఉంది. వారిని పర్మినెంట్ చేయడం లేదు. ఆ ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా ఏమిటని అడుగుతున్నాను. రెండు వేల కోట్ల రూపాయల రెవెన్యూ మిగులు ఉందని రోశయ్య గారు చెప్పుకుంటున్నారు. రెవెన్యూ మిగులు అంటే అర్థం ఏమిటి? రెవెన్యూ అంటే ఏమిటి? సిస్తుల ద్వారా లేక కేంద్రప్రభుత్వం ఇచ్చే గ్రాంటులు, ట్యాక్సుల ద్వారా వసూలు చేసే డబ్బును, జీతభత్యాలకు, అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండీచర్‌కి ఖర్చు పెట్టగా మిగిలింది జాగ్రత్తగా ఉంచుకోవాలి. జీతాలిచ్చే పరిస్థితే లేదు ఇప్పుడు. లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా, కొత్త రిక్రూట్‌మెంట్స్ లేకుండా ఉన్నప్పుడు ఆటోమ్యాటిక్‌గా రెవెన్యూ ఖచ్చితంగా మిగులుతుంది. చేతనైతే ఉద్యోగావకాశాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలి. వారికి జీతభత్యాలు ఇవ్వాలి.

ఉ.10.50

ఎపుడు రెవిన్యూ మిగులు చూపెట్టాలి. కడుపు కాల్చి అన్నం పెట్టకుండా కుటుంబంలోని పిల్లలు అలమటిస్తుంటారు, కానీ తిండి పెట్టరు. మా ఇంట్లో మాత్రం అన్నం బాగా ఉంటుందని, అన్ని సౌకర్యాలు ఉన్నాయని చెబుతారు. వారికి తిండి పెట్టే పరిస్థితులు కల్పించి రెవిన్యూ మిగులు చూపిస్తే నేను సంతోషపడేవాడినని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను. అదే విధంగా.......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : సాంబశివరావుగారూ, మీరు తొందరగా ముగించండి. You need to conclude. Your time is up.

శ్రీ కె.సాంబశివరావు : అధ్యక్షా, మరొక అయిదు నిమిషాల సమయం ఇవ్వండి. అదే విధంగా, ఈ ప్రభుత్వం ఆస్తులకు సంబంధించి నలభై వేల కోట్ల రూపాయల అప్పు తెచ్చి ముప్పై ఎనిమిది వేల కోట్ల రూపాయల స్థిరాస్తులు పెంచినట్లు చెబుతున్నారు. ఇది వాస్తవమేనా అని నేను ప్రశ్నిస్తున్నాను. మన రాష్ట్రంలో 103 సెజ్‌లు ఏర్పాటుచేసి దాదాపు లక్ష ఎకరాల భూమిని పెట్టుబడిదారులకు అప్పగించారు. ఆ భూమి విలువ ఎంత? ఆ విధంగా భూములు అప్పగించడంద్వారా ప్రభుత్వం ఆస్తులు నెలకొల్పినట్లా, అమ్మినట్లా ఆలోచన చేయాలి. ఇపుడు దేశంలో రిలయన్స్ గ్యాస్ గొడవ జరుగుతున్నది. బ్రాహ్మణి స్టీల్, రఘురాం సిమెంట్స్

సంస్థలకు ప్రభుత్వానికి సంబంధించిన అనేక ఆస్తులను, ప్రభుత్వపరంగా ఉన్న ఆస్తులను అమ్మివేస్తున్నారు. ఈ స్థితిలో ప్రభుత్వ ఆస్తులు పెరిగే సమస్య లేదు. ప్రభుత్వ ఆస్తులు కొంత మందికి పంచివేస్తున్నారని నేను బలంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా రోశయ్యగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్య, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, సబ్సిడీ, విద్యుత్, ఇరిగేషన్, ఉన్నత విద్య, వైద్య ఆరోగ్య విభాగాలకు కేటాయించిన నిధులు చూస్తే కేవలం మూడు విభాగాలకు తప్ప మిగిలిని అన్ని విభాగాలకు గత సంవత్సరంకంటె నిధులు బాగా తగ్గించివేశారు. పాఠశాల విద్యకు 8218 కోట్ల రూపాయల నుంచి 8084 కోట్లకు తగ్గించారు. ఉన్నత విద్యకు మాత్రం 1242 కోట్ల రూపాయలనుంచి 1856 కోట్ల రూపాయలకు పెంచారు. ఇక్కడ ఏమి అర్థం అవుతున్నదంటే ఫీజుల రీయింబర్స్‌మెంట్‌కోసం మాత్రమే బడ్జెట్ పెంచారు. ఈ విధానం మంచిదే. ముఖ్యమంత్రిగారిని నేను అందుకు అభినందిస్తున్నాను. కానీ నా కన్సర్న్ ఏమిటంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ పెడుతూనే ప్రభుత్వ రంగాన్ని నిర్లక్ష్యం చేయాలా అని అడుగుతున్నాను. రాను రాను అదే పద్ధతిలో ఆరోగ్యశ్రీ పథకంకోసం కొద్దిగా పెంచారు. మిగిలినవన్నీ కూడా తగ్గించారు. ఆరోగ్య శ్రీ మంచిదే. I really appreciate our Chief Minister Garu. అదే సమయంలో మిగిలిన ప్రభుత్వ రంగాన్ని ఏమి చేస్తున్నారు? ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు బతకాలా, వద్దా? పరిశ్రమలను అదే పద్ధతిలో చేస్తున్నారు. వ్యవసాయ రంగాన్ని కూడా అదే పద్ధతిలో చేస్తున్నారు. రాను రాను ప్రభుత్వ రంగమనేది చరిత్రలో మిగిలే ఒక అంశంగా మన పిల్లలు భవిష్యత్తులో చదువుకునే పరిస్థితులు తీసుకవస్తున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : సాంబశివరావుగారూ, తొందరగా ముగించండి.

శ్రీ కె.సాంబశివరావు : ప్రజలు ఓట్లు వేసి గెలిపించినందుకు మీరు ప్రభుత్వ ఆస్తులకు పరిరక్షకులుగా ఉండాలి తప్పితే ప్రభుత్వ ఆస్తులను అమ్మకానికి పెట్టరాదని సవినయంగా మనవిచేస్తున్నాను. చివరగా నేను కోరేదేమంటే ఈ బడ్జెట్‌లో ఇరిగేషన్ శాఖకు 17500 కోట్ల రూపాయలు కేటాయించారు. దురదృష్టవశాత్తూ, నాకు తెలిసినంతవరకు రాష్ట్రంలో ప్రాజెక్టులు ఎక్కడ పూర్తి అయ్యాయో నాకు తెలియదు. మా జిల్లాలో ఒక్క ప్రాజెక్టు కూడా గత అయిదు సంవత్సరాలలో పూర్తి కాలేదు. ఇంకా చెప్పాలంటే 2002వ సంవత్సరంనుంచి అనేక చిన్నతరహా, మధ్యతరహా ఇరిగేషన్ ప్రాజెక్టులు మంజూరైనా, ఒక్కొక్క ప్రాజెక్టు వంద కోట్లు, నూట యాభై కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రారంభించినా కూడా అర్థాంతరంగా వదిలివేసి ఉన్నాయి. ఇప్పటివరకు ఖర్చుచేసిన నిధులన్నీ నిరుపయోగమయ్యాయి. అదే పద్ధతిలో ఈ సంవత్సరం బడ్జెట్‌లో నీటిపారుదల రంగానికి 17500 కోట్ల రూపాయలు కేటాయించారు. ఇంతకు ముందు ఒక సందర్భంలో ఆర్థిక మంత్రి రోశయ్యగారు చేసిన ప్రకటనను చూశాను. ఈ సంవత్సరంనుంచి ప్రతి సంవత్సరం 25,500 కోట్ల రూపాయలు కంటిన్యువస్‌గా కేటాయింపులు చేస్తేనే చేపట్టిన ప్రాజెక్టులు పూర్తి అవుతాయని చెప్పారు. కానీ, వాస్తవంగా 17500 కోట్ల రూపాయల చొప్పున కేటాయిస్తే ఆ ప్రాజెక్ట్‌లు పూర్తి కావడానికి ఎన్ని సంవత్సరాలు

పడుతుందో ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి. అసలు ఆ ప్రాజెక్టులు పూర్తవుతాయా, లేదా అని ముఖ్యమంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

(బెల్)

I don't take much time. I will just conclude with one more point. అల్టిమేట్‌గా మాట్లాడవలసినవి చాలా అంశాలున్నాయి. మన ముఖ్యమంత్రిగారు హుందాగా కనపడతారు. ఆచరణలో కూడా హుందాగా ఉండమని కోరుతున్నాను.

(అంతరాయం)

He should appear not only in words but even in practice as a statesman. సభలోని సభ్యులందరినీ అనగా ప్రతిపక్ష సభ్యులను కూడా జాగ్రత్తగా ట్రీట్ చేయమని కోరుతున్నాను. ఇక్కడికి వచ్చిన తరువాత అందరమూ సమానమే. మేం చిన్న పార్టీలకు చెందినవారమని మమ్మల్ని నిర్లక్ష్యం చేయకండి. చివరగా నేను కోరేదేమంటే ఒక్కొక్క శాసనసభ్యుడికి కనీసం సంవత్సరానికి రెండు కోట్ల రూపాయల నిధులు నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించండి. అన్ని నియోజకవర్గాలకు కలిపి ఆరు వందల కోట్ల రూపాయలు అవుతుంది. తద్వారా ఆ నియోకవర్గ శాసనసభ్యులు కొద్దోగొప్పో పనిచేశామని ప్రజలకు చెప్పుకోవడానికి అవకాశం ఉంటుంది. తద్వారా మీకు కూడా మంచి పేరు ఉంటుంది. ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాల తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ జి.మల్లేష్ః అధ్యక్షా, చిన్న పార్టీలకు చెందిన మాకు మరో అయిదు నిమిషాలు ఎక్కువ కేటాయిస్తే మంచిది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః దయచేసి మీరు కూర్చోండి. కిషన్‌రెడ్డిగారూ, మీకు పది నిమిషాలు కేటాయించడమైంది.

శ్రీ జి.కిషన్‌రెడ్డి (అంబర్‌పేట)ః అధ్యక్షా, ఆర్థికశాఖమంత్రి రోశయ్యగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై చర్చలో పాల్గొనేందుకు నాకు అవకాశమిచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్ వ్యవహారం చూస్తే నానాటికీ తీసికట్టు నాగంభొట్లు అన్నట్లుగా ఉంది. రోశయ్యగారు ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్ పుస్తకాన్ని 26 పేజీలతో తయారుచేశారు. గత సంవత్సరం బడ్జెట్ పుస్తకం 37 పేజీలుంది. గత సంవత్సరం బడ్జెట్‌తో పోలిస్తే ఈ సంవత్సరం బడ్జెట్ తగ్గింది, పుస్తకం బరువు కూడా తగ్గింది, వేడి తగ్గింది, బడ్జెట్‌లో ఉత్సాహం కూడా తగ్గింది. బడ్జెట్‌పైన ఉత్సాహం కూడా తగ్గింది. ఏ బడ్జెట్ అయినా ఆచరణ సాధ్యంగా ఉండాలి. కానీ ఈ బడ్జెట్ చూడగానే దీనిని అమలుచేసి తీరతారనే నమ్మకం, విశ్వాసం ప్రజలకు కలగాలి. కానీ ఈ బడ్జెట్‌ను చూస్తే అటువంటి విశ్వాసం కలగడంలేదు. పాలకపార్టీకి కూడా ఆ విశ్వాసం లేదు.

(అంతరాయం)

చివరికి బడ్జెట్ ప్రవేశపెట్టిన రోశయ్యగారికి కూడా విశ్వాసం లేదు. అందుకే ఆయన ఒక మాటన్నారు. విశ్వాసం లేని కారణంగానే రోశయ్యగారు ప్రసంగం ముగిస్తూ ఒక మాట అన్నారు. ఆర్థికవ్యవస్థ పునరుజ్జీవనం అతి త్వరలో ప్రారంభమవుతుందనే ఆశతో, విశ్వాసంతో ఈ బడ్జెట్‌ను ఆమోదంకోసం సభకు సమర్పిస్తున్నానని అన్నారు. వారికి కూడా విశ్వాసంలేదు కాబట్టే ఆ రకంగా మాట్లాడారు. గాలిలో దీపం పెట్టి దేవుడా అన్నట్లు ఆర్థికమంత్రిగారి బడ్జెట్ ప్రసంగం ఉంది. పైన పటారం, లోన లొటారం . రోశయ్యగారి వరస చూస్తుంటే ఊపర్

షేర్వానీ, అందర్ పరేషానీ లాగా ఉంది. చూడడానికి బాగానే ఉంది, లోపల మాత్రం అవుతుందో, కాదో అని భయం ఉంది. ముఖ్యమంత్రిగారి వత్తిడితో అవన్నీ పొందుపరచారు. ఆదాయం అంచనావేసి అరచేతిలో వైకుంఠం చూపే ప్రయత్నం చేశారు. మనది వ్యవసాయ దేశం. మాటలు కోటలు దాటుతున్నాయి, చేతులు మాత్రం రావడంలేదు. లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌తో ఆంధ్రప్రదేశ్ అన్ని రాష్ట్రాలకంటె అతి పెద్ద బడ్జెట్ ప్రవేశపెట్టిన రాష్ట్రంగా చెప్పుకున్నారు. దక్షిణాది రాష్ట్రాల తలసరి ఆదాయంతో పోల్చి చూస్తే అన్ని రాష్ట్రాలకంటె మన రాష్ట్రంలోనే అతి తక్కువగా ఉంది. 2007-08వ సంవత్సరంలో దేశంలోని 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో చూసినపుడు దేశంలో తలసరి ఆదాయం 34,063 రూపాయలుంటే మన రాష్ట్రంలో కేవలం 32,000 రూపాయలు మాత్రమే ఉంది. దేశంలో అప్పుల పరంగా చూస్తే మన రాష్ట్రం నాల్గవ స్థానంలో ఉంది. మన రాష్ట్రానికి లక్షా పందొమ్మిది వేల కోట్ల రూపాయల అప్పు ఉంది. మనకు వస్తున్న రెవిన్యూలో పన్నెండు శాతం నిధులను తీసుకున్న అప్పులకు వడ్డీగా చెల్లించడంకోసం వెచ్చిస్తున్నాం. ఆదాయం తగ్గిపోతుంటే ఏ ప్రాతిపదిక మీద లక్షా మూడు వేల కోట్ల రూపాయలు ఏమి ఆశించి పెట్టారో అర్థం కావడంలేదు. రోశయ్యగారు ఏమైనా మ్యాజిక్ చేస్తారో ఏమో! గత ఏడాది ప్రవేశపెట్టిన లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ కోట బీటలు వారింది. మీ మాటలు లక్ష కోట్లు దాటాయి తప్ప మాటలు మాత్రం గడప దాటలేదు. రోశయ్యగారిని చూస్తే చాలా మంచివారు, వారు మద్యం తాగరు. కానీ ప్రజలకు మద్యం తాగించి ఖజానా నింపుకుంటామంటారు. నేను తాగను, తాగిస్తానన్నది మీ నినాదమా? ప్రజల సంక్షేమమే మా ధ్యేయం, ప్రజలే మా దేవుళ్లు అంటూ, జాతీయ స్థాయిలో ఆమ్‌ఆద్మీ అనే నినాదంతో ఎన్నికలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మద్యంద్వారా 6260 కోట్ల రూపాయలు సంపాదించడం ఎంతవరకు న్యాయం?

ఉ.11.00

మద్యం త్రాగే వాళ్ల మీద ఆధారపడి ప్రభుత్వాన్ని ఎంత కాలం నడుపుతారు? మద్యం ప్రియులు మీ దేవుళ్లా?ప్రజలు మీ దేవుళ్లా, ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉంది. మద్యం అమ్మకాల ద్వారా ఈ సంవత్సరం ఆదాయం రు.1460 కోట్లు పెంచారు. అంటే మరిన్ని బెల్టు షాపులు పెట్టనిదే రు.6260 కోట్లు రెవెన్యూ సాధ్యం కాదు. ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యా సంస్థల్లో, సినిమా థియేటర్లలో, అన్ని కేంద్రాల్లో బెల్టు షాపులు పెట్టండి. అప్పుడు మీయొక్క బడ్జెట్ లక్ష్యం, మద్యం అమ్మకాల లక్ష్యం ఏదైతే టార్గెట్ పెట్టారో, ఆ టార్గెట్ చేరుకుంటారు. మా రాజ్యం గుప్తుల కాలం నాటి స్వర్ణయుగం అని అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రి గారు ఈ సభలో చెప్పారు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి గౌరవ సభ్యులు "yes, yes" అన్నారు)

అంటే మీరే పేదలకు మద్యం త్రాగించి వారి ఆరోగ్యాన్ని దెబ్బ తీయడమే గుప్తుల కాలం నాటి స్వర్ణయుగమా? వారి ప్రాణాలు తీయడమే గుప్తుల కాలం నాటి స్వర్ణయుగమా? పచ్చని కుటుంబాల్లో నిప్పులు పోయడమే గుప్తుల కాలం నాటి స్వర్ణయుగమా? అమాయకులను అప్పుల పాలు చేయడమే గుప్తుల కాలం నాటి స్వర్ణయుగమా? పేద మహిళల చేత కన్నీరు పెట్టించడమే గుప్తుల కాలం నాటి స్వర్ణయుగమా? మద్యం కూడా మహిళలపై అత్యాచారాలు జరగటానికి ఒక కారణం అనే విషయాన్ని మరచి పోవద్దు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాపార్టీ గాంధీ గారి వారసత్వం అని చెప్పుకొంటుంటారు. గాంధీ గారు " మద్యాన్ని మానండయ్యా బాబూ, కళ్లు తెరవండి " అని అన్నారు. కానీ వారి వారసులం అని చెప్పుకొనే వాళ్లు "మద్యం త్రాగండయ్యా బాబూ, కళ్లు

మూయండి" ఇది కాంగ్రెస్ పార్టీ నినాదంగా ఉంది. మితిమీరిన మద్యపానం ఎయిడ్స్ కంటే ప్రమాదకారిగా పేద ప్రజలను పట్టి పీడిస్తున్నది. ఎయిడ్స్ వల్ల కొన్ని కుటుంబాలు బలి అవుతున్నాయి. కానీ మద్యపానం తోటి కొన్ని లక్షల కుటుంబాలు బలి అవుతున్నాయి. విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు మద్యానికి బానిసలుగా మారి వాళ్ల భవిష్యత్తు ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింట మద్యపానంగా మారిపోయింది. ఈరోజు ఈ ప్రభుత్వం దీని మీద ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ప్రజా సంక్షేమం అని చెప్పుకునే ప్రభుత్వం ఈనాడు బెల్టు షాపులు వాడ, వాడలా, ఆంధ్రప్రదేశ్ అంతా మూడు పువ్వులు ఆరు కాయలుగా వెలుస్తూ ఉంటే రోశయ్య గారు మాకు రు.6 వేల కోట్లు వస్తున్నాయి ప్రజలు ఏమైపోయినా పరవాలేదు అనే విధంగా వ్యవహరిస్తున్నారు. మద్యానికి బానిసలయ్యి అనేక మంది చనిపోతున్నారు. నేను ముఖ్యమంత్రి గారిని ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఒక్కసారి సెన్సస్ తీయండి. సర్వే చేయించండి. ఈ హైదరాబాద్ నగరంలో గానీ ఈ ఆంధ్రప్రదేశ్‌లో గానీ మద్యానికి బానిసలై అనారోగ్యానికి గురయ్యి ఎంత మంది చనిపోయారో ప్రభుత్వం దగ్గర లెక్కలు చూపించి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ఈరోజు ఈ బడ్జెట్ పట్ల అన్ని వర్గాలూ పెదవి విరుస్తున్నాయి. బడ్జెట్‌లో PRC ప్రస్తావన లేదు. ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళనలో ఉన్నారు. పిఆర్‌సి ఎప్పుడు వస్తుంది? ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పవలసిందిగా నేను డిమాండ్ చేస్తున్నాను. చివరకు మీ ప్రభుత్వానికి ఉద్యోగస్థుల మీద కూడా జాలి లేదు. గృహ నిర్మాణం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ రంగాలకు కోతలు పెట్టారు. వ్యవసాయాభివృద్ధి ఉత్పత్తులు పడిపోయిన నేపధ్యంలో దీనికి కేటాయింపులు పెంచాల్సింది పోయి కోతలు పెట్టి వ్యవసాయ రంగానికి అన్యాయం చేస్తున్నారు. రైతులంటే మీకు లెక్క లేదు. ఏడాది సవరించిన వ్యవసాయ రంగం వాటా 4.5 శాతం ఉండగా ఇప్పుడు అది 2.52 శాతానికి పడి పోయింది. గృహ నిర్మాణం విషయంలో ఇళ్లు లేని పేదలు ఉండకూడదని ముఖ్యమంత్రి గారు అంటారు. గుడిసెలు ఉండకూడదని అంటారు. అంటే గుడిసెలు పీకివేసి బిల్డింగులు కడతారా? లేకపోతే రియల్ ఎస్టేట్ కంపెనీలకు ఇచ్చుకుంటారా అనేది అర్థం కావడం లేదు. గృహ నిర్మాణానికి 2008-09 సంవత్సరానికి సంబంధించి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పేజీ నెంబరు 23లో రు.5850 కోట్లు చెప్పిన రోశయ్య గారు కేవలం ఆరు నెలల్లోనే బడ్జెట్ పుస్తకం పేజీ నెంబరు 14 లో రు.1800 కోట్లకు తగ్గించారు.

ఎస్‌సి, ఎస్టీ, బీసీ తదితర సంక్షేమాలకు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ఎన్నికలకు ముందు రు.4825 కోట్లుగా పొందు పరచి దాన్ని ఇప్పుడు రు.3383 కోట్లకు కుదించారు. స్థానిక సంస్థలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. స్థానిక సంస్థలకు నిధులు లేవు. విధులు లేవు. అధికారాలు లేక పూర్తిగా నిర్వీర్యం చేశారు. కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రాష్ట్రానికి వస్తున్నాయన్న భావన ఈ బడ్జెట్‌లో ఎక్కువ ప్రొజెక్షన్ చేసి చూపించారు. పన్నుల్లో స్థానిక సంస్థలకు వాటా ఇవ్వాలనే ఆర్థిక సంఘం సూచనలు ఈ ప్రభుత్వం తిరస్కరించింది. అనేక పథకాలకు రాజీవ్ గాంధీ గారి పేరు పెట్టారు.

కానీ రాజీవ్ గాంధీ గారు చూపించిన 73, 74 రాజ్యాంగ సవరణ స్ఫూర్తికి విరుద్ధంగా ఈ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన చేస్తున్నది. యువతకు ఉపాధి చూపించే పరిశ్రమలకు రు.217 కోట్లకు మాత్రమే పరిమితం చేశారు. ఈ బడ్జెట్ చూస్తే రానున్న రోజుల్లో పరోక్ష, ప్రత్యక్ష పన్నులను ప్రజలపైన పడే అవకాశం ఉంది. ఎడా,పెడా పన్నులు వేసే ప్రమాదం కనిపిస్తున్నది. అప్పు చేస్తున్నామన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే అత్యధిక అప్పులు చేసే రాష్ట్రాల్లో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉంది. అప్పు చేసి పప్పు కూడు కూడా పెట్టలేని నిస్సహాయ బడ్జెట్ ఇది. అప్పుల మీద ఆధారపడిన బడ్జెట్ అని నేను ఆరోపిస్తున్నాను.

ధరల విషయంలో కందిపప్పును సెంచరీ కొట్టించిన ఘనత మీ ప్రభుత్వానిది. కేంద్ర ప్రభుత్వం దయా దాక్షిణ్యాల మీద ఆధారపడినటువంటి బడ్జెట్. నేను రాను మొర్రో సర్కారు దవాఖానాకు అని ఆంధ్రప్రదేశ్ ప్రజలు అంటున్నారు. సర్కారు దవాఖానాకు మేము రాము, మీరు ఆరోగ్యశ్రీ కార్డు ఇచ్చారు కాబట్టి అంటున్నారు. ఎందుకంటే అక్కడ మందులు లేవు, పరికరాలు లేవు. పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. కాబట్టి ఆరోగ్యశ్రీకి మీరు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో అంత కంటే రెండింతలుగా ఈరోజు ప్రభుత్వానికి సంబంధించినటువంటి ఆసుపత్రుల విషయంలో దృష్టిని కేంద్రీకరించాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వ ఆసుపత్రులను రానున్న రోజుల్లో మూసివేసే ఒక స్పష్టమైన సంకేతాలు ఈ ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్నది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కిషన్‌రెడ్డి గారూ, ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : అధ్యక్షా, ఇప్పటికి 5 నిమిషాలే అయింది.

MR.DEPUTY SPEAKER : I have the time, please conclude.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : రు.980 కోట్లు ఆరోగ్యశ్రీకి కేటాయించారు. కానీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులకు కేవలం రు.48 కోట్లు కేటాయించారు. ఎక్విప్‌మెంట్‌కి రు.25 కోట్లు కేటాయించారు. వాస్తవానికి ఒక గాంధీ ఆసుపత్రిలో కేటలాగ్ మిషన్ పెట్టాలంటే రు.6 కోట్లు ఖర్చు అవుతుంది. రు.25 కోట్లలో గాంధీ ఆసుపత్రిలో మిషన్ పెడితే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ఆసుపత్రుల్లో ఎక్విప్‌మెంట్‌కు రు.25 కోట్లు ఏ రకంగా సరిపోతుందో చెప్పమని కోరుతున్నాను.

నిన్న మనం గిరిజన ప్రాంతాల గురించి మాట్లాడాం. ఈరోజు రాష్ట్ర ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాలు పడడం లేదు. మన ముఖ్యమంత్రి గారు వర్షం వస్తే నా గొప్ప అంటారు. నేనే దేవుడు అంటారు. ఈరోజు వర్షం రాలేదు. ఎండోమెంట్ డిపార్టుమెంటుకి

పూజలు చేయమని ఆదేశాలు ఇచ్చారు. వాసదేవుడు కాంగ్రెస్ పార్టీలో చేరారని ముఖ్యమంత్రి గారు చెప్పారు. 5 సంవత్సరాలు మీతో ఉండి, మీ పరిపాలన చూసి, మీ ప్రభుత్వం యొక్క పనితీరు చూసి విసిగి వేసారి వెళ్లి పోయాడా? పార్టీ ఫిరాయించాడా చెప్పవలసిన అవసరం ఉంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి చప్పట్లు)

ఉద్యోగస్థులు, నిరుద్యోగులు, కులవృత్తుల వాళ్లు, చేతి వృత్తుల వాళ్లు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. ఒక్కసారి ఇందిరా పార్కుకి వెళ్లి చూడవలసిందిగా కోరుతున్నాను. ప్రతిపక్ష నాయకులుగా ఇక్కడ ఉన్నప్పుడు రాజశేఖర్‌రెడ్డి గారు రెండు, మూడు రోజులకొకసారి అక్కడకు వెళ్లి ధర్నా చేసేవారు. ఇప్పుడు కనీసం ఒక్కసారి అక్కడకు వెళ్లి చూడండి. వాళ్ల బాధలు వినండి. మీరు వెళ్లకపోతే మీ మంత్రుల్లో ఒక్కరినైనా పంపించి చూడండి. ఈరోజు ఏ రకంగా ఆ వృత్తుల వాళ్లు బాధపడుతున్నారో చూడవలసిందిగా నేను కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కిషన్‌రెడ్డి గారూ, ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : ఆలోచించండి, రాష్ట్రంలో మత ప్రాతిపదిక మీద ముస్లిమ్‌లకు విద్య, ఉద్యోగ రంగాల్లో కల్పించిన రిజర్వేషన్ల మాదిరే స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకుని వచ్చి ఆంధ్రప్రదేశ్‌లో ఒక కొత్త తరం రాజకీయాలు తీసుకొని వచ్చారు. ఈ ఆలోచన బలహీన వర్గాలకు అన్యాయం చేసేటువంటిది. హైదరాబాద్ నగరంలో 150 సీట్లలో 33 శాతం అనగా 50 సీట్లు బీసీలకు ఇచ్చారు. ఆ 33 శాతం ఉన్నటువంటి 50 సీట్లలో ముస్లిమ్‌లు పోటీ చేసే విధంగా మీరు అవకాశం కల్పించి బీసీలకు అన్యాయం చేశారని మీ ద్వారా నేను ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా ఈ రోజు మీరు రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. ఎన్నికలకు ముందు తెల్ల కార్డులు ఎడా,పెడా ఇచ్చారు. ఎలక్షన్లు అయిపోగానే బోగస్ కార్డుల పేరుతోటి ఆ కార్డులన్నీ తొలగిస్తున్నారు. జలయజ్ఞం విషయంలో ప్రాజెక్టుల సంఖ్య గానీ, అంచనా వ్యయం గానీ, ఆయకట్టు విస్తీర్ణం గానీ రోజుకు ఒక రకంగా మారుతున్నది. బడ్జెట్ గురించి రోజుకొక రకంగా ఒకసారి రు.లక్ష కోట్లన్నారు, ఒకసారి రు.1 లక్ష 37 వేల కోట్లన్నారు, మరొకసారి రు.1లక్ష 50 వేల కోట్లన్నారు. ఇంకొక బడ్జెట్‌లో రు.1లక్ష 76 వేల కోట్లన్నారు. ఇది చాంతాడంత పెరిగిపోతున్నది. నిధుల్లేవు. కానీ బడ్జెట్‌లో మాత్రం అంచనాలు వేసుకుంటూ మేము రు.1 లక్ష 76 వేల కోట్లతో ప్రాజెక్టులు కడుతున్నా మంటున్నారు. ఏ రకంగా చేస్తారు? ఎప్పుడు చేస్తారు? ఇది ఆలోచనకు, ఆచరణ సాధ్యంగా ఉన్నదా ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఈ ప్రభుత్వానికి జలయజ్ఞం పైన ఒక ఖచ్చితమైన సంఖ్య, స్పష్టమైన విధానాలు ఉండవలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను.

ఉ. 11.10

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, గత 5 సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం మనకేం చేయలేదు. మనకు నిధులు రాలేదు. కానీ ఈ మధ్యలో ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్లి విజ్ఞాపనా పత్రాలు చాలా ఇచ్చారు, ఆ డిపార్టుమెంటు నుంచి మాకు అవి కావాలి, ఇవి కావాలి అని. సంతోషం. కానీ, 5 సంవత్సరాలుగా ఈ ప్రయత్నం చేయాల్సిన అవసరముంది. ఇప్పుడూ చేయలేదు. కానీ ఈ రోజు ఆ విజ్ఞాపనా పత్రాలు ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్లి, వివిధ కేంద్ర మంత్రులకు ఇచ్చినటువంటి విజ్ఞాపనా పత్రాల ఆధారంగానే ఈ బడ్జెట్ రూపొందించారని నేను ఆరోపిస్తున్నాను. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి తీవ్రమైనటువంటి అన్యాయం చేసింది.

MR. DY. SPEAKER : You have to conclude Kishan Reddy garu otherwise I will give the mike to Ranga Reddy garu.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : 5 నిమిషాలు సార్. నేనేమన్నా డీవియేట్ అవుతున్నానా సార్.

MR. DY. SPEAKER : I have already given you five minutes extra.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : హరే రామా! మీరు (అధికారపక్షం) తిట్టుకుంటే లేదూ.. కొట్టుకుంటే లేదూ.. మన రాష్ట్రానికి చెందిన విద్యార్థులు, ఉద్యోగస్తులపైన ఆస్ట్రేలియా, అమెరికా లాంటి దేశాల్లో అనేక దాడులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదు. గల్ఫ్ దేశాల్లో మన వాళ్ల పరిస్థితి దయనీయంగా వుంటే కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదు. మన రాష్ట్రం పట్ల పూర్తిగా వివక్ష చూపుతోంది. నిధుల కేటాయింపుల్లో గాని, ప్రాజెక్టుల్లో గాని కేంద్ర ప్రభుత్వం మనకు అన్యాయం చేస్తూ వుంటే ఈ ప్రభుత్వం స్పందించడం లేదు. మనం, కేంద్ర పార్టీ అయినటువంటి కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో అధికారంలోకి రావడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి సీట్లు, ఓట్లు, ★★ ©అన్నీ కూడా మన రాష్ట్రమే సమకూర్చింది. కానీ, మన రాష్ట్ర ప్రజలకు న్యాయం జరగడం లేదు. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం కిరోసిన్‌లో కోత విధించింది, వంట గ్యాస్‌లో కోత విధించింది. విద్యుచ్ఛక్తి, గ్యాస్ సరఫరాలో అన్యాయం జరిగింది. వరి ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వాలని ఈ అసెంబ్లీలో మనం తీర్మానం చేసి పంపిస్తే వెయ్యి రూపాయలు ఇవ్వలేదు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు రాలేదు. ఎస్సీలకు సంబంధించిన ఏ.బి.సి.డి. వర్గీకరణ ఏ.బి.సి. ల దగ్గరే వుంది. రైల్వే బడ్జెట్‌లో ఆరు సంవత్సరాలుగా మన రాష్ట్రానికి అన్యాయం జరిగితే దాని గురించి పట్టించుకోలేదు. అదేవిధంగా, ఈ రోజు మన రాష్ట్రానికి సంబంధించిన నేషనల్ హైవేస్ విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. అదేవిధంగా 5 సంవత్సరాలు పూర్తయిపోయింది. 176 కిలోమీటర్లు అంటే 17 శాతం మాత్రమే నిర్మాణం జరిగింది. వరదలు, తుఫానులు వచ్చినప్పుడు, కరువు వచ్చినప్పుడు, అడిగిన ప్రతిసారీ మన రాష్ట్రానికి మొండి చెయ్యి చూపించారు. అదేవిధంగా సాగునీటి ప్రాజెక్టులు. ఒక్క నయాపైసైనా కేంద్ర ప్రభుత్వం నుంచి 5 సంవత్సరాల్లో మీ ప్రభుత్వం తీసుకురాలేదు. అధ్యక్షా, ఈ రోజు కేంద్ర ప్రభుత్వం నుంచి మన రాష్ట్రానికి అన్యాయం జరుగుతూవుంటే ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.

MR. DY. SPEAKER : You have already discussed that. You can talk in detail at the time of demands.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, ఒక చిన్న విషయం.

---

© Expunged as ordered by the Chair.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : దయచేసి డిమాండ్స్ అప్పుడు డీటేల్స్‌లోకి వెళ్లండి, కంక్లూడ్ చేయండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, కంక్లూడ్ చేస్తున్నాను. ఔటర్ రింగ్‌రోడ్డు విషయంలో బడ్జెట్‌లో చెప్పారు. 2009 ఫిబ్రవరిలో, రు. 6,786 కోట్లు అన్నారు. ఇదే బడ్జెట్‌లో, ఇది అసెంబ్లీకి సంబంధించిన విషయం నాది కాదు. బడ్జెట్‌లో వారు చెప్పారు. 2009, ఫిబ్రవరిలో 6,786 కోట్లుగా పేజీ నెం. 18 లో పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో దాన్ని రు. 4,607 కోట్లకు తగ్గించారు. పేజీ నెం. 22, 23 లో వుంది. అధ్యక్షా, ఇంత తేడా ఎట్లా వుంటుంది? మూడు నెలల్లో ఇన్ని వేల కోట్ల రూపాయల తేడానా? అదేవిధంగా ఇదే సంవత్సరం, ఇదే నెలలో ఇచ్చినటువంటి ప్రభుత్వ ప్రకటనలో మళ్లా ముఖ్యమంత్రి గారు రు. 3 వేల కోట్లు అన్నారు హైదరాబాదు గురించి చెబుతూ. అసలు ఈ ప్రభుత్వ ప్రకటనలో గాని, బడ్జెట్‌లో పొందుపరిచిన అమౌంట్స్ గాని, గాలిలో దీపం పెట్టి దేవుడా అన్నట్లుగా ఈ రోజు ఈ ప్రభుత్వం వుంది. ఇప్పటికైనా నేను చెప్పేది ఒక్కటే. రాష్ట్రంలో అనేక రకాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పేద ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు. మధ్యతరగతి ప్రజలు బ్రతకలేనటువంటి పరిస్థితిలో వున్నారు. జీవన వ్యయం పెరిగిపోయింది. అధిక ధరలు ఈ రోజు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. ఉద్యోగస్తులు గాని, కార్మికులు గాని, మధ్యతరగతి ప్రజలు కాని, పట్టణ ప్రాంతాల్లో వున్నటువంటి వాళ్లు గాని, అనేక రకాలుగా ఇబ్బందులకు గురౌతూ వుంటే, ఈ ప్రభుత్వం అధిక ధరల విషయంలో చేతులు ఎత్తేసింది. నేను ఈ సందర్భంగా కోరేదొక్కటే. అధిక ధరల విషయంలో, పేద ప్రజల విషయంలో ప్రభుత్వం వెంటనే ఒక ఖచ్చితమైన నిర్ణయం తీసుకుని, ప్రజలను ఆదుకోవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER : Julakanti Ranga Reddy garu, I am calling you so many times.. You will lose your chance...... I have to regulate the time. Now Julakanti Ranga Reddy garu....

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, నేను ముగిస్తున్నాను. కానీ, నేను డీవియేట్ కావడం లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కిషన్‌రెడ్డి గారూ... మీకు ఎంత టైం కేటాయించారో మీకు ముందే తెలుసు. దయచేసి సహకరించండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : మాది భారతీయ జనతా పార్టీ. దేశంలో ఒక ప్రధానమైన ప్రతిపక్ష పార్టీ. అయినప్పటికీ కూడా మీరు ఇచ్చిన ఆదేశం మేరకు, మీరు ఇచ్చిన నిర్ణయాత్మకమైన సూచనను ప్రభుత్వం తీసుకుని, దాని మీద ఆలోచన చేయవలసిందిగా నేను తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. DEPUTY SPEAKER : Yes, Sri Julakanti Ranga Reddy garu.....

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, 6 వ రోజు ఈ బడ్జెట్‌పైన మాట్లాడడానికి ఈ అవకాశం కల్పించినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, ముందుగా ఒక చిన్న కథ చెప్పాలనుకుంటున్నాను ఈ బడ్జెట్‌కు సంబంధించి...

MR. DEPUTY SPEAKER: You are eating into your own time. I am regulating the time.

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః ఒక ఊళ్లో చేతులబావి అనేది వున్నది. ఆ చేతుల బావిలో ఒక అమ్మాయి పడిపోయింది. అక్కడున్నటువంటి వాళ్లందరూ కూడా బావి దగ్గరకు పోయి, అమ్మాయి పడిపోయింది అని ఆందోళనగా వుంటే, రోశయ్య గారి లాంటి ఒక పెద్ద మనిషి ఆ బావిలోకి దూకాడు. దూకిన తరువాత ఆ అమ్మాయి కౌగిలించుకున్నది, తాడు వేసి రోశయ్య గారి లాంటి పెద్ద మనిషిని, ఆ అమ్మాయిని పైకి లాగారు. పైకి లాగిన తరువాత చుట్టూ వున్న వాళ్లందరూ కూడా 'ఈ వయసులో కూడా ఇంత ధైర్యం చేసావయ్యా, శెభాష్' అని అంటుంటే, మన ముఖ్యమంత్రి గారి లాంటి పెద్ద మనిషి శెభాష్ అంటుంటే, 'అసలు నన్ను బావిలోకి నెట్టివేసిందెవరో చెప్పండి' అని రోశయ్య గారి లాంటి ఆ పెద్దమనిషి అంటుంటే.. మన ముఖ్యమంత్రి గారి లాంటి పెద్ద మనిషి వుండి 'ఎవరు నెట్టేస్తే ఏమయ్యా, మేమంతా వున్నాం, ఏం కాదులే' అని చెప్పడం జరిగింది. అట్లాగే రోశయ్య గారు కూడా కొంచెం బాధతో, కొన్ని వాస్తవాలు, లేకున్నా అవీ, ఇవీ కలిపి కొంచెం బాధతోటే బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు మేము అనుకుంటున్నాము. ఈ బడ్జెట్ అనేది.. ఈ లక్ష కోట్ల బడ్జెట్ మీరు అనుకునేటటువంటి లక్ష్యం నెరవేరేట్లు లేదు. ఎందుకు చెబుతున్నానంటే... మీరు కోటి ఎకరాలకు లక్ష కోట్లు ఖర్చుపెట్టి నీరు అందిస్తామన్నది ఒక లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ కోటి ఎకరాలకు నీరు అందించే విధంగా ప్రాజెక్టుల నిర్మాణానికి ఈ బడ్జెట్‌లో కావాల్సినటువంటి కేటాయింపులనేవి లేవు. అందుకనే మీ లక్ష్యం నెరవేరే విధంగా ఈ బడ్జెట్ లే దూ అనేది. రెండవది ఏందంటే, 80 లక్షల ఇళ్లు నిర్మాణం చేస్తూ వున్నారు. దానికి అనుగుణంగా కూడా బడ్జెట్ కేటాయింపులు లేవు. బడుగు, బలహీన వర్గాలకు, చేతివృత్తి దారులకు, పేద వాళ్లకు, నిరుద్యోగులకు అనేక రకాలుగా మేము ఈ 5 సంవత్సరాల కాలంలో, లేకపోతే ఈ 6 సంవత్సరాల కాలంలో ఇవన్నీ కూడా ఖచ్చితంగా నెరవేరుస్తామని చెప్పి మీరు, ముఖ్యమంత్రి గారు ఏదైతే చెబుతున్నారో, ఆ లక్ష్యాన్ని నెరవేర్చే విధంగా ఈ లక్ష కోట్ల బడ్జెట్ లేదు అని మేము భావిస్తున్నాము. సరే, ఇవాళ మీరు పెట్టిన బడ్జెట్‌ను చూస్తే 2008-2009 వ సంవత్సరంలో లక్షా ఐదు వందల డెబ్బై కోట్లు ఆదాయం చూపారు. రివైజ్డ్ ఆదాయాన్ని రు. 90,936 కోట్లుగా చూపించారు. అంటే, 9,636 కోట్లు గత సంవత్సరం మీరు పెట్టిన బడ్జెట్‌ను రివైజ్ చేస్తూ, ఆదాయాన్ని గాని, ఖర్చును గాని చూపించడం జరిగింది. అంటే పది శాతం కోత పెట్టడం అనేది ఈ బడ్జెట్ చరిత్రలో నాకు తెలిసినంతవరకు ఎప్పుడు కూడా ఇంత పెద్ద ఎత్తున ఆదాయం చూపించడం గాని, ఖర్చు చూపించడం గాని జరగలేదు. గొప్పలతో తయారుచేస్తున్నారు, కోతలు పెడుతున్నారు. ఇది సవరించుకోకపోతే మాత్రం నష్టం జరుగుతుంది. అట్లాగే ఇవాళ ఏ రకమైన పన్నులు వేయకుండానే ఈ బడ్జెట్‌ను పెడుతున్నామని చెప్పి రోశయ్య గారు చెప్పారు. అది కరెక్టు కాదు. రు. 24 వేల కోట్లు అదనంగా మీరు పన్ను వేస్తున్నారు.

2009-2010 సంవత్సరంలో బడ్జెట్ రు. 1,03,521 కోట్లకు పెట్టారు. అంటే వ్యయం కూడా రు. 1,03,485 కోట్లుగా చూపించారు. అంటే గత బడ్జెట్‌ను ఏవిధంగా తయారుచేసారో, ఈ బడ్జెట్‌ను కూడా అదేవిధంగా తయారుచేయడమనేది జరిగింది. దీంట్లో ఆదాయం విషయానికి వస్తే రు. 16,570 కోట్లు ఓపెన్ మార్కెట్ రుణాలు తీసుకువస్తాము అని చెబుతున్నారు. నాన్-ట్యాక్స్ రెవిన్యూ ఆదాయం గతంలో కంటే రు. 4,548 కోట్లు అదనంగా తీసుకువస్తాము అని చెబుతున్నారు. పన్నుల ద్వారా వచ్చే రెవిన్యూ రు. 4,925 కోట్లు తీసుకువస్తాము అని చెబుతున్నారు. అట్లాగే మందు మీద రు. 1400 కోట్లు అదనంగా మందు తాగించి, వాళ్ల మీద రు.1400 కోట్లు అదనంగా తీసుకువస్తాము అని చెబుతున్నారు. టోటల్‌గా మీరు రు. 24 వేల కోట్లు మీరు అదనంగా పన్నులు వెయ్యబోతున్నారు. పన్నులు వెయ్యకుండానే బడ్జెట్ తయారుచేసాము అని చెప్పడం సరైంది కాదు. ఇది ఒక్కసారి మీరు పరిశీలించుకోవాలని మేము చెబుతున్నాము. ద్రవ్య లోటు రు. 16,162 కోట్లు చూపించారు. గతం కన్నా రు. 6 వేల కోట్లు ఈనాడు మీరు తగ్గించి చూపించడమనేది

జరుగుతోంది. మొత్తంగా బడ్జెట్ పరిశీలించినట్లైతే, సరైనటువంటి ఆదాయం గాని, ఖర్చులు గాని చూపించకుండానే ఈ బడ్జెట్‌ను కూడా మీరు తయారుచేయడం జరిగింది. దీంట్లో అనేక లోపాలున్నాయి. దీన్ని మొత్తం లోతుగా పరిశీలించాలని కూడా ఈ సందర్భంగా కోరుతున్నాము. ఇవాళ మన ఆదాయం కంటే అప్పు ఎంత సార్? లక్షా పది వేల కోట్ల రూపాయలకు ఇవాళ మన రాష్ట్ర ప్రభుత్వపు అప్పు కూడా పెరగడమనేది జరిగింది. ఈ విధంగా మీరు బడ్జెట్‌ను పెట్టినట్లైతే, మీరు అనుకునేటువంటి లక్ష్యం ఎట్లా నెరవేరుతుంది? ఇవాళ వ్యవసాయ రంగానికి వస్తే వ్యవసాయ రంగానికి, దాని అనుబంధ రంగాలకు, గొర్రెలు, మేకలు పెంపకం, చేపలు, హార్టీకల్చర్, సహకార రంగం, మేఘమథనానికి వీటికి గత సంవత్సరం 4.5 శాతం కేటాయించారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో 2.52 శాతం మాత్రమే కేటాయించడం జరిగింది. మీరు సగానికి సగం తగ్గించారు. వ్యవసాయ రంగం, రైతు ప్రభుత్వం అని చెబుతున్నారు. కానీ, సగానికి సగం బడ్జెట్ తగ్గించిన తరువాత వ్యవసాయ రంగం ఏ రకంగా అభివృద్ధి అవుతుంది?
ఉ.11.20

ఇవ్వాళ ప్రత్యేకంగా వ్యవసాయ రంగాన్ని చూస్తే, గత సంవత్సరం రూ.2,928 కోట్ల 17 లక్షలు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ.1,440 కోట్లు మాత్రమే కేటాయించారు. సగానికి సగం కోతపెట్టారు. ఈ రకంగా మీరు సగానికి సగం కోత పెట్టిన తరువాత వ్యవసాయ రంగం అభివృద్ధి జరగదు. వ్యవసాయ రంగం కుంటుపడుతుంది. పంటల భీమా పథకాన్ని కూడా రివైజ్డ్‌లో మీరు రూ.7.72 కోట్లు కేటాయించి, ఇప్పుడు కేవలం రూ.3.8 కోట్లే కేటాయించారు. సగానికి సగం కోతపెట్టారు. మరి ఇట్లా సగానికి సగం కోత పెట్టిన తరువాత ఏ రకంగా వ్యవసాయ రంగం ముందుకు పోతుందో.. ఆలోచించాలని కోరుతున్నాం. ఇందిర ప్రభ, కోటి ఎకరాలు ఉంది మన రాష్ట్రంలో, బీడుపడినటువంటి భూములు కోటి ఎకరాలు ఉన్నది. ఈ కోటి ఎకరాలకు ఇందిర ప్రభ ద్వారా అనేక విధాలుగా మరి వారికి సహకరించి కావలసిన ప్రభుత్వ సహకారం ఇచ్చినట్లయితే, కోటి ఎకరాలను కూడా సాగుచేసుకోవడానికి అవకాశముంది. కాని దానికి కావలసిన నిధులేమి కేటాయించలేదు.

అట్లాగే, భూపంపిణి విషయానికొస్తే, నాలుగు విడతగా భుమిని పంచారు. కాని నామమాత్రంగానే పంచారు. కోనేరు రంగారావుగారి సిఫార్సుల్ని యాజిటీస్‌గా అమలు చేస్తామన్నారు, వాటిని అమలు చేయడం లేదు. కొన్ని మాత్రం చేసారు, కొన్ని చేయలేదు. పేదవాళ్లకు భూ-పంపిణీ చేయకుండా, ఒక్క కోనేరు రంగారావుగారు ఇచ్చిన సిఫార్సుల మేరకు భూమి మొత్తాన్ని బయటకు తీసి పంచినట్లయితే, పేదవాళ్లందరికీ కూడా ఒక్కొక్క ఎక్కరం చొప్పున రావడానికి అవకాశముందన్నారు. ఈరోజు పేదవాళ్లకు పంచడం అట్లా ఉంచి, ఉన్న భూముల్ని కంపెనీల వాళ్లకు అప్పజెప్పే వ్యవసాయ విధానం తీసుకురావడం జరుగుతోంది. దీనివల్ల ఎందనంటే, పేద ప్రజలకు, రైతాంగానికి తీరని నష్టం జరుగుతోంది తప్ప ఇంకొకటి కాదు.

ఈరోజు గిరిజన చట్టం వచ్చింది. వామ పక్ష పార్టీలు కేంద్రంలో ఎంతో బలంగా వత్తిడి చేయడం వల్ల గిరిజన చట్టాన్ని తీసుకువచ్చారు. కాని ఆ గిరిజనులకు భూములు పూర్తిస్థాయిలో పంపిణీ జరగడంలేదు. అక్కడక్కడ నామమాత్రంగానే పంచారు. అదేవిధంగా, గిరిజన చట్టం 170కి సంబంధించి కూడా కొన్ని భూముల్ని పంచారు, మరికొన్ని భూముల్నేమో కోర్టు లిటిగేషన్స్ ఉన్నాయని చెప్పి, ఆ పేరుతో వారికి పంచకుండా ఆపడం జరుగుతోంది. వక్ఫ్ బోర్డు భూములు కూడా అన్యాక్రాంతమవుతున్నాయి. మైనారిటీలకు సంబంధించిన వక్ఫ్‌బోర్డు భూములు,దేవాదాయ శాఖ భూములు చాలా వరకు అన్యాక్రంతమవుతున్నాయి. ఆ

భూములన్నింటినీ  సమగ్రంగా సర్వే చేపించి పేద రైతులకు, కౌలుదారులకు ఇచ్చినట్లయితే న్యాయం జరుగుతుంది. ఆ విషయాన్ని కూడా సరిగ్గా ఆలోచించడంలేదని చెప్పి చెప్పదల్చుకున్నాం.

ఈరోజు జలయజ్ఞం చూస్తే, జలయజ్ఞం ద్వారా మీరు 12 ప్రాజెక్టులు పూర్తిచేసి 13 లక్షల ఎకరాలకు నీరిచ్చామని ప్రజలకు చెబుతున్నారు.  ఈ మధ్య మన రాష్ట్రానికి 13వ ఫైనాన్స్ కమీషన్ వచ్చినపుడు, 12 ప్రాజెక్టులు పూర్తిచేసి 3 లక్షల 3 వేల ఎకరాలకే నీళ్లందించామని చెప్పారు.  ప్రజలకేమో ఒకటి చెబుతున్నారు. ఫైనాన్స్ కమీషన్ వాళ్లకు మరొకటి చెప్పడం జరుగుతోంది.  ఇది ఎంతవరకు వాస్తవమని ఆలోచించవలసిన అవసరం ఉన్నది.  ఇప్పటికే మీరు 41 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు.  ఈ 41 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెడితే, ఎన్ని లక్షల ఎకరాలకు ఎన్ని వేల ఎకరాలకు నీళ్లు అందించగలిగారనేది ఆలోచించాల్సిన అవసరముంది.  మీ లక్ష్యం నెరవేరే విధంగా ఈ జలయజ్ఞం లేదు.  విపరీతంగా డబ్బులు ఖర్చవుతున్నాయి. కొంత దుర్వినియోగం ఔతున్నది.    కాబట్టి, మీరు దీంట్లో లక్ష్యం నెరవేర్చలేకపోతున్నారు.   దీనిని ముఖ్యమంత్రిగారు సీరియస్‌గా తీసుకొని ఎక్కడ లోపం జరుగుతుంది, ఏంటీ.. అని చెప్పేసి దీనిని సరిదిద్దకపోతే మాత్రం డబ్బులేమో పోతా ఉంటాయి,  ఫలితమేమో తక్కువగా ఉంటుంది.  దీనిని సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాం.

దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా 20 వేల ఎకరాలకు నీరందించామన్నారు. ఇవాళ్ల అక్కడికి పోయి చూద్దాం సార్,  ఎన్ని గ్రామాలకు ఏ ఏ మండలాలకు ఎంతిచ్చారనేది మనం చూస్తే తెలుస్తుంది.  ఆ నియోజకవర్గానికి సంబంధించిన పెద్దలు, మంత్రివర్యులు ఇక్కడే  ఉన్నారు.  ఆలోచించండి, మరి అక్కడ 20 వేల ఎకరాలకు నీళ్లందుతున్నాయా? నీళ్లు అందడం లేదు, నీళ్లు అందిస్తున్నామని మాత్రం చెప్పడం జరుగుతోంది.  ఇటువంటి లెక్కలు చెప్పడం వలన ఉపయోగం లేదు.

ఈరోజు పరిశ్రమలు, పారిశ్రామిక విధానం కూడా అభివృద్ధి చెందిందని చెబుతున్నారు.  మన రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధిలో మనం చూసినట్లయితే, 0.12 శాతం మాత్రమే ఉన్నది.  ఉన్న ఉద్యోగాలు కూడా ఊడిపోతున్నాయి.  ఐటి రంగం దెబ్బతిన్నది.  అనేక పరిశ్రమలు మూతబడుతున్నాయి.  నిరుద్యోగులకు ఏ రకంగా ఉపాధిని చూపించగలుగుతున్నాం.  పేదవాళ్లకేదో గిఫ్ట్ పథకాలనివ్వడం కాదు, పేదవాళ్లకేదో గిఫ్ట్ పథకాలిచ్చినంత మాత్రాన వారి కడుపు నిండదు.  కాని వాళ్ల కాళ్ల మీద వాళ్లు బ్రతకడానికి కావలసిన పద్ధతులలో వాళ్లను అభివృద్ధి చేయాలి, ఉపాధిని కల్పించాలి.  ఉద్యోగ అవకాశాలు ఏర్పాటుచేయాలి.  పారిశ్రామిక రంగంలో కూడా మన రాష్ట్రం బాగా వెనుకబడుతుందనే విషయాన్ని కూడా గమనించవలసిన అవసరముంది.

ఎస్సీ సంక్షేమానికొస్తే, ఎస్సీ సంక్షేమానికి మీరు గతంలో కేటాయించింది రూ.1,965 కోట్లయితే, ఈ సంవత్సరం రూ.1,580 కోట్లు మాత్రమే కేటాయించారు,  రూ.380 కోట్లు కోతపెట్టారు.  దళితుల సబ్-ప్లాన్ క్రింద 2008-09లో రూ.7 వేల కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం కేవలం రూ.2 వేల 500 కోట్లు మాత్రమే కేటాయించారు.  ఎంత కోతపెట్టారో, దీనిని బట్టి అర్థమవుతుంది.  ఎస్టీ సంక్షేమం కొరకు గత సంవత్సరం రూ.2,529  కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ.371 కోట్లే కేటాయించి, రూ.125 కోట్లకు కోతపెట్టడం జరిగింది.  బిసీ సంక్షేమానికి గత సంవత్సరం రూ.998 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ.799 కోట్లు మాత్రమే కేటాయించి, రూ.200 కోట్లకు కోతపెట్టారు.  బిసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను ఇచ్చేటువంటి ఫీజు రియంబర్స్‌మెంట్ విషయంలో రూ.150 కోట్లకు కోతపెట్టారు.  మొత్తంగా ఈ సంక్షేమాలకు రూ.700 కోట్లు

కోతపెట్టడం జరిగింది. అంటే, మనం అభివృద్ధి అవుతున్నట్లా? లేకపోతే వెనక్కి పోతున్నట్లా? దీనిని బట్టి అర్థంచేసుకోవాలి. మైనారిటీల విషయానికొస్తే, రూ.27 కోట్లు కేటాయించారు. గతంలో రూ.22 కోట్లు ఈ బడ్జెట్లో రూ.27 కోట్లు కేటాయించారు. మైనారిటీల ఓట్లు వేయించుకొని గెలిచారు, మరి మైనారిటీలకు రూ.27 కోట్లతో వాళ్లు అభివృద్ధి అవుతారా? అని ఆలోచించుకోవాలి.

చేతివృత్తిదారుల విషయం చూస్తే, చేతివృత్తిదారులు ఈ రాష్ట్రంలో కోటిన్నర మంది ఉన్నారు. ఈరోజు, రజక ఫెడరేషన్‌కు గతంలో కోటి రూపాయలు కేటాయిస్తే, ప్రస్తుతం రూ.12 లక్షల 50 వేలు కెటాయించారు. క్షౌరవృత్తిదారులకు గత సంవత్సరం రూ.50 లక్షలు కేటాయిస్తే, ఈ సంవత్సరం కేవలం రూ.12 లక్షల 50 వేలే కేటాయించారు. వడ్డెర వృత్తిదారుల సంఘానికి గత సంవత్సరం రూ.50 లక్షలు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ.12 లక్షల 50 వేలే కేటాయించారు. చేనేత కార్మికులకు గత సంవత్సరం రూ.312 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం కేవలం రూ.155 కోట్లే కేటాయించారు. మత్స్య కార్మికులకు గత సంవత్సరం రూ.70 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం కేవలం రూ.32 కోట్లే కేటాయించారు. భీమా పథకానికి కేటాయింపులు చాలా పెద్దఎత్తున తగ్గించారు. రూ.226 కోట్ల కోతపెట్టడం జరిగింది. అంటే చేతివృత్తిదారులని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ కార్యక్రమాలకు, పేద వర్గాలను మనం అభివృద్ధి చేయాలంటే, ఇంకా బడ్జెట్‌లో పెంచాల్నా.. లేకపోతే కోతపెట్టాల్నా..కోతలు పెట్టేవిధంగా ఉన్నది తప్ప, మరొకటి లేదు.

విద్య విషయానికొస్తే, హాస్టల్స్ అన్ని కూడా చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. అదేవిధంగా, వైద్య రంగానికొస్తే, ఆరోగ్య శ్రీ పథకం అనేది నూటికి ఆరు శాతం మందికే ఉపయోగపడుతుంది. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం నూటికి ఆరు శాతం మందికే ఉపయోగపడుతుంది. డబ్బు బాగా ఖర్చవుతుంది, వందల కోట్ల రూపాయలు కార్పోరేట్ ఆసుపత్రులకు పోతున్నాయి. ఇన్సురెన్స్ కంపెనీలకు ఇస్తున్నాం. కాని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పీహెచ్‌సీలలో మందులు లేవు. ఆసుపత్రులుగాని, ఏరియా అసుపత్రులు గాని, అవి నిర్వీర్యమైపోతున్నాయి. డాక్టర్లు లేరు, సిబ్బంది లేరు, మందులు లేవు, విషజ్వరాలు వస్తే, కడుపునొప్పి వస్తే, లేకపోతే ఇంకా ఇతర జబ్బులు వచ్చి, వాళ్లంతా బాధ పడుతున్నారు. అందుకని అదే డబ్బును ప్రభుత్వ అసుపత్రుల మీద ఖర్చుపెట్టండి. అన్ని రకాల జబ్బులను బాగుచేసుకోడానికి వీలుండే పద్ధతిలో చేయండి. ఇన్సూరెన్స్ కంపెనీలను, కార్పొరేట్ ఆసుపత్రులను బాగుచేయడానికి కాకుండా, అదే డబ్బు ఇటు ఖర్చుపెట్టినట్లయితే, అన్ని రకాల జబ్బులకు కూడా ఉపయోగపడుతుంది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఆలోచించాలని చెప్పి కోరుతున్నాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: రంగారెడ్డిగారు కంక్లూడ్ చేయండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అయిపోయింది సార్, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గత సంవత్సరం రూ.5 వేల 8 వందల 50 కోట్లు కేటాయించారు. మరి 80 లక్షల ఇళ్లు పూర్తి అన్నారు, ఇప్పుడు రూ.18 వందల కోట్లు మాత్రమే కేటాయించారు, ఎంత కోత పెట్టారు.. ఈ ఇళ్లు ఎట్లా పూర్తవుతాయి అనేది దీనిని బట్టి అర్థకావడం జరుగుతోంది. కాబట్టి, ఈ ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలంటే, ఇంకా అదనంగా బడ్జెట్‌లో కేటాయించవలసిన అవసరముంది. స్థానిక సంస్థలకు సార్.. మనమందరం కూడా గ్రామాలకు పోతున్నాం. ఎక్కడా.. రోడ్డు లేదు, డ్రైనేజ్ లేదు. ఎక్కడికిపోయిన ఎమ్మెల్యే గారు మా ఊరికి రోడ్డు లేదు, డ్రైనేజ్ లేదు సార్ అంటున్నారు. మరి పంచాయితీరాజ్ మినిస్టర్‌గారినేమో భారీ పర్సనాలిటీ ఉన్న మినిస్టర్‌గారిని పెట్టారు. కాని,

భారీ బడ్జెట్ లేదు. మినిస్టర్‌గారిని అడిగితే, బడ్జెట్ లేదని అంటున్నారు. కాబట్టి, స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యమైపోతున్నాయి. గ్రామాలలో అనేక సమస్యలున్నాయి. దీనిని కూడా ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఆలోచించాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: రంగారెడ్డిగారు కంక్లూడ్ చేయండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అయిపోయింది సార్, కంప్లీట్ చేస్తున్నాను. అట్లాగే మహిళల విషయానికొస్తే, వారు చాలా అన్యాయానికి గురవుతున్నారు, శాంతిభద్రలు లేనటువంటి పరిస్థితి ఉంది. విద్యార్థులు బాగా ఇబ్బంది పడుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: డిమాండ్స్‌లో మాట్లాడుకోవడానికి మీకు మళ్లా అవకాశం ఉంది. దయచేసి కంక్లూడ్ చేయండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అయిపోయింది సార్, మేమేమి డీవియేట్ కావడం లేదు కాదా! బడ్జెట్ అంతా బాగుందని వారు చెబుతారు, లోపాలు చెప్పడం మా బాధ్యత. లోపాలు చెబుతుంటే కూడా సమయం ఇవ్వకపోతే ఎట్లా సార్. మేమేమైన వ్యక్తిగత దుషణలు చేస్తున్నామా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్ చేయండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: శాంతిభద్రతల విషయంలో కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. కరువు సమస్య తీవ్రంగా ఉన్నది. ఈ కరువు సమస్యపైన రాష్ట్రంలోని ప్రజలు ప్రత్యేకంగా ఎదురు చూస్తున్నారు. అసెంబ్లీ నడుస్తుంది, కరువు సమస్య పైన, కరువుకు గురైన ప్రజలను ఆదుకోవడానికి ఏదో ఒక నిర్ణయం తీసుకుంటారని అసెంబ్లీ వైపు చూస్తున్నారు. ఈ కరువు సమస్యను కూడా ప్రత్యేకంగా తీసుకొని, కరువుకు గురైన ప్రజలను ఆదుకోవడానికి కావలసిన నిర్ణయాలు తీసుకోవాలి.

ఉ. 11.30

అదే విధంగా అధిక ధరలను అదుపు చేయడానికి కావలసిన చర్యలు, సహకారంతో ధరలను ఏ విధంగా అదుపు చేయవలసిన కూడా ఆలోచించి అదుపు చేయవలసిన అవసరమున్నది. మొత్తంగా ఈ బడ్జెట్‌ను పరిశీలిస్తే రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి అయ్యే విధంగా లేదు. అన్ని జిల్లాలు, ప్రాంతాలు అభివృద్ధి అయ్యే విధంగా లేదు. బడుగు బలహీన వర్గాలు, పేద వర్గాలకు ఉపయోగపడే విధంగా లేదు. మీ లక్ష్యం నెరవేరే విధంగా ఈ లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ లేదు. కాబట్టి అదనంగా ఇరవై నాలుగు వేల కోట్ల రూపాయల పన్నులు వేయబోతున్నారు. మన సంపద మొత్తం కొద్ది మంది పెద్ద వాళ్ల చేతుల్లోకి చేరుతుంది. మనకు సంపద లేక కాదు మన సంపదంతా కూడా నూటికి ఇరవై శాతం కొద్ది మంది చేతుల్లోకి వందలు వేల కోట్ల రూపాయలు చేరుతున్నాయి. అందుచేత ఈ విషయాలను గురించి ఆలోచించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తోట నరసింహం:- అధ్యక్షా, దాదాపుగా నాలుగు రోజులుగా నేను సభలో మాట్లాడే అవకాశం కోసం చూస్తే ఎట్టకేలకు ఈ రోజు అవకాశం ఇచ్చినందుకు, మరీ ముఖ్యంగా 2009-2010 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన, శాసన సభకు సమర్పించిన బడ్జెట్‌పై ప్రసంగించడానికి నాకు అవకాశం కల్పించినందుకు మొట్ట మొదటగా మీకు నా అభినందనలు తెలియజేసుకుంటున్నాను. అలాగే ఇంతటి మంచి బడ్జెట్ ప్రవేశపెట్టిన గౌరవ ఆర్థిక శాఖా మాత్యులు, అపార అనుభవజ్ఞులైన పెద్దలు శ్రీ రోశయ్య గార్కి, అందుకు అవకాశం కల్పించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి గార్కి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ఈ రోజు గొప్ప గొప్ప కార్యక్రమాలు ఒక్క అడుగుతోనే మొదలవుతుంటాయి. అటువంటి మంచి ముందడుగే రాష్ట్ర బడ్జెట్ అని తెలియజేసుకుంటున్నాను. మన మాజీ భారత రాష్ట్రపతి డా.అబ్దుల్ కలాం గారు ఒక మాట చెప్పేవారు. "Dare to dream and care to achieve" అని అనేవారు. అది మన రాష్ట్ర ప్రభుత్వానికి స్ఫూర్తిదాయకంగా వుంది. మన రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వై.యస్ రాజశేఖర్ రెడ్డి గారు ఏ కార్యక్రమం చేసినా సరే అది ప్రజా అవసరాలకు అనుగుణంగా వుండే కార్యక్రమాలే గత అయిదు సంవత్సరాల నుంచి చేసుకుంటూ వస్తున్నారు.

2008-2009 సంవత్సరానికి సంబంధించి ఆర్థిక మాంద్యం అనేది ప్రపంచ వ్యవస్థనే కుదిపేసిన సంగతి మనకందరికీ తెలుసు. ఇప్పటి వరకు మాట్లాడిన అనేక మంది సభ్యులు కూడా ఆర్థిక మాంద్యం గురించి ప్రస్తావించడం జరిగింది. ఆర్థిక మాంద్యానికి ముఖ్య కారణం డిమాండ్ పడిపోవడం. దాన్ని అరికట్టి మనం మార్కెట్‌లో నిలబెట్టుకోవాలంటే మార్కెట్‌లో ఎక్స్‌పెండీచర్ స్థాయిని పెంచి తద్వారా ఆర్థిక మాంద్యం నుంచి బయట పడాలనే ఉద్దేశ్యంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వై.యస్ రాజశేఖర్ రెడ్డి గారు అలాగే ఆర్థిక శాఖ మంత్రి రోశయ్య గారు లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజానీకానికి అనేక మేలైన సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశ్యంతోనే ఇంత గొప్ప బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఎందుచేతనంటే లక్ష కోట్ల రూపాయలతో బడ్జెట్ అంటే చాలా మంది ఆశ్చర్యపోయే పరిస్థితి వచ్చింది. లక్ష కోట్ల రూపాయలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమనేది ఎవరూ కలలో కూడా ఊహించని విధంగా, ఎవరూ ధైర్య సాహసాలు చేయలేనిది మన ముఖ్యమంత్రి గారు, ఆర్థిక మంత్రి గారు రాష్ట్ర ప్రజానీకం కోసం ఇంత భారీ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది.

ప్రభుత్వ పరంగా జరిగే అన్ని కార్యక్రమాలు అమలు జరగాలంటే దానికి సంబంధించిన నిధులు కావాలి. నిధులు కావాలంటే దానికి సంబంధించిన వనరులను సమకూర్చుకొని రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ రూపంలో ప్రవేశపెట్టడం జరుగుతోంది. ఇది ఆనవాయితీగా వచ్చే పరిస్థితి. ప్రభుత్వానికి వున్న చిత్తశుద్ధి, ధైర్యం, నమ్మకం ఈ ప్రభుత్వానికి ఉండటం మూలంగానే ఇంత భారీ స్థాయిలో బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను. Our government can dare to dream and will take utmost care to achieve. The desired goals and objectives అనే నమ్మకంతో ప్రభుత్వం ఈ రకమైన బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఆడిన మాట తప్పే గుణం కాదు. అన్న మాటను నిలబెట్టుకునే తత్వం వారిది. ఆడిన మాటను తప్పేవారు పేటెంట్ హక్కులను కొనుక్కునే పరిస్థితి వున్నది. గడచిన అయిదు సంవత్సరాలలో మా ప్రభుత్వం మ్యానిఫెస్టోలో లేని కార్యక్రమాలు, మ్యానిఫెస్టోలో వుండే కార్యక్రమాలు కూడా చేసుకుని రాష్ట్ర ప్రజానీకం యొక్క నమ్మకాన్ని పొందింది.

గత అయిదు సంవత్సరాలలో మ్యానిఫెస్టోలో వున్న కార్యక్రమాలే కాకుండా లేని కార్యక్రమాలను కూడా అమలు చేయడం మూలంగానే మొన్న జరిగిన ఎన్నికలలో రాష్ట్ర ప్రజానీకం మన రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి గార్కి, మరొక్కసారి అవకాశం కల్పించి వారిని అధికారంలో కూర్చోబెట్టడం జరిగింది. గడచిన ఎన్నికలలో వివిధ పార్టీల వారు వివిధ రకాలైన వాగ్దానాలు చేశారు. అందులో "All free" అంటే అన్ని ఉచితంగా ఇస్తామని వారు వాగ్దానం చేశారు. కాని ప్రజలెవ్వరు వాటిని నమ్మే పరిస్థితులలో లేరు. గత అయిదు సంవత్సరాలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో చేసిన కార్యక్రమాలను ప్రజలు నమ్మడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి తిరిగి అధికార పట్టం కట్టడం జరిగింది.

ఎవరైతే ఆల్ ఫ్రీ వాగ్దానాలు చేశారో వారికందరికీ ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు అంటే ప్రజలు మొండి చేయి చూయించారు. మా ప్రభుత్వం చేసిన కార్యక్రమాలన్నింటిని ప్రజలు నమ్మారు కనుక మాకు షేక్ హ్యాండ్ ఇచ్చి మరొక్కసారి అధికారంలో కూర్చోబెట్టే పరిస్థితి మన రాష్ట్రంలో జరిగింది. సాధారణంగా ఎన్నికల ముందు చాలా చాలా వాగ్దానాలు చేస్తారు కాని మా ప్రభుత్వం రెండే రెండు వాగ్దానాలు చేసింది. అవి కూడా కొత్త వాగ్దానాలు కావు. రొటీన్‌గా జరిగే కార్యక్రమానికే అదనంగా చేర్చడం జరిగింది. ముఖ్యంగా రాష్ట్ర రైతాంగానికి ఏదైతే ఏడు గంటల ఉచిత కరెంట్ ఇస్తామన్నారో దాన్ని ఇంకా రెండు గంటలు పెంచి మొత్తం తొమ్మిది గంటలు ఉచిత కరెంట్ ఇచ్చే పరిస్థితి కల్పిస్తామని వాగ్దానం చేయడం జరిగింది.

అలాగే రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని ముప్ఫై కేజీలు ఇస్తామని చెప్పడం జరిగింది. ఇప్పుడున్న కార్యక్రమాలకు రెండు వాగ్దానాలను అదనంగా చేసి రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని పొందడం వల్లనే మరొక్కసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను. రెండు కార్యక్రమాలకు కూడా 2004 సంవత్సరంలో రాష్ట్ర ప్రజానీకానికి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్ర రైతాంగానికి ఉచితంగా విద్యుత్‌ను ఇస్తామనే మాట చెప్పి 2004 సంవత్సరంలోనే ముఖ్యమంత్రిగా మొట్ట మొదటి సంతకం పెడితే రెండవ సంతకంగా ఉచిత విద్యుత్ ఫైల్ మీద పెట్టారు.

అదే విధంగా 2009 సంవత్సరంలో రెండవసారి రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏవైతే రెండు వాగ్దానాలు చేశారో వాటికి సంబంధించిన ఫైళ్ల మీద సంతకం పెట్టి మరొక్కసారి రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న వ్యక్తిగా డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారు దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖింపబడే వ్యక్తిగా మన రాష్ట్రంలో ఉండటం జరిగింది.

రాష్ట్ర ప్రజలు తెలివి తక్కువ వారంటే అది చాలా పొరపాటు. ఎవరు ఏం చెబుతున్నారు, ఎవరు ఏం చేస్తున్నారు, చెప్పిన వాగ్దానాలు అమలు చేస్తున్నారా లేదా, వారు చెప్పే కబుర్లు నిజమా కాదా అన్నది ప్రజలంతా గమనిస్తుంటారు. ప్రజలు తెలివి తక్కువ వారనుకుంటే నిజంగా మనం తెలివి తక్కువ వారమవుతాం.

గడచిన ఎన్నికలలో నగదు బదిలీ పథకం అనే కార్యక్రమాన్ని తెలుగు దేశం పార్టీవారు పెట్టారు. నగదు బదిలీ ద్వారా అధికార బదిలీ వస్తుందని చాలా చాలా ఆశించారు కాని, నగదు బదిలీ పని చేయలేదు, అధికార బదిలీ పని చేయలేదు. మన రాష్ట్ర ప్రజలు మరొక్కసారి ఆ విధమైన తీర్పు వారికి ఇవ్వడం జరిగింది. మన ఆర్థిక శాఖా మాత్యులు చాలా అనుభవజ్ఞులైన వ్యక్తి, ఈ విషయం చాలా మందికి తెలుసు. మాలాంటి

కుర్రవాళ్లకు గాని ఇతరులకు గాని వారు ఒక dictionary లాంటి వ్యక్తి. రోశయ్య గారు దాదాపుగా పదిహేను సార్లు ఒక రాష్ట్రంలో ఇటువంటి బడ్జెట్ ప్రవేశపెట్టడమన్నది వారికే చెల్లింది. ఆ రకంగా వారికి గల విశేషమైన అనుభవంతో రాష్ట్రంలో వున్న ఆర్థిక వ్యవస్థను ఏ రకంగా తప్పు పట్టకుండా, దారి మళ్లించే విధంగా లేకుండా ప్రభుత్వం చేస్తున్న ఎటువంటి ఖర్చునైనా సరే దాన్ని ఆచి తూచి అడుగు వేసే వ్యక్తి.

ఉ. 11.40

రెండు సంవత్సరాల క్రితం, ఆర్థిక శాఖామాత్యులైన శ్రీ రోశయ్య గారు ఇదే శాసన సభలో ఒక మాట చెప్పారు. ఏమిటంటే, మనం పొదుపును పాటించాలి, మనకున్న ఆదాయ వనరులను సక్రమంగా వినియో గించుకోవాలని చెప్పడం జరిగింది. వారు ఆ విషయంలో ఒక ఉదాహరణను చెప్పారు. మన ఇంటికి ఒక అతిథి ఎప్పుడైనా వస్తే, ఆ వచ్చిన అతిథికి ఒకవేళ కాఫీ ఇవ్వలేకపోవచ్చు గానీ, వారికి ఒక గ్లాస్ మంచినీళ్లు ఇచ్చినట్లైతే, అది మనకు గౌరవప్రదంగా వుంటుందని, ఆ రకంగానే మనం పొదుపును పాటించాలని, మన ప్రభుత్వం యొక్క నిధులను మనం సొంత ఆస్థిగా భావించాలి, లిబరల్‌గా నిధులను ఖర్చు పెట్టకూడదని, ప్రభుత్వానికి జవాబుతనంగా వుండాలనే ఉద్దేశంతో ఆర్థిక శాఖామంత్రి, శ్రీ రోశయ్య గారు ఒక ఉదాహరణగా ఆ విషయాన్ని అనేక సభల్లో, కార్యక్రమాల్లో చెబుతూండేవారు. ఆ రకంగానే, ఆయన ఈరోజున ప్రభుత్వ బడ్జెట్‌ను గానీ, ఇత రాత్రా ప్రభుత్వ పరంగా జరిగేటటువంటి ఏ రకమైన ప్రభుత్వ ప్రజోపయోగ కార్యక్రమానికి ఆర్థిక వనరులను సమకూర్చే విషయంలో గానీ, ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను గానీ ఏ రకంగా ఖర్చుపెట్టాలనేటటువంటి విధానాన్ని ఆర్థిక మంత్రి శ్రీ రోశయ్య గారు గత ఎన్నో సంవత్సరాలుగా అమలుపరుస్తున్నారు. గత ప్రభుత్వాల్లో ఓవర్ డ్రాఫ్ట్ అని టి.వి.ల్లో, పత్రికల్లో ఆలపించేవారు. కానీ గత ఐదు సంవత్సరాల నుండి ఈ ఓవర్ డ్రాఫ్ట్ అంటే ఏమిటో, ఓవర్ డ్రాఫ్ట్ విధానం అంటే ఏమిటో కూడా లేకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందంటే, ఏరకంగా కూడా, గతంలో అందరం బయట అనుకునేవాళ్లం. ప్రభుత్వం వేలాది, లక్షలాది కోట్ల రూపాయల అప్పును తెస్తుంది. రాష్ట్రం లక్షల కోట్ల రూపాయల అప్పులో వున్నదని అనుకునేవాళ్లం. ఉదాహరణకు ఒక మనిషి తలపై కనీసం ఐదు వేల రూపాయల అప్పు ఉంటుందనే విషయాన్ని పెద్దలు చెబుతూ వుండేవారు. బయట సామాన్య జనం కూడా అనుకునేవారు. ఐదు వేల రూపాయలు సగటు మనిషి తలపై అప్పు వున్నట్టుగానే చెప్పే వారు. అంటే రాష్ట్రంలో వుండేటటువంటి ఎనిమిది కోట్ల మంది జనాభాకు ఒక్కొక్కరికి సగటున ఐదు వేల రూపారుల అప్పు ఉండేది. కానీ, ఈ రోజున అధికారంలో వున్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏదో ఒక రకంగా చేసి, అప్పుల ఊబిలో నుండి పైకి తెచ్చి పరిపాలనను సాగిస్తోంది. మరీ ముఖ్యంగా గత నాలుగు, ఐదు సంవత్సరాల క్రితం నాడు వున్నటువంటి పరిస్థితిని పరిగణిస్తే, గత ప్రభుత్వంలో ఇటువంటి బడ్జెట్‌ను ప్రవేశపె ట్టడం, ప్రభుత్వంద్వారా అనేకరకమైనటువంటి ప్రజోపయోగ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతూ వుండేవి. కానీ, అంతకు ముందు ఏ ప్రభుత్వాలు అధికారంలో వున్నా సరే, వేలు, లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ వుండేవి. కానీ, గత ఐదు సంవత్సరాల క్రితం వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకమునుపు కూడా, రాష్ట్రంలోని చాలా గ్రామాలు కుగ్రామాలుగానే ఆ గ్రామాలు ఏ రకమైనటువంటి అభివృద్ధికి నోచుకోకుండా, అభి వృద్ధి చెందకుండా ఉండేటటువంటి వాతావరణం ఉండేది. ప్రభుత్వాలు వేల, లక్షల కోట్ల రూపాయల నిధులను వెచ్చించినా సరే, అభివృద్ధికి నోచుకోకుండా, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి అనేది ఎక్కడ కూడా కనిపించేటటు వంటి పరిస్థితి ఉండేది. గత ఐదు సంవత్సరాల క్రితం డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టాక, ఒక గొప్ప కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి

పరచాలనేటటువంటి దృక్పథంతో, రాష్ట్రంలోని గ్రామాల్లో నివసించేటటువంటి ప్రతి నిరుపేదకు ప్రభుత్వం సహాయం చేయాలనే దృడ సంకల్పంతో, దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వాలు చేయనటువంటి విధంగా గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలను, కనీస మౌలిక వసతులను కల్పించాలనే ఉద్దేశంతో నాలుగు సంవత్సరాల క్రితం ''ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు'' అనే పేరుతో ఒక కార్యక్రమాన్ని అమలుచేశారు. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలనే కాన్సెప్ట్ ద్వారా, ఒక గ్రామంలో ప్రధానంగా వున్నటువంటి కేవలం ఐదారు సమస్యలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని, గ్రామాల్లో నివాసం వుండే ఒక నిరుపేదకు సంబంధించిన సమస్యలను పరిగణనలోకి తీసుకుని, ఇందిరమ్మ ఆదర్శ గ్రామమనే కార్యక్రమం ద్వారా అభివృద్ధి పరచాలని, మూడు విడతలుగా చేపట్టి, అందులో అతి ప్రధానంగా ఇందిరమ్మ ఆదర్శ గ్రామమనే పథకం క్రింద నిరుపేదలకు ఇండ్లు కట్టించే కార్యక్రమాన్ని చేపట్టింది.

అధ్యక్షా, ఈరోజున ప్రభుత్వం లక్షల, కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులను ఖర్చు పెట్టి లక్షల ఇండ్లను నిర్మించి, లక్షల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడింది. కానీ, ఎన్ని కోట్ల రూపాయలను అభివృద్ధికి వెచ్చించిననూ, అభివృద్ధికి నోచుకోని విషయాన్ని గతంలో ఎన్నో యేళ్లుగా మనం చర్చించుకోవడం జరిగింది. నిరుపేద నిరుపేదగానే వుంటున్నాడు. నిరుపేద పూరి గుడిసెలోనే ఈరోజున నివసిస్తున్నాడు. ప్రభుత్వాలు ఏమి చేసిననూ గ్రామాలు అభివృద్ధి చెందడం లేదనే విషయాన్ని ముఖ్యమంత్రి గారైన డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు భావించి, ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల క్రింద మొట్టమొదటనే అతి ప్రధానంగా, నిరుపేదలకు ఇండ్లు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఒక నిరుపేద ఇంకా పూరి గుడిసెలో నివాసం వుండకూడదు, అతనికి ప్రభుత్వ పరంగా డబ్బు ఖర్చు పెట్టి ఒక ఇల్లు నిర్మించాలనేటటువంటి సంకల్పంతో ఆ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గతంలో ప్రభుత్వం ఒక నియోజకవర్గానికి సంబంధించిన గ్రామాలన్నింటికి కలిపి ఐదు నుండి వెయ్యి ఇండ్లను మాత్రమే ఇచ్చేది. కానీ, గ్రామానికి కొన్ని చొప్పున పంపిణీ చేస్తే, గ్రామానికి ఇరవై, ముప్పైఇండ్ల చొప్పున ప్రతి సంవత్సరం మంజూరు జరిగేవి. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇందిరమ్మ ఆదర్శ కార్యక్రమం ద్వారా అర్హులైన నిరుపేదలు గ్రామంలో ఎంత మంది వున్నప్పటికీ కూడా అందరికి ఇళ్లు ఇచ్చే కార్యక్రమం అమలుజరిగింది. ఆ రకంగా ఈరోజున వేలాది, లక్షలాది ఇండ్లు నిర్మించే కార్యక్రమం నియోజకవర్గాల వారిగా గాని, జిల్లాల వారిగా గాని గ్రామాల్లో జరిగేటటువంటి పరిస్థితి కొనసాగుతోంది. గతంలో నిరుపేదకు సంబంధించిన ఇంటికి ప్రభుత్వం రూ. 17,500/-లు ఇచ్చేది. కానీ, ఈరోజున డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆ స్థాయిని పెంచి, సక్రమంగా నిరుపేదకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే టటువంటి ఉద్దేశంతో వేలాది, లక్షలాది కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని వినియోగించి ఆ కార్యక్రమాన్ని చేపడుతోంది. అంతేగాకుండా, ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల్లో అతి ప్రధానమైనది, పెన్షన్లు. ఈజున ప్రభుత్వం ఎవరికి ఎంత పెన్షన్ ఇచ్చిందని చాలా మంది విమర్శిస్తున్నారు. పెన్షన్ విషయంలో ప్రభుత్వాన్ని విమర్శించడం ఏమిటని ఈరోజున ఆశ్చర్యం కల్గుతోంది. గతంలో పెన్షన్‌ను ప్రభుత్వం ఇస్తోందంటే కూడా నియోజకవర్గంలో తెలిసేది కాదు, నిరుపేదకు పెన్షన్ అందుతోందా, నిరుపేదను ప్రభుత్వం పట్టించుకుంటుందా అంటే కూడా ప్రజా ప్రతినిధులకు తెలిసేడిది కాదు గతంలో. చాలా కాలం నుండి పెన్షన్ విధానం వుంది. ఎన్నో సంవత్సరాలుగా ఇరవై, ముప్పై రూపాయల దగ్గర నుండి పెన్షన్ క్రింద వృద్ధులకు ఇచ్చే విధానం అమలులో వుంది. కానీ, కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టక ముందు అధికారంలో వున్నటువంటి ప్రభుత్వాల కాలంలో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం ఏ రకంగా వుండేదంటే, సంవత్సరానికి ఇద్దరికో, ముగ్గురికో పెన్షన్ ఇచ్చేవారు. అది కూడా పెన్షన్ పొందుతున్నటువంటి వ్యక్తి మరణిస్తే, ఇంకొకరికి ఆ పెన్షన్‌ను మంజూరు చేసేవాళ్లు. పెన్షన్‌కు అర్హత కల్గిన వ్యక్తిని పెన్షన్ పొందుతూ మరణించిన వ్యక్తి స్థానంలో భర్తీ చేసేవాళ్లు. పెన్షన్ పొందగోరే వృద్ధులు పెన్షన్ పొందుతున్న వ్యక్తి ఎప్పుడు చనిపోతాడా అని ఎదురుచుస్తూ వుండే వారు గతంలో. ఆ రకంగా పెన్షన్ ఇచ్చే విధానం, అది కూడ

రూ.75/-లు నెలసరి పెన్షన్ వుండేది. గతంలో ఆ ఇచ్చే రూ.75/-లు కూడా ఆరు, ఏడు మాసాలకొకసారి మంజూరు అయ్యేది. సక్రమంగా ఎప్పుడూ పెన్షన్ వృద్ధులకు వచ్చేది కాదు. అటువంటి పెన్షన్‌ను కూడా గతంలో జన్మభూమి అనే కార్యక్రమం క్రింద సమావేశం పెట్టి, సమావేశానికి వస్తే పెన్షన్ ఇస్తామని చెప్పేవారు. అందుకోసం వేలాది, లక్షలాది పేద ప్రజానీకం ఆ కార్యక్రమానికి కాగితాలు తీసుకుని వచ్చేవారు. కానీ, వచ్చిన వారందరికి పెన్షన్ మంజూరు చేయకుండా మొక్కుబడిగా ఇద్దరికో, ముగ్గురికో పెన్షన్ ఇచ్చి, జై జన్మభూమి అని కార్యక్ర మాన్ని ముగించేవారు. ఆ ఇద్దరికి పెన్షన్ ఇచ్చే విధంగా ఆరోజులో జై జన్మభూమి కార్యక్రమం ఉండేడిది. నేను సహజంగా రెండు మూడు చోట్ల ఆలకించాను. ఆ జై జన్మభూమి అనేది కూడా ఎలా వుండేదంటే, అక్కడ వున్న టువంటి నాయకుడు ఎవరన్నా మరణిస్తే, సంతాప సభను ఏర్పాటు చేసేవారు. ఆ సంతాపసభలో మరణించిన వ్యక్తిని గురించి మాట్లాడి, మాట్లాడి చివర్లో మీటింగ్‌కు వచ్చినటువంటి నాయకులు జై జన్మభూమి అని చెప్పి సమావేశం నుండి నిష్క్రమించేవారు. అర్హులైన నిరుపేద అయిన ప్రతి ఒక్కరికి కూడా నెలసరి పెన్షన్ ఇవ్వాలనే ఉద్దేశంతో పెన్షన్ విధానాన్ని గతంలో వున్న రూ.75/-లను నెలకు రూ.200/-లకు పెంచుతూ, ప్రతి నెల మొదటి తారీఖునే పెన్షన్ అందేటటువంటి విధానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి గారైన డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి నేతృ త్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ప్రవేశపెట్టిందని సగౌరవంగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. నెలకు రెండు వందల రూపాయల చొప్పున నిరుపేద అయిన ప్రతి ముసలమ్మకు, ముసలయ్యకు, భర్త మరణించిన వితంతువుకు పెన్షన్ ఇచ్చేటటువంటి విధానాన్ని ఈ ప్రభుత్వం అమలుపరుస్తోంది. మామూలుగా ప్రభుత్వోద్యో గికి నెల జీతం రావాలంటే, ప్రతినెల రెండు మూడు తారీఖుల్లో వస్తుంది. కానీ, ఈరోజున గ్రామంలో వుండేటటు వంటి నిరుపేద దర్జాగా ప్రతి నెల గ్రామ పంచాయితీ కార్యాలయానికి వెళ్లి రెండు వందల రూపాయల పెన్షన్‌ను తీసుకుంటున్నారు. ఆ రకంగా ప్రభుత్వం రాష్ట్రంలో ఈ రకమైన పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టి అమలు జరపడం జరుగుతోంది. మరి ముఖ్యంగా ప్రభుత్వం ఈరోజున వికలాంగులకు గతంలో వున్నటువంటి నెలకు రెండు వందల రూపాయల పెన్షన్‌ను, మన ముఖ్యమంత్రిగారికి వారిపై వున్నటువంటి ప్రేమతో ఐదు వందల రూపా యలకు పెంచిన కారణాన, ఈరోజున నిరుపేద అయిన వికలాంగుడు నెలకు ఐదు వందల రూపాయల పెన్షన్‌ను పొందుతున్నాడు. భర్త మరణించిన వితంతువులకు నెలకు రెండు వందల రూపాయల చొప్పున వితంతు పెన్షన్‌ను ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తోంది. గ్రామంలో పెన్షన్‌కు అర్హత కల్గిన వాళ్లు ఎంత మంది వున్నా సరే, అందరికి వందలాదిగా గ్రామంలో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం ప్రభుత్వం ద్వారా కొనసాగుతోంది. గతంలో ముప్పై, నలభై మందికి పెన్షన్స్ అందుతుంటే, ఈరోజున ఏ చిన్న గ్రామాన్ని తీసుకుంటే కూడా, నూరు, నూటయాభై మందికి పైగా అర్హత కల్గినవారందరికి కూడా పెన్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలుపరు స్తోంది. లక్షలాది, కోట్లాది రూపాయలను ఆ విధంగా పెన్షన్స్ రూపంలో నిరుపేదలకు అందించేటటువంటి విధా నాన్ని ప్రవేశపెట్టారు మన ముఖ్యమంత్రి గారైన డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలోని ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. మరీ ముఖ్యంగా ఈరోజున ఈ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈరకంగా పెన్షన్లే కాదు, ఇందిరమ్మ గృ హాలే కాదు ఇంకా ఎన్నో అనేక ప్రజోపయోగకరమైనటువంటి సంక్షేమ కార్యక్రమాల్ని ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల కార్యక్రమం క్రింద జరుగుతున్నాయి. తరువాత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల యజ్ఞం కార్యక్రమం. గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమంపై కూడా ప్రతిపక్షాలు చాలా పెద్దయెత్తున ఆరోపణలు చేశాయి. ఏదో రకంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టు నిర్మాణాలను ఆపాలనే దృక్పథంతో, ఎక్కడా నీటిపారుదల ప్రాజెక్టులను ప్రభుత్వం నిర్మించకూడదు, నీటి పారుదల ప్రాజెక్టులను ప్రభుత్వం నిర్మిస్తే, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఎదురులేకుండా పోతుందని ప్రతిపక్షాలు ప్రయత్నం చేశాయి, ఊహించాయి కూడ. ఊహించి గత నాలుగు సంవత్సరాలుగా చాలా ఆరోపణలు ప్రతిపక్షాలు చేశాయి. ప్రతిప క్షాలు చేసే ఆరోపణలన్నింటిని విచారిద్దామని, ఎవరైనా సరే, దమ్ము, ధైర్యం వుంటే, మీ యొక్క ప్రాంతంలోనే,

ప్రాజెక్టు నిర్మించిన ప్రాంతంలోనే ఫైల్స్ పెట్టి విచారణచేపడదామనే సవాలును మన ముఖ్యమంత్రి గారు విసి రారు. చివరకు వారు అన్న మాట ప్రకారం ఏ ప్రాజెక్టుపై ఆరోపణలు చేశారో, ఆ ప్రాజెక్టుల వద్దే సంబంధిత ఫైల్స్ వుంచి విచారించడం జరిగింది. విచారణలో ఆరోపణలకు సంబంధించి ఎక్కడ కూడ, ఏ రకమైన విధంగా కూడా ప్రతిపక్షాలు బుజువు చేయలేకపోయినటువంటి పరిస్థితి గత నాలుగు సంవత్సరాల నుండి కల్గింది. మరీ ముఖ్యంగా మా ప్రాంతమైన తూర్పు గోదావరి జిల్లా లోని కొన్ని నియోజక వర్గాలు మెట్ట ప్రాంతాన్ని కల్గి వున్నాయి. ఆ ప్రాంతానికి ఏ విధంగా నీటి వసతి లేనటువంటి దుస్థితి. డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు 2003-04వ సంవత్సరం మధ్య కాలంలో 1600 కిలోమీటర్ల దూరం పాద యాత్ర చేయడం జరిగింది. రాష్ట్రంలో వుండే మెట్ట ప్రాంతంలోని సమస్యలను అవగాహన చేసుకోవడానికి వారు ఆ రకంగా పాదయాత్రను చేశారు. ఏదోర కంగా అభివృద్ధి చెందినటువంటి ప్రాంతాల మీదుగా గాకుండా, వెనుకబడిన, అభివృద్ధి చెందనటువంటి మెట్ట ప్రాంతాల మీదగా 1600 కిలో మీటర్లు వారు పాదయాత్రను చేశారు. మరీ ముఖ్యంగా మా జిల్లాలోని మెట్ట ప్రాంతాన్ని వారు పాదయాత్ర ద్వారా చూశారు. మెట్ట ప్రాంత రైతాంగాన్ని, మెట్ట ప్రాంత వ్యవసాయ కూలీలను ఆదుకోవాలంటే, ఇక్కడ సరైన పంటలు పండించే విధంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశమే, ఆ రకమైనటువంటి ఆయన స్ఫూర్తే , 2004వ సంవత్సరం ఆయన ముఖ్యమంత్రి కావడానికి దోహదపడింది. ఆయన ముఖ్య మంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే జలయజ్ఞమనే కార్యక్రమాన్ని చేపట్టారు. జలయజ్ఞమనే కార్య క్రమం ద్వారా ముఖ్యంగా మెట్టప్రాంతమైన తూర్పు గోదావరి జిల్లాను ఉదాహరణగా తీసుకుంటే, ఈరోజున ఆ ప్రాంతంలో ఐదారు నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించడం జరుగుతోంది.శ్రీ తోట వెంకటాచలం పుష్కర ఎత్తి పోతల పథకం గానీ,

ఉ.11.50

ఈ జలయజ్ఞానికి సంబంధించి తూర్పుగోదావరి జిల్లాలో మెట్ట ప్రాంతాన్ని తీసుకుంటే శ్రీతోటవెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం, భూపల్లిపాలెం, సూరాపాలెం, దాదాపు 5,6 ప్రాజెక్టులు మా మెట్ట ప్రాంతానికి సంబంధించినవి తయారు అవుతున్నాయి. దాని కోసం 4,5 సంవత్సరాలు 2,500 కోట్ల రూపాయలు ఒక్క జిల్లాకే ఇవ్వడం అన్నది ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం చేసిందని గర్వంగా చెప్పుకొనే పరిస్థితి మా ప్రాంతానికి వుంది. గోదావరి జలాలు కొన్ని వేల టిఎంసిలు వృధాగా పోతున్నాయి. ఆ నీటిని మళ్లించి మాయొక్క ప్రాంతం సస్యశ్యామలంగా మరొక కోనసీమగా డెల్టాగా వుండేటటువంటి వాతావరణం ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు కల్పించడం జరిగింది. ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి జలయజ్ఞం కార్యక్రమం ద్వారా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. 2004 సంవత్సరంఎన్నికల మ్యానిఫెస్టోలో రాజశేఖరరెడ్డిగారు రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని అన్నారు. ఆ మాట ప్రకారం ఉచిత విద్యుత్ ఇచ్చారు. కొన్ని లక్షల పంపు సెట్లకి ఉచిత విద్యుత్ రైతులకు కల్పిస్తావున్నారు. గత ప్రభుత్వంలో దాదాపు 1300 కోట్ల రూపాయలు విద్యుత్ బకాయిలు వున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు రైతులకు సంబంధించిన ఉచిత విద్యుత్ బకాయిలను మాఫీ చేశారు. విద్యుత్ బకాయిలో దాదాపు 80 శాతం పైన తెలుగుదేశం పార్టీ చెందిన వారికే పోయినాయి. అందులో కాంగ్రెస్ పార్టీ వాళ్లకి ఎవ్వరికి కూడా పోలేదు. గత ప్రభుత్వంలో మహిళా సోదరీమణులకు, రూపాయి, 1.25 పైసలకు వడ్డీకి ఇచ్చేవారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రాజశేఖరరెడ్డిగారు చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళా సోదరీమణులకు పావల వడ్డీకి రుణాలు ఇస్తామని చెప్పడం జరిగింది. అన్న మాట ప్రకారం గత జూలై 7 వతారీఖు నుంచి మహిళా సోదరీమణులకు పావలా వడ్డీకి రుణాలు ఇచ్చే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేయడం జరుగుతున్నది.

ఉపాధి హామీ పథకం, గతంలో పనికి ఆహారం పథకం చేసే వారు, దాని గురించి మనం ఎక్కువగా చెప్పుకోవలసిన అవసరం లేదు. ఏ రకంగా జరిగిందనేది దాని వాస్తవాలు అందరికి తెలుసు, రాష్ట్ర ప్రజానీకానికి అందరికి కూడా తెలుసు. పనికి ఆహారం పథకం కాకుండా ఆహారం కోసమే పనిగా చేసే అటువంటి పరిస్థితి. ఈ రోజు ఉపాధి హామీ పథకాన్ని పెట్టి, దానికి యాక్ట్ పెట్టి రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లిమెంటు చేస్తావుంది అంటే ప్రతియొక్క నిరుపేదకు వారి గ్రామాల్లోనే పని కల్పించి డబ్బులు ఇప్పించే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేయడం జరుగుతున్నది. పోస్టాఫీసు ద్వారా నేరుగా డబ్బులు తీసుకొనే విధానం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి చేయడం జరుగుతున్నది.

ఈ రోజు ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని కూడా విమర్శిస్తావున్నారు. నిరుపేదకు గుండె జబ్బుకు సంబంధించిన ఒక గొప్ప కార్యక్రమాన్ని కూడా విమర్శిస్తున్నామంటే మనం మనల్ని ప్రశ్నించుకోవాలి. ఎందుకంటే అటువంటి ఆలోచన కూడా రావాలి. ,చాలామంది రాష్ట్రాన్ని పరిపాలించారు. ఎవరికైనా సరే ఒక నిరుపేదను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని అన్నది ఎవరికైనా ఎప్పుడైనా వచ్చిందా? పూర్వం రోజుల్లో కార్లు వున్న వారికే గుండె జబ్బులు వచ్చేవి ఈ రోజు నిరుపేదకు, కూలిపని చేసుకొనే వాళ్లకి గుండె జబ్బు వస్తావుంది. డాక్టర్ దగ్గరకు వెళ్లితే లక్షా 50 వేల రూపాయలు తీసుకురమ్మంటారు. దగ్గర బంధువు కూడా నయాపైసా ఇవ్వరు. అటువంటి వారి కోసం రాజశేఖరరెడ్డిగారు ఒక డాక్టరుగా కాదు ఒక మనస్సు వున్న మంచి వ్యక్తిగా ఆయనకు ఆలోచన వచ్చింది. ఆయనకు ఒక నిరుపేదను ఆదుకోవాలంటే ప్రభుత్వమే చేయాలనే ఉద్దేశ్యంతోటి ఆయొక్క సంకల్పం రాజీవ్ ఆరోగ్యశ్రీ గర్వంగా చెప్పుకొనే పరిస్థితి ఈ రోజు. అంతకుముందు ముఖ్యమంత్రి సహాయ నిధి వుండేది. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వారు ఏ రకంగా ఎన్ని లక్షలు ఇచ్చారో, ఎన్ని కోట్ల రూపాయలు ఇచ్చారో మన దగ్గర రికార్డ్సు ఉన్నాయి. ఈ రోజు రాజశేఖరరెడ్డిగారు రెండున్నర 3 సంవత్సరాల లోపలనే కొన్ని వందల కోట్లు రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదలచేసి నిరుపేదలకు ఆదుకోవడం జరిగింది. మా నియోజకవర్గంలోనే దాదాపుగా కోటి 25 లక్షల రుపాయలు పైన కేవలం ఆరోగ్యశ్రీ పెట్టక ముందు రెండున్నర సంవత్సరాలలోనే ఇవ్వడం జరిగింది. అలగే ప్రతిపక్ష సభ్యులను నేను చాలా మందిని చూశాను. వారు కూడా సేమ్ రిలీఫ్ ఫండ్ నుంచి డబ్బు తీసుకున్నారు, ఉదారంగా రాజశేఖరరెడ్డిగారు ఇవ్వడం జరిగింది. అటువంటిది రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఈ ప్రభుత్వం ఒక నిరుపేదను ఆదుకొంటుంది. డబ్బు వున్న వారు పెద్దపెద్ద కార్పొరేటు హాస్పటల్సులో ఆపరేషన్ చేయించుకుంటారు. ఈ రోజు నిరుపేదకు కార్పొరేటు హాస్పటల్లో గుండె ఆపరేషన్ చేసి వాళ్లను ఆదుకోవడం జరుగుతావున్నది. మన శరీరంలో దాదాపు 900లకు పైన ఉండే జబ్బులకు ప్రభుత్వం ఉచితంగా వైద్యంచేయడం అన్నది ఎప్పుడైనా ఎవరికైనా సరే ఆలోచన వచ్చిందా? గౌరవ రాజశేఖరరెడ్డిగారు ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టి ఆరోగ్యశ్రీ కొన్ని లక్షల మందికి కోట్లాది రూపాయలతోటి వైద్యం చేయడం జరుగుతోంది. ఈ బడ్జెటులో 925 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

108 కార్యక్రమం వున్నది మనందరికి తెలుసు ఎవరికైనా సరే ప్రమాదాలు జరుగుతాయి, అర్ధరాత్రో అపరాత్రోఊళ్లో జరుగవచ్చు, రోడ్డు మీద యాక్సిడెంటు అవవచ్చు అటువంటి వారి ప్రాణం కాపాడాలి . సకాలంలో వైద్యం చేయకపోతే ఆమనిషికి ప్రాణంపోయే పరిస్థితి. అటువంటి వారి కోసం 108 వాహనం ప్రవేశపెట్టారు. వారికి సంబంధించిన నాయకులు ఒకసారి ప్రమాదం జరిగితే 108 సేవలు ఉపయోగపడ్డాయి. 108కి ఫోను చేసిన 20 నిమిషాల్లోనే 1,2 వాహనాలు ఆ ప్రాంతానికి వచ్చే పరిస్థితి ఉన్నది. సకాలంలో వారి

ప్రాణాలు కాపాడడం జరగుతోంది. అంతేకాదు 104 వాహనాన్ని ప్రవేశపెట్టారు. అది ఒక మొబైల్ హాస్పటల్‌గా గ్రామాలలో నిరుపేదలకు లక్షలాది రూపాయల మందులు ఉచితంగా మందులు ఇచ్చి 104 ద్వారా సేవా కార్యక్రమం ప్రభుత్వం చేస్తావుంది. ప్రజల ఆరోగ్యం కాపాడాలంటే ప్రభుత్వ పరంగా సహాయం చేయాలనే ఉద్దేశ్యంతోటి ఆరోగ్యశ్రీ, 108, 104 సేవలు ద్వారా అనేక కార్యక్రమాలు చేయడం జరుగుతున్నది. మొన్న ఎన్నికల సందర్భంలో జూనియర్ ఎన్‌టిఆర్‌కు యాక్సిడెంట్ అయినది అందరికి తెలిసిందే. అప్పుడు 108కి ఫోను చేస్తే వెంటనే వచ్చి ప్రక్కన వున్న హాస్పటలుకు తీసుకొని వెళ్లి సేవ సక్రమంగా అందించడం జరిగింది. ఆ రకంగా ప్రజల ప్రాణాలు కాపాడే పరిస్థితి కనపడింది. ఈ రోజు నేషనల్ హైవేస్‌లో రకరకాల యాక్సిడెంట్సు జరుగుతున్నాయి మామూలుగా అయితే పేషెంట్సుని వదిలివేసి వెళ్లిపోయేవారు యాక్సిడెంటులో చనిపోవడం జరుగుతోంది. మనకు వున్న సెల్‌ఫోన్లు కాని ఇతర ఫెసిలిటీస్‌వల్ల వెంటనే స్పందించి దగ్గర వున్న వాహనం పంపించి సక్రమంగా వైద్యం చేయడం జరుగుతున్నది. గతంలో దేశంలోని ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతులకు సొసైటీ ద్వారా బ్యాంకుల ద్వారా కొన్ని కోట్ల రూపాయలు అప్పులు ఇచ్చారు. అప్పులు అలాగే వున్నాయి వడ్డీలు మాత్రం పెరుగుతూవున్నాయి.పాపం పెరిగినట్లు వడ్డీలు పెరుగుతున్నాయి. ఈరోజు మన ప్రధాన మంత్రి డా. మన్మోహన్ సింగ్‌గారు ఆయనకు ఒక ఆలోచన వచ్చి ఈ దేశంలో రైతును ఆదుకోవాలి మరి ముఖ్యంగా చిన్న, సన్నకారు 5ఎకరాల లోపు ఉన్న రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతోటి ఎవరు చేయని విధంగా 70 వేల కోట్లరూపాయలు రుణ మాఫీ చేసే కార్యక్రమం చేశారు. కాంగ్రేస్ ప్రభుత్వం ధైర్యసాహసాలతో చేసినటువంటి కార్యక్రమం . ముఖ్యంగా మన రాష్ట్రాన్ని తీసుకుంటే 13 వేల కోట్లరూపాయలు రాష్ట్రంలో రైతులు తీసుకున్న రుణాలు అన్ని కూడా మాఫీ కాబడ్డాయి. అందులో అధిక శాతం ఉచిత విద్యుత్ బకాయిలు ప్రతిపక్షాలకు మాఫి అయినాయి .

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, తప్పనిసరిగా రిప్లయి ఇవాళే ఇవ్వాలి, 12 గంటల నుంచి అయినా మాకు రిప్లయికి అవకాశం ఇవ్వకపోతే గవర్నమెంటుకు కూడా కొంచము కష్టంగావుంది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: 10 నిముషాలు అటు ఇటు వైండింగ్ అప్

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నాకు అయితే అర్థం కాలేదు మళ్లీ చెప్పండి

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ఇప్పుడు గౌరవ సభ్యులు మాట్లాడిన తరువాత There Are two more Members to speak.

డా. వై.ఎస్. ాజశేఖరరెడ్డి: అధ్యక్షా, 12.45 తరువాత అని మీరే అనుకుంటే ఒంటి గంట 1.30 ని.లోపల కాదు, 1.30 లోపల రిప్లయి కాకపోతే మళ్లీ ఎప్పుడు అవుతుంది అండీ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ముఖ్యమంత్రిగారు డెఫినెట్‌గా రిప్లయి ఇవాళే పూర్తి చేద్దాము.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అద్యక్షా, ఎట్లా కంటిన్యూ చేస్తారు? హైపర్‌టెన్షన్సు, డయాబిటీస్, రకరకాల సమస్యలు, సభ్యులకు వుంటాయి,ఎట్లా కంటిన్యూచేస్తారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ఫినిష్ చేద్దాము.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఒకవేళ వీలు కాకపోతే మీరు డిమాండ్స్ రేపు మూవ్ చేయండి. ఫార్మల్‌గా డిమాండ్స్ అయితే మూవ్ చేయండి, రేపు రోశయ్యగారితో రిప్లయి ఇప్పించివేయండి. ఇంతకుముందు చేసివున్నాము. మీరే మాట్లాడాలని అనుకుంటే నాకు ఏమి అభ్యంతరం లేదు. 1.30 దాకా సభ్యులతో మాట్లాడించండి. రేపు డిమాండ్స్ మూవ్ చేద్దాము మూవ్ చేసిన తరువాత రేపు రోశయ్యగారు రిప్లయి ఇస్తారు.

MR. DEPUTY SPEAKER : If the Hon'ble Members cooperate, we will sit and conclude.
మ.12.00

SRI P.ASHOK GAJAPATHI RAJU : Sir, I invite your attention to page no. 404 of Practice and Procedure of Parliament, written by Sri Kaul and Shakdhar, it dealt with Budget Session.

" During the Budget Session, it has almost become a practice to extend the hours of sittings in order to provide more time for the discussion of the budget"

This is the problem that all the Legislators are facing. The Leader of the House should be given either more days or more hours . The problem is bound to be faced.

MR. SPEAKER : Please conclude.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఈ రోజే డిమాండ్స్ మూవ్ చేస్తాం. ఈ రోజే డిమాండ్ మూవ్ చేసిన తర్వాత మొదటి రోజు ఈ రోజు డేట్ కౌంట్ అవుతుంది. డిమాండ్‌కు సంబంధించి రెండవ రోజు కూడా రేపు కౌంట్ అవుతుంది. రిప్లై రేపు ఇప్పించండి. మాకు ఏమి అభ్యంతరం లేదు. ఇప్పుడు మామూలుగా అయితే 29వ తేదికి అయిపోవాలని అనుకున్నాము. 29వ తేది శనివారం కాకపోతే, 28వ తేదీ వరకు పెట్టుకొని, సోమవారం, మంగళవారం కూడా కంటిన్యూ చేసుకోండి. We do not have any problem. మూడు రోజులు పొడిగించినా కూడా మాకు ఏమి అభ్యంతరం లేదు.

MR. DEPUTY SPEAKAR: We will revert back.

శ్రీ తోట నరసింహం: అధ్యక్షా, ఈ రోజు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి రుణాల మాఫీ అనే కార్యక్రమంలో భాగంగా మన రాష్ట్రానికి సంబంధించి దాదాపుగా రు. 13 వేల కోట్ల నుంచి 14 వేల కోట్ల రూపాయలు చిన్న, సన్న కారు రైతులకు సంబంధించిన రుణాలు మాఫీ అయ్యాయి. అందులో అధిక శాతం ప్రతిపక్ష నాయకులకే ఆ రుణాలు మాఫీ అయ్యాయి. ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలు ప్రతిఒకరికి అందాలనే కార్యక్రమంలో భాగంగానే ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా విద్యకు సంబంధించి ఈ రోజు బిసి లకు, ఈబిసి లకు సంబంధించినటువంటి నిరుపేద పిల్లలకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇచ్చేటటువంటి కార్యక్రమము కూడా రాష్ట్ర ప్రభుత్వం చేయడం జరుగుతుంది. అదే విధంగా గతంలో ట్రిబుల్ ఐటి చదవాలంటే బెంగుళూర్ గాని, మద్రాసు గాని, ఢిల్లీలో గాని చదివే పరిస్థితి వుండేది. ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలో వున్నటువంటి నిరుపేద పిల్లల కోసం ప్రభుత్వం ఒక చక్కటి అవకాశం

ఈ ట్రిబుల్ ఐటి ల ద్వారా కల్పించింది. ఈ రాష్ట్ర ప్రజల కోసం ఈ ప్రభుత్వం మొట్టమొదటిదిగా ట్రిబుల్ ఐటి విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. అదేవిధంగా ముఖ్యంగా 60 సంవత్సరాలు దాటినటువంటి మహిళ సోదరిమణుల కోసమని అభయహస్తం అనే పేరిట దాదాపుగా రు.200 నుంచి రు.500 వరకు నెల వారి ఫించన్లు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా ఈ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టింది. ముఖ్యంగా గత ఎన్నో సంవత్సరాల క్రితం నిరుపేదలకు భూ పంపిణీ కార్యక్రమాలను చేశారు. చాలామంది భూ పంపిణీ కార్యక్రమాలు చేయమని అంటారు. వారందరు ఎప్పుడు చేసింది ఏమి లేదు. ఈ రోజు ముఖ్యమంత్రి గారి కాంగ్రెస్ ప్రభుత్వం గత అయిదు సంవత్సరాలుగా 10 లక్షల పైన ఎకరాలు ఈ రోజు నిరుపేదల కోసం భూ పంపిణీ చేసినటువంటి కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా ప్రభ అనే కార్యక్రమము ద్వారా చేయడం జరిగింది. ఎన్నో సంవత్సరాల క్రితం భూములు వంచినటువంటి వాళ్లు వున్నారు. ఆ భూమి ఎక్కడ వున్నదో తెలియదు. దానిని ఏమి చేసుకున్నారో ఎవరికి తెలియదు. వారు ఆ భూమిలో ఏమైనా చేసుకోవాలంటే, ఆ భూములు కొండలలోను, రప్పలలోను వున్నటువంటి పరిస్థితి వుంది. ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఆ భూమి మీద కూడా
దృష్టిపెట్టడం జరిగింది. ఎన్నో సంవత్సరాల క్రితం ఆ భూములు ఇచ్చారు. ఆ బీడు బారినపడినటువంటి భూముల కోసం మా నియోజక వర్గంలో మెట్ట ప్రాంతాల్లో కొన్ని వేల ఎకరాలు ఎన్నో సంవత్సరాల క్రితం ఇచ్చారు. ఆ భూములు ఎక్కడ వున్నాయో నిరుపేదలైనటువంటి ఆ రైతుకు తెలియని పరిస్థితి. గత సంవత్సరం సిఎల్‌డిపి క్రింద ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు భూమి సమగ్ర అభివృద్ధి పథకం క్రింద రు.500 కోట్ల నిధులు కేటాయించి ఆ సిఎల్‌డిపి ద్వారా ఎవరికైతే భూములు ఇచ్చారో ఆ భూమి చదును చేసుకునేటటువంటి, బోర్లు వేసుకునేటటువంటి, కరెంటు వేసుకునేటటువంటి అవకాశం ఈ రోజు ప్రభుత్వం కల్పించి ఆ నిరుపేద రైతుకు ఆశ కలిపించడం జరిగింది. ఆ రకంగా ఇందిర ప్రభ కార్యక్రమము ద్వారా ఇటువంటి సిఎల్‌డిపి కార్యక్రమము కూడా చేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలో నిరుద్యోగులు చాలా మంది వున్నారు, వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతోనే రాజీవ్ ఉద్యోగశ్రీ అనే కార్యక్రమము ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నం ప్రభుత్వం చేయడం జరిగింది. అదేవిధంగా రాజీవ్ యువశక్తి అనే కార్యక్రమము ద్వారా బ్యాంకుల ద్వారా యువకులైనటువంటి చదువుకున్నటువంటి నిరుపేదలకు ఈ రోజు రాజీవ్ యువశక్తి అనే కార్యక్రమము ద్వారా ఇవ్వడం జరుగుతుంది. అనేక కార్యక్రమాలను ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటు వెళ్లుతున్నది. ముఖ్యంగా సోదరులు ఉద్యోగస్థులను ఏ రకంగా పట్టించుకోవడం లేదని మాట్లాడినారు. ఈ రోజు ప్రభుత్వ ఉద్యోగస్థులకు ఏమైన చేసిందంటే గత అయిదు సంవత్సరాలలో ముఖ్యమంత్రి డా.వై.ఎస్ రాజశేఖర రెడ్డి గారి కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని ఘంటాపథంగా చెప్పగలుగుతాము. ఉదాహరణకు గత సంవత్సరమే చూడవచ్చు. గత కొన్ని నెలల క్రిందట చూడవచ్చు. మామూలుగా పిఆర్‌సి పెడుతారు. ఆ పిఆర్‌సి పెట్టే ముందుగా ఉద్యోగస్థులకు ప్రభుత్వం మధ్యంతర భృతి ఇస్తారు. గతంలో మధ్యంతర భృతి ఏ రకంగా ఇచ్చే వారు? అందరికి తెలుసు, నేను ఎంఎల్‌ఏ కాకముందు ప్రభుత్వ ఉద్యోగిగా వున్నాను. అప్పుడు 4 శాతం లేదా 5 శాతం ఇచ్చే వారు. కాని, ఒకేసారి ఐఆర్ అన్నది 22 శాతం పైన ఇచ్చారంటే డా.వై.ఎస్ రాజశేఖర రెడ్డి గారి కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని గౌరవంగా చెప్పుకునేటటువంటి పరిస్థితి ఈ రోజు ఉద్యోగస్థులలో వుంది. ఉద్యోగస్థులలోనే కాదు రిటైర్డ్ అయిన ఉద్యోగస్థులకు కూడా ఈ రోజు ప్రభుత్వం అనేక రకాలైనటువంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. వారికి సంబంధించినటువంటి ఫించన్ బెనిఫిట్‌లో గాని ఉద్యోగస్థులకు సంబంధించినటువంటి అనేక రకాలైనటువంటి కార్యక్రమాలు ప్రభుత్వం చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఈ రోజు లక్ష కోట్లు ఏమి చేస్తారు, ఏమి చేస్తారని అంటున్నారు. పెట్టకపోతే ఏమనంటారు? 10 వేల కోట్లతోనో, 20 వేల కోట్లతోనో పెడతారు. అప్పుడు కూడా విమర్శిస్తారు. లక్ష కోట్లతో ఇన్ని కార్యక్రమాలు గతంలో ఎప్పుడైనా జరిగినాయా? ఏవరైనా చేశారా అని మనం

ఆలోచించుకోవాలి. ఈ రోజు డా.వై.ఎస్ రాజశేఖర రెడ్డి గారి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలు, పథకాలు, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చూసుకుంటే 10 పథకాల నుంచి 15 పైన పథకాలు వున్నాయి. గతంలో అందులోని ఒక కార్యక్రమము కూడా ఎప్పుడు ఎవరూ కూడా చేయలేదు. ఈ రోజు 10 పథకాల నుంచి 15 పైన పథకాలు చేస్తున్నారంటే, దానికి డబ్బులు, నిధులు కేటాయించాలి. దాని కోసమే ఈ రోజు ఒక లక్ష మూడు వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినటువంటి ప్రభుత్వం ఇది. ఆ రకంగా ఈ రోజు ప్రవేశపెట్టినటువంటి ఈ బడ్జెట్‌ను మనం హుందాగా స్వీకరించాలి. ఎందుచేతంటే మనందరము అభివృద్ధిని ఆకాంక్షించే వారము కాబట్టి మన ప్రాంతాలు అభివృద్ధి చెందాలి. మన గ్రామాలు అభివృద్ధి చెందాలని అనుకునే వాళ్లము కాబట్టి ఈ యొక్క బడ్జెట్‌కు మనందరము కూడా మద్దతు ప్రకటించాలి. ఏదో విమర్శలు చేస్తే బాగుంటుంది. అవన్నియూ కూడా నో నో అని వేస్తే బాగుంటుందని అనుకుంటే అది తప్పు అవుతుంది. ఇక్కడ చాలామంది అనుభవజ్ఞులు వున్నారు. మీకు వున్నటువంటి అనుభవాన్ని ఈ నో నో అనే కార్యక్రమము ద్వారా ప్రక్కన పెట్టే పరిస్థితి చేస్తున్నారు. ఆ రకంగా కాకుండా ప్రభుత్వం మంచి సంకల్పంతో, మంచి ఉద్దేశ్యంతో చేస్తున్నటువంటి ఈ కార్యక్రమాలను మనందరము కూడా ఆస్వాదించాలి. ఈ ప్రభుత్వానికి మీ అందరూ కూడా చేదోడు ఇవ్వాలని మిమ్మల్ని అందరిని కోరుకుంటున్నాను. మరీ ముఖ్యంగా ఆర్థిక శాఖ మంత్రి రోశయ్య గారు, ముఖ్యమంత్రి డా.వై.ఎస్ రాజశేఖర రెడ్డి గారు ఈ రోజు ఇంత చక్కటి బడ్జెట్ ప్రవేశపెట్టిన దాని మీద ప్రసంగించడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. చివరిగా కొన్ని మా ప్రాంతానికి సంబంధించినటువంటి సమస్యలు వున్నాయి. అందులో అతి ప్రధానమైనది ఏలేరు అనేది వుంది. దాదాపుగా 67 వేల ఎకరాలకు సంబంధించినటువంటి ప్రాజెక్టు అది. ఏలేరు ప్రాజెక్టు అంటే చాలా ప్రసిద్దిగాంచినది. 118 సంవత్సరాల క్రితం కంచె రామన్న పంతులు గారి డైరీలో వ్రాసిన విధంగా ఈ రోజు వరకు కూడా ఆ ఏలేరు ద్వారా రైతులకు నీళ్ల అందే పరిస్థితి లేదు. ఆ ఏలేరును ఆధునీకరించాల్సినటువంటి కార్యక్రమము వుంది. గత ప్రభుత్వంలో కూడా ఏలేరును ఆధునీకరిస్తాము. మేమందరము డబ్బులు ఇస్తామని చెప్పే వారు. అప్పుడు రు.38 కోట్లు ఏలేరును ఆధునీకరించడానికి నిధులు అవసరమని చెప్పడం జరిగింది. కాని, గతంలో దానిని ఏ రకంగా కూడా టేకప్ చేయని పరిస్థితి. కాంగ్రెస్ ప్రభుత్వంలో డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన వెంటనే మా నియోజక వర్గానికి రాజీవ్ పల్లెబాట అనే కార్యక్రమానికి వచ్చినప్పుడు అక్కడ వున్నటువంటి రైతు సోదరులందరు అడిగారు. మా ఏలేరును ఆధునీకరించాలని ముఖ్యమంత్రి డా.వై.ఎస్ రాజశేఖర రెడ్డి గారిని అడిగితే తప్పనిసరిగా నేను చేస్తానని మాట ఇచ్చారు, వాగ్దానం చేశారు. అన్న మాట ప్రకారం ఏలేరును ఆధునీకరించడానికి అంచనాలు తయారు చేయడం జరిగింది. దాదాపు రు.138 కోట్లు ఏలేరును ఆధునీకరించడానికి అంచనాలు తయారు చేశారు. వెంటనే గత సంవత్సరం ముఖ్యమంత్రి డా.వై.ఎస్ రాజశేఖర రెడ్డి గారు దాని కోసం నిధులు, జీఓ విడుదల చేయడం జరిగింది. దానికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమము కూడా ఎన్నికల ముందు చేయడం జరిగింది. ఆ రకంగా ఈ యొక్క ఏలేరును ఆధునీకరించే విషయంలో ప్రభుత్వం కూడా నిధులు విడుదల చేయడం జరిగింది. అలాగే మరి ముఖ్యముగా మా ప్రాంతానికి సంబంధించి మీ ద్వారా సంబంధింత మంత్రి గారికి, ఆర్థిక శాఖమంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను. మా నియోజక వర్గానికి గాని, పెద్దపూరం గాని, పత్తిపాడు గాని, తుని నియోజక వర్గంలో టోపియాక అనే రకం పంట మెట్ట ప్రాంతంలో ఎక్కువగా రైతులు వేసుంటారు. దానికి సంబంధించినటువంటి సీడ్ టెస్టింగ్ గాని, దానికి సంబంధించిన రిసెర్చ్ ట్రైనింగ్ సెంటర్ ఒకటి వుండేది. మా పెద్దాపురంలో వుండడం జరిగింది. కాని, ఇటీవలనే ఆ యొక్క ఇన్‌స్టిట్యూట్‌ను ప్రక్క జిల్లాకు మార్చుతారని తెలుస్తున్నది.

మ.12.10

కర్రపెండలానికి సంబంధించిన సీడ్ టెస్టింగ్‌కు రీసెర్చ్ స్టేషన్‌ను మా ప్రాంతంలోనే ఉంచాలని, వేలాది ఎకరాల వ్యవసాయం చేసుకునే రైతులకు ఆసరాగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. కర్రపెండలం పంటకు సంబంధించి, పంట నష్టం విషయంలో మా జిల్లాకు సంబంధించి డిడిఆర్‌సి మీటింగ్‌లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గారైన బొత్సా సత్యనారాయణ గారి దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకురావడం జరిగింది. ఇటీవల రైతులకు పంటనష్టం వాటిల్లే పరిస్థితి వచ్చింది. వర్షాలు లేని కారణంగా కర్రపెండలం పంటకు నష్టం వాటిల్లింది. ఎటువంటి నష్టపరిహారం రైతులకు అందలేదు. రైతులకు కర్రపెండలం పంట కారణంగా సంభవించిన నష్టాన్ని చెల్లించే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

మా ప్రాంతంలో రైతులు కొన్ని వందల ఎకరాల్లో పామాయిల్ పండిస్తున్నారు. ఇప్పటివరకూ కూడా పామాయిల్ పండించే రైతులకు ఎమ్.ఎస్.పి. లేకుండా పోయింది. పామాయిల్ తోటలను పండించే రైతులకు ఎమ్.ఎస్.పి రేటును రు.4000 నుండి రు.5000కు పెంచవలసిందిగా అడుగుతున్నారు. పామాయిల్ తోటల విషయంలో కూడా ప్రభుత్వం దృష్టి పెట్టవలసిందిగా కోరుతూ, 2009-2010 సంవత్సర బడ్జెట్ మీద ప్రసంగించే అవకాశం నాకు కల్పించినందుకు తమరికి, సభలో ప్రతి ఒక్కరికి కూడా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

©డా.ఎన్.జయ ప్రకాష్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, తొలుతగా 15వ సారి బడ్జెట్‌ను, 9వ పూర్తి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినటువంటి ఆర్థిక మంత్రిగారిని మనసారా అభినందిస్తున్నాను. వారు బడ్జెట్ ప్రసంగంలో చెప్పుకున్నట్లుగా, గత కొద్ది సంవత్సరాలుగా ఓవర్ డ్రాఫ్ట్ లేకుండా బడ్జెట్‌ను నిర్వహించడం, ఆర్థికంగా సమతుల్యాన్ని పాటించడం ముదావహం. అందుకు నేను వారిని అభినందిస్తున్నాను. ద్రవ్యలోటు ఇంటరెమ్ బడ్జెట్‌లో దాదాపు మూడు శాతం చూపెట్టారు. ఈ బడ్జెట్‌లో ద్రవ్యలోటు నాలుగు శాతానికి పెరిగింది. అయినా మారిన ఆర్థిక పరిస్థితులలో ప్రపంచం అంతా వచ్చిన ఆర్థిక మాంద్యంలో, దేశంలో వచ్చిన ఆర్థిక మాంద్యంలో ద్రవ్యలోటును మనం అర్థం చేసుకోవచ్చు. కాని, రాష్ట్ర ప్రగతి రేటు, ఆర్థిక మంత్రి గారు, వారి ప్రసంగంలో చెబుతూ ప్రపంచమంతా తగ్గిపోయింది కాబట్టి, మనకు కూడా తగ్గిందని చెప్పారు. కాని, ఒక్కసారి లోతుకు వెళ్లి పరిశీలించండి. ఆర్థిక ప్రగతి 10.60 శాతం నుండి 5.53శాతానికి తగ్గింది. అంటే మన రాష్ట్రంలో ఆర్థిక ప్రగతి 5.10 శాతం తగ్గింది. ఇదే సమయంలో దేశంలో 9 శాతం ఉన్న ఆర్థిక ప్రగతి 6.8 శాతానికి తగ్గింది. అంటే 2.2 శాతం తగ్గింది. ప్రపంచంలోను మన మరియు దేశంలో నెలకొని ఉన్న పరిస్థితుల వల్లనే గనుక, ఆర్థిక ప్రగతి తగ్గిన మాట వాస్తవమే అయితే, దేశం మొత్తంలో 2.2 శాతం తగ్గడం ఏమిటి? ఒక్క మన రాష్ట్రంలో 5.10 శాతం తగ్గడం ఏమిటి? ఖచ్చితంగా విధానాలలో, ఈ రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా వచ్చిన లోపాల ప్రభావం ఈ రోజు రాష్ట్ర భవిష్యత్ మీద చూపెడుతోంది. దానిని గుర్తించకపోతే, వంకలు వెతుకుతున్నట్లయితే, ఏదో ఒక కారణం చూపెట్టినట్లయితే, భవిష్యత్తును అంధకారం చేసిన వాళ్లమవుతాం. దయచేసి సహృదయంతో లోతుగా పరిశీలించండి.

ఆర్థిక నిర్వహణ వేరు, మనం పెట్టే ఖర్చుకు వచ్చే ఫలితాలు వేరు. వనరుల వినియోగం వేరు. వ్యవసాయ రంగాన్ని తీసుకుంటే, ఈ ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను వ్యవసాయ రంగానికి పెట్టిన మాట

© An asterisk before the name indicates confirmation by the Member

వాస్తవమే. కాని, ఎంత ఖర్చు పెడుతున్నా, ఫలితాలు ఏమి వస్తున్నాయి? కేంద్ర ప్రభుత్వం పుణ్యమా అని, గత సంవత్సరం 11,100 కోట్ల రూపాయలు రుణ మాఫీ రూపంలో ఖర్చు పెట్టడం జరిగింది. రుణాలు చెల్లించిన వారికి రు.5,000 చొప్పున ముఖ్యమంత్రి గారి నిర్ణయం మేరకు ఋణ మాఫీ చేయడం వల్ల 1800 కోట్లు భారం పడింది. అంటే రు.13,000 కోట్లు రుణాలు ప్రత్యక్షంగా రైతులకు డబ్బులు ఇచ్చారు. అలాగే వ్యవసాయ సబ్సిడీ క్రింద ఉచితంగా విద్యుత్ ఇచ్చారు. తర్వాత ఇతర ఇన్‌పుట్స్ ఇచ్చారు. వర్షాలు బాగా పడ్డాయి. దిగుబడి కూడా రికార్డ్ అన్నారు. కాని, వ్యవసాయ రంగంలో ప్రగతి 2.2 శాతం. అందులో అసలు వ్యవసాయం ప్రగతి 0.10 శాతం. అంటే అసలు వ్యవసాయంలో ఏ మాత్రం ప్రగతి సాధించలేదనే చెప్పాలి. కేవలం పశుపోషణలో 6 శాతం పైగా ప్రగతి వల్ల వ్యవసాయంలో 2 శాతం ప్రగతిని చూపెడుతున్నారు. అంటే పెట్టే ఖర్చుకు, వచ్చే ఫలితాలకు మధ్య ఏ మాత్రం సంబంధం లేకుండా పోయింది. ఈ అంశానికి ప్రభుత్వం వారి సమాధానం షార్ట్‌కట్. తెలుగులో అడ్డదారులు అంటే అన్‌పార్లమెంటరీ పదజాలం అవుతుందేమో కాని ఇంగ్లీష్‌లో షార్ట్‌కట్. సహకార వ్యవసాయం చేస్తే పరిష్కారం వచ్చేస్తుందని వారు అనుకుంటున్నారు. సమస్య ఒకటి. పరిష్కారం మరొకటి. " పృష్ఠ తాళనా దంత భంగః " అంటే మనకు పంటి నొప్పి వస్తే, వీపు మీద చాచి తంతే పంటి నొప్పి పోదు. పంటి నొప్పికి పంటి వైద్యమే చేయాలి. క్లిష్టమైన సమస్యలకు లోతైన పరిశీలన లేకుండా, పై పైన పూతలు పూస్తే లాభం లేదు.

కొన్ని రంగాలలో అపరిమితంగా వ్యయం పెరిగిపోతున్నది. అధికార పక్షం వారు రుణాల కన్నా ఆస్తులు ఎక్కువ అని చెప్పుకున్నారు. వారిని అభినందిస్తున్నాం. శైలజానాథ్ గారు ఆ అంశం గురించి మళ్ళీ, మళ్ళీ ప్రస్తావించారు. కాని, ఆస్తులు కేవలం తెల్ల ఏనుగులు అయినట్లయితే, వాటి వల్ల ఫలితం లేకపోతే, వాపును బలంగా భావించినట్లే అవుతుంది. ఇంటెరిమ్ బడ్జెట్‌లో 1,10,00,000 ఎకరాలు కొత్తగా సాగులోకి రావడం కోసం 1,51,000 కోట్ల రూపాయలను చూపెట్టారు. అదే 5 నెలలు అయ్యేసరికి 1,00,00,000 ఎకరాలకు (పది లక్షల ఎకరాలు తగ్గిపోయింది) . ఖర్చు 1,76,000 కోట్లు. అంటే 25,000 కోట్ల ఖర్చు పెరిగింది. మరి ఈ మంత్రం ఏమిటో జాగ్రత్తగా ఆలోచించుకోమనండి. 10,00,000 ఎకరాలు సాగులోకి వచ్చే భూమి తగ్గిపోగా, ఐదు నెలల్లో 25,000 కోట్ల రూపాయల ఖర్చు పెరిగిపోయింది.

జలయజ్ఞాన్ని నేను పూర్తిగా సమర్థించే వాడిని . నా జీవితం మొత్తంలో కూడా, నేను చేసిన పనుల్లో ముఖ్యమైనవి ఏమైనా ఉంటే, అది ప్రతి నీటి చుక్క కూడా సద్వినియోగం కావాలని పోరాడటమే. కాబట్టి జలయజ్ఞానికి నేను వ్యతిరేకం కాదు. కాని, పెట్టే ఖర్చు ఏమిటి? వచ్చే ఫలితం ఏమిటి? వ్యవసాయం రంగం వల్ల ఫలితాలు రాకుండా, ఖర్చు మాత్రమే పెట్టి ఫలితాలు లేకుండా ఉన్నట్లయితే ఈ రాష్ట్ర ప్రజల్ని రుణగ్రస్తులను చేయడమే మన లక్ష్యమయితే, అది సరయిన ఆర్థిక నిర్వహణ కాదు. కేవలం ఓవర్ డ్రాఫ్ట్ లేకుండా ఉన్నంత మాత్రాన సరైన యాజమాన్యం కాదు. వనరుల వినియోగాన్ని లోతుగా పరిశీలించక పోతే, తాత్కాలిక లబ్ది కోసం భవిష్యత్తును సమాధి చేసినట్లయితే, వచ్చే తరం మనల్ని క్షమించదు. అసంబద్ధమైన పథకాలతో, రాష్ట్ర భవిష్యత్తును అంధకారం చేస్తున్నారు. ఎత్తిపోతల పథకాల కోసం కనీసం 6,000 మెగా వాట్ల నుంచి 10,000 మెగా వాట్ల విద్యుత్ కావాలి. గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఆ విషయాన్ని ప్రస్తావించారు. ఎత్తిపోతల పథకాన్ని ఏ రకంగా నిర్వహిస్తాం? ఎంత ఖర్చు అవుతుంది? నీటిని పంప్ చేయడానికి, పెట్టిన పెట్టుబడులపై వడ్డీలు కట్టడానికి, పంపింగ్ మిషన్ల నిర్వహణ కోసం ఎకరానికి ప్రతి సంవత్సరం నిర్వహణ ఖర్చే రు. 40,000 నుంచి రు. 50,000 అయితే, రాష్ట్ర భవిష్యత్తు ఏ రకంగా బాగుంటుంది? వ్యవసాయం ఏ రకంగా గిట్టుబాటు అవుతుంది? వాపును బలుపుగా భావిస్తున్నామని అందుకే నేను మళ్ళీ చెపుతున్నాను. పదుల, వేల

కోట్ల రూపాయలు ఖర్చు పెడితే రాష్ట్రం బాగుపడుతుందని భ్రమను కల్పిస్తున్నాం. భ్రమలో మునుగుతున్నాం. పర్యవసానంగా రోశయ్య గారు చూపెట్టిన బడ్జెట్‌లోనే, గత సంవత్సరం 2,385 కోట్ల రూపాయల విద్యుత్ సబ్సిడీ ఉండగా, ఈ సంవత్సరం సబ్సిడీ 6,040 కోట్ల రూపాయల సబ్సిడీ చూపించవలసి వచ్చింది. విద్యుత్ వ్యవస్థ నిర్వహణ ఈ విధంగానే ఉన్నట్లయితే, ఈ రకంగానే విద్యుత్‌ను వృధా చేస్తున్నట్లయితే, ఈ రకంగానే ఉత్పత్తి అయ్యే విద్యుత్ కన్నా విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉన్నట్లయితే, ఐదు సంవత్సరాల తర్వాత ఈ రాష్ట్రానికి ప్రతి సంవత్సరం 15,000 కోట్ల రూపాయల విద్యుత్ సబ్సిడీ అవుతుంది. అధ్యక్షా, ఈ మాటను జాగ్రత్తగా రికార్డు చేయండి. 6,000 నుండి 10,000 మెగావాట్లు కనుక వ్యవసాయ రంగంలో కేవలం లిఫ్టింగ్ కోసం అదనంగా కేటాయించినట్లయితే, 15,000 కోట్ల ఖర్చుతో కూడా సబ్సిడీ ఆగదు. అంటే, ఈ శాసనసభా కాలంలో ఈ రాష్ట్ర భవిష్యత్తును సమాధి చేసిన వారమవుతాం. ఈ విషయాన్ని నేను నిండు మనసుతో చెబుతున్నాను. ద్వేషంతో కాదు. మాలిన్యంతో కాదు. లోతుకు వెళ్లండి. భవిష్యత్తును గురించి ఆలోచించండి. అసంబద్ధమయిన పథకాలు కట్టిపెట్టండి. విద్యుత్ రంగాన్ని బాగు చేయండి. విద్యుత్ పంపిణీ చేపట్టండి. గుజరాత్ రాష్ట్రంలో విద్యుత్ పంపిణీని బాగు చేయడం వల్ల, గ్రామాల్లో 24 గంటలూ విద్యుత్‌ను ఇస్తున్నారు. విద్యుత్ పంపిణీ కారణంగా, గ్రామాల నుండి పట్టణాలకు వలసలు 30 శాతం తగ్గిపోయాయి.

మ.12.20

మన రాష్ట్రంలో, ఒక్క గ్రామంలో కూడా ఈ రోజు 24 గంటల పాటు విద్యుత్ వచ్చే గ్రామాల్లేవు. అంటే మనం ఏమి చేస్తున్నాం అని అడుగుతున్నాను. ఇది ఇలా ఉండగా, హిందూజా పథకాన్ని చేపడుతున్నారు. cost plus basis పై అనుకొంటున్నాము. ప్రభుత్వం ఇంతవరకు వివరాలు చెప్పలేదు. పాత పద్ధతుల్లో, నష్టపోయే పద్ధతుల్లో, భవిష్యత్ ఇంధన వినియోగం కోసం రాష్ట్రంలో 'గ్యాస్ గ్రిడ్' ఇంతవరకు లేదు. దాని గురించి మాటలు సాగుతున్నాయి. గుజరాత్‌లో చూస్తే, రాష్ట్రమంతటా ఏడు పైప్‌లైన్స్ వేసి గ్రిడ్‌ని ఏర్పాటు చేసుకొన్నారు. మన రాష్ట్రంలో విశాఖ నుండి కొండపల్లి వరకు ఒకే ఒక్క పైప్ లైన్ వచ్చింది. మరొకటి వారు వేయబోతున్నారు. రాష్ట్రం నుండి బొంబాయి వరకు తీసుకు వెళ్లాలి కాబట్టి, ఆకాశంలో నుండి గాస్ తీసుకు వెళ్లలేరు కాబట్టి వారు వేస్తున్నారు. ఈ రాష్ట్ర అవసరాల కోసం పనికివచ్చే ఇంధన, విద్యుత్ రంగంలో ఏమాత్రం ముందుచూపు కానీ, నూతన అవగాహన గానీ మీకు లేదు. బడ్జెట్‌లో దానికి సబంధించిన కేటాయింపులు లేవు.

'విద్య' విషయానికి వస్తే, విద్య, ఆరోగ్యం విషయంలో ప్రభుత్వంది ఒక పంథా కనిపిస్తోంది. ఇంటెరిమ్ బడ్జెట్‌లో పాఠశాల విద్య కోసం రూ.9047 కోట్లు చూపించారు. ఈ బడ్జెట్‌లో రూ.8400 కోట్లకు తగ్గించారు. అదే సమయంలో రూ.2300 కోట్లు ఉన్న 'ఉన్నత విద్య' బడ్జెట్‌ని రూ.2700 కోట్లకు పెంచారు. అంటే ప్రాధాన్యం ఏమౌతుందో చూడండి. 89లక్షల మంది పిల్లలు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. ఒకప్రక్క స్కూల్స్‌లో మౌలిక వసతులు లేకపోయినా, ఎన్నో స్కూళ్లలో పాఠశాలల్లో గదులు లేకపోయినా మల, మూత్ర విసర్జనకు టాయిలెట్స్ లేకపోయినా, మంచినీళ్లు లేకపోయినా... వీటికి నిధుల కొరత ఉంది. పోని కొన్ని చోట్ల అవన్నీ ఉన్నాయని అనుకొన్నా... అవి లేకపోయినా కనీసం చదువు వస్తుందని అనుకొన్నా... చదువు మాత్రం లేకుండా పోతోంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల పిల్లలకోసం ఈ రాష్ట్ర ప్రజలు కట్టే పన్నుల నుండి తలసరి పదివేల రూపాయలను ఖర్చు చేస్తోంది. పాఠశాలల్లో ఫలితాలు ఎంత దారుణంగా ఉన్నాయో, మీకు, నాకు అందరికీ తెలుసు. పోనీ విద్య అందుతోందని అనుకొన్నా ప్రతిసారి ఏమి జరుగుతోంది? ప్రభుత్వం ఆత్మరక్షణలో పడితే వెంటనే తెలుగుదేశం ప్రభుత్వహయాంలో ఇంతకంటే అధ్వాన్నంగా చేశారు కదా అని చెపుతారు. ' మీకు

తెలుగుదేశం పార్టీ పరిపాలన బెంచ్ మార్కా ' అని గౌరవ ముఖ్యమంత్రి గార్ని అడుగుతున్నాను. నేడు ప్రజలు మీరు మంచి పాలన అందిస్తారని మీకు ఓటు వేసి గెలిపించారు. ఎంతసేపటికి అవతల వారి లోపాలను చూపించి, వారిని ఎకసెక్కాలు చేసి, దానితో మేము బాగా చేశామని అనుకొంటే ప్రమాదమని మనవి చేస్తున్నాను. ఒకసారి దేశంలోని, రాష్ట్రంలోని పరిస్థితి చూడండి. ప్రతి సంవత్సరం 16 లక్షల మంది పిల్లలు ఈ రాష్ట్రంలో పుడుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సర కాలంలో పుట్టే పిల్లలు 16 లక్షల మంది. వారిలో 90వేల మంది ఏడాది తిరగక ముందే చనిపోతున్నారు. 40శాతం మంది...ఈ 16 లక్షల మందిలో లేక మిగిలిన 15 లక్షల మందిలో, ఆరు లక్షల మంది పైచిలుకు కేవలం పౌష్టికాహారం లేక, వారిలో ఎదుగుదల ఆగిపోతోంది ఈ రాష్ట్రంలో అని మనవి చేస్తున్నాను. 60శాతం మంది స్కూల్స్‌కి వెళ్లినా, నూటికి 96 మంది స్కూల్స్‌కి వెళుతున్నట్లు చూపించినా, 40 శాతం మంది చదవను కూడా చదవలేరు. ఎటువంటి సమాజాన్ని మనం ఊహిస్తున్నాము? అవతల పార్టీ వారిని తిట్టి, వారికంటే బాగా చేస్తున్నామని చెప్పుకోడానికా? ఈ సమాజాన్ని మొత్తం మార్చడానికా? ఎంత కాలం మరుగున పడి, ఎంత కాలం ఉన్న చోటే ఉంటామని అడుగుతున్నాను.

విద్యని ఏమి చేస్తున్నాము? కార్పోరేట్ కళాశాలలకు పిల్లల్ని పంపి ఫీజురీఇంబర్స్ చేసినట్లైతే విద్య విషయంలో అంతా బాగా జరిగిందని అనుకొంటున్నాము. కాన్సెప్ట్ స్కూల్ పెడితే అంతా బాగా జరిగిందని అనుకొంటున్నాము. మళ్లీ షార్ట్‌కట్. మళ్లీ అడ్డదార్లు. జాతి ప్రగతి కోసం దీర్ఘకాలం పథకాలు వేసే ఓపిక లేక ... నైపుణ్యం ఉందో లేదో నాకు తెలియదు.... సంకల్పం లేక అడ్డదారులతో మనం ఏదో రకంగా అభివృద్ధిగా చూపిస్తున్నాము. మళ్లీ వాపుని బలుపుగా అనుకొంటున్నాము.

ఆరోగ్యం విషయానికి వస్తే, ఆరోగ్య శ్రీ విషయం మళ్లీ మళ్లీ మళ్లీ ప్రస్తావనకు వచ్చింది. 60వ నేషనల్ శ్యాంపుల్ సర్వే కి చెందిన గణాంకాల గురించి చెపుతాను. ఈ రాష్ట్రంలో ప్రతి రోజు ఒకలక్ష పదివేల మంది జబ్బు చేసి డాక్టర్ దగ్గరకు వెళ్లే శక్తి లేక ఇంట్లోనే మౌనంగా కన్నీళ్లు కారుస్తూ పడుకొంటున్నారు. మీరు 1100 మందికి ఆపరేషన్స్ చేయిస్తున్నారు. సోదరా, మిగతా ఒకలక్షా9వేల మంది సంగతి ఏమిటని అడుగుతున్నాను. ఆరోగ్యం అందక బాధపడుతున్న వారి గురించే చెపుతున్నాను. అనారోగ్యంగా ఉన్న వారు ఏదో రకంగా ప్రైవేటు, ప్రభుత్వ డబ్బుతో ఆసుపత్రులకు వెళుతున్నా, మిగతా వారు ఉన్నారు. ఆసుపత్రికి వెళ్లే శక్తి లేక ఇంట్లో పడుకుంటున్న వారు రోజుకి లక్షా పదివేల మంది ఉన్నారని తెలియజేస్తున్నాను. 11వందల మందికి ఆపరేషన్స్ చేస్తే, రోజుకు మూడున్నర కోట్ల రూపాయలు ఖర్చౌతుంది. ఇంటీరియం బడ్జెట్‌లో రూ.625 కోట్లు చూపించి ఈనాడు ఆరోగ్య శ్రీ పథకానికి రూ.925 కోట్లు చూపించారు. రోశయ్య గారి లెక్కల ప్రకారమే ఈఏడాది రూ.1260 కోట్లు ఔతుంది. వచ్చే ఐదు, ఆరు సంవత్సరాల కాలంలో ఆరోగ్య శ్రీ ఖర్చు ఇలానే వెళితే ప్రజలకు ఆరోగ్యం అందకుండా మీకు కనీసం ఐదువేల కోట్లు సంవత్సరానికి ఖర్చౌతుంది. అంటే మీకు ఖర్చు ఎక్కువ ఫలితం తక్కువ అని తెలియజేస్తున్నాను.

మద్యం విషయాన్ని సోదరుడు కిషన్‌రెడ్డి గారు చాలా స్పష్టంగా చెప్పారు. వారి అభిప్రాయాన్ని కొంత సవరిస్తాను. బడ్జెట్‌లో కనిపించే అంకెలు కేవలం పై పైనే కనిపించేవి. కొంచెం లోతుగా పరిశీలిస్తే, గత సంవత్సరం కేవలం మద్యం త్రాగుడు పై ప్రభుత్వానికి అన్ని రూపాల్లో వచ్చిన ఆదాయం రూ.10,500 కోట్లు. గౌరవ సభ్యుడు కిషన్‌రెడ్డి గారు, ఇతర పెద్దలు మాట్లాడుతూ, రూ.4800 కోట్లు అని చూపించారు. వాస్తవానికి ఎక్సైజ్ క్రింద రూ.5700 కోట్లు వచ్చింది. దానిపై అమ్మకం పన్ను ఇతరమైనవి లెక్క వేస్తే రూ.10500 కోట్లు. అంటే,

రూ.15వేల కోట్ల నుండి 16వేల కోట్ల రూపాయల వరకు రాష్ట్రంలో పేద ప్రజలు త్రాగారు. ఇల్లిసిట్ లిక్కర్ కాకుండా, కల్తీ కల్లు కాకుండా. ఈ ఏడాది ఎక్సైజ్ ఆదాయం రూ.6200 కోట్లు గా చూపిస్తున్నారు. అంటే ఆదాయం అంతా కలిపితే 12వేల కోట్లకు వెళుతుంది. అంతా కలిపితే 18వేల కోట్లు త్రాగుతారు. 70 నుండి 80 లక్షల కుటుంబాలు నాశనమౌతాయి. అంటే బెల్ట్ షాప్స్‌ని, త్రాగించడాన్ని ఒక ఉద్యమ రూపంలో రాష్ట్ర మంతా తీసుకువెళ్లడానికి ఈ బడెట్ కంకణం కట్టుకొన్నట్లు కనిపిస్తోంది. ఇవన్నీ బాగానే ఉన్నాయి ? ఏమి చేయాలి. నేను ఎక్కడా అనుచితమైన అన్యాయమైన విమర్శలు చేయలేదు. నేను చెప్పే లెక్కలు తప్పు కాదు. నేషనల్‌శ్యాంపుల్ సర్వే,60వ సర్వేలో ఈ వివరాలు ఉన్నాయి. కేవలం వనరులను ఖర్చు చేయడమే ఫలితం అనుకొంటే చాలా పొరపాటు.. వాపుని బలుపని అనుకొంటే పొరపాటు. మొట్టమొదట చూడాల్సింది, ఫలితాల ఖర్చు ఏమిటి? వాటి ఫలితం ఏమిటి? ఈ ఎత్తిపోతల పథకాలు రాష్ట్రంలో రైతులకు పనికి వస్తాయా? ప్రత్యామ్నాయంగా అంత కంటే నీటి వనరులు ఇచ్చి ఎక్కువ మంది రైతులకు న్యాయం చేసి, ఖర్చు తగ్గించే పథకాలు ఉన్నాయా అన్న పరిశీలన చేయాలి. అది జరగడం లేదు. విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్‌మెంట్ కావాలి. మేము ఎంత ఖర్చు చేస్తామన్నా అప్పు పాపం పెరిగినట్లు పెరుగుతోంది. ఈ రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీస్తుంది. కాబట్టి మొట్ట మొదట చర్యగా మీరు వృధాని అరికట్టాలి. రెండవది, మన పథకాల్లో ప్రాధామ్యాలు ఉండాలి. ఏ విధంగా అయినా డబ్బు ఖర్చు చేస్తే చాలదు. ఆరోగ్యశ్రీ వివరాలు చెప్పాను. పాఠశాల విద్య ఏమౌతుందో మనకు తెలుసు. పాఠశాలల్లో ఏమౌతోందో మనందరికి తెలుసు. ఈ పాఠశాల విద్యను బాగుచేయడానికి తల సరి పదివేలు ఖర్చు చేస్తుంటే ఫలితాలు రావడానికి, వనరులు లేని చోట అదనంగా వనరులు కేటాయించడానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వండి. మనం పెట్టే ఖర్చుకి మంచి ఫలితాలు వచ్చే ఏర్పాట్లు చేయండి. అధికారాన్ని వికేంద్రీకరించండి. వనరులను ఏ గ్రామానికి ఆ గ్రామం ఏ వార్డుకి ఆ వార్డు ఇచ్చేయండి. తలసరి వెయ్యి రూపాయలను ఇవ్వండి.

మ. 12.30

రూ. 1 లక్షా 3 వేల కోట్లు మీ బడ్జెటు వుంటే నేను దానిలో కోరుతున్నది రూ. 8 వేల కోట్లు మాత్రమే. అదనంగా కాదు. మీరు చేసే పనులు వారికి అప్పగించండి. ఆ డబ్బు వారికి యివ్వండి. ఈవేళ పెద్దలు చెప్పారు. రాజీవ్ గాంధీని గానీ, రాహుల్ గాంధీని గానీ వుటంకిస్తూ. మీరు సరిగ్గా చేస్తే ఈ డబ్బు మూడు రెట్లు ఫలితాలను యిస్తుంది. ఎందుకంటేఈ డబ్బు వృ థాగా పోతోంది.

ఇందాకే ఆరోగ్యశ్రీ గురించి మాట్లాడుకున్నాం. గత బడ్జెటుకు సంబంధించి మాట్లాడుకు న్నాం . పాల్ క్రుగ్‌మన్‌ని ఇంటెరిం బడ్జెటులో ఉదహరించారు. అదే క్రుగ్‌మన్ చెప్పారు. మనకు కావలసింది యూనివర్శల్ కేర్, క్వాలిటీ, కాస్ట్ కంట్రోల్. ఎంత ఖర్చయినా పెడతాము. యూనివర్శల్ కవరేజ్ అఖ్ఖర్లేదు అనుకుంటే, క్వాలిటీ ఎలా వున్నా ఫర్వాలేదు అనుకుంటే యిప్పుడు చెప్పింది అద్భుతం అవుతుంది. అది కాదు అనుకుంటే మీరు ఎవర్నీ ఉదహరిస్తు న్నారో, వారు ఏం చెబుతున్నారో ఒకసారి లోతుగా తెలుసుకోండి.

పర్క్యాపిటా గ్రాంట్లు యివ్వండి, అధికారాన్ని ప్రజల చేతికి యివ్వండి. అన్నింటినీ మించి అవినీతిని అంతం చేయడం కోసం కంకణం కట్టుకోండి. అవినీతిని గురించి మళ్లీ మళ్లీ ప్రస్తావన వస్తోంది. దానిని అంతం చేయడం కోసం అందరూ తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. సంకల్పానికి సంతోషం . మాటలతో గాకుండా చేతలతో అంతం చేయండి. ఖచ్చితంగా ఈ దేశం, రాష్ట్రం కొంత ఆర్థికంగా మాంద్యంలో వున్న మాట వాస్తవం . దానికి ప్రజలు కొంత మూల్యాన్ని చెల్లించాలి. ప్రతిదానికీ అన్యాయంగా విమర్శించడం ధర్మం కాదు. కాని అదే సమయంలో ఆర్థిక నిర్వహణలో, వనరుల వినియోగంలో దూరదృష్టి , విచక్షణ, సంకల్పబలం, మన బిడ్డల భవిష్యత్తు పట్ల మమకారం లేకపోయినట్లైతే, ఊరికే వీళ్లను వాళ్లు, వాళ్లను వీళ్లు ఆడిపోసుకోవడం తప్ప బిడ్డల భవిష్యత్తు బాగు పడదు.

సంస్కృతంలో ఒక శ్లోకం వున్నది. ' సంకల్ప పరిమితం దృశ్యం ' ఎలాంటి సమాజాన్ని ఊహిస్తున్నాం . 62 ఏళ్లుగా కొనసాగిన సమాజమే మళ్లీ కొనసాగాలా? ఇప్పటికీ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటికంటే ఎక్కువ పేదలున్నా, ఎక్కువ మంది అనారోగ్యంతో మగ్గుతున్నా, ఎక్కువ మంది నిరక్షరాస్యులున్నా దీనినే యింకా కొనసాగిస్తూ , యిది బాగుందని తృప్తిపడాలా? గౌరవ మంత్రి గారు ఒకరు ఒకసారి నాపైన చాలా కోపం తెచ్చుకున్నారు. 'ఏమండీ మీరు వస్తే అంతా బాగుపడుతుంది అనుకుంటున్నారా ' అని. మీరూ – నేనూ అని కాదు. ఖచ్చితంగా మనం చాలా రంగాలలో విఫలంచెందాం . చేసిన తప్పులనే మళ్లీ మళ్లీ చేస్తూ వుండి, తప్పు దారినే మళ్లీ మళ్లీ నడుస్తూ వుండి, మరింత వేగంగా నడిచాం, దానికి ఎక్కువగా వనరులు పెట్టాం, దానికి ఇంధనాన్ని బాగా పెట్టాం అనుకుంటే మరింతగా ఊబిలో కూరుకుపోతాం తప్ప పరిష్కారంలోకిరాము. ' సంకల్ప పరిమితం దృశ్యం ' ఎలాంటి సంకల్పం మనకు వున్నది? ఎలాంటి సమాజాన్ని మనం ఊహిస్తున్నాము? దానికి ఈ బడ్జెటు ప్రభుత్వ విధానాలు ప్రతీకలు కావాలి. ఇప్పటికైనా సరే మించిపోయింది లేదు. అందరం కలిసి విధానాలలోనూ, ఆర్థిక విధానాలలోనూ,బడ్జెటు కేటాయింపులో ఆ మార్పులను తీసుకువచ్చి, రాష్ట్ర భవిష్యత్తుకు , మన బిడ్డల భవిష్యత్తుకూ సోపానాలు వేస్తారని ఆశిస్తూ , ఈ అవకాశం యిచ్చినందుకు నమస్కారాలు తెలియజేస్తూ , సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. చిరంజీవి (తిరుపతి): థాంక్యూ అధ్యక్షా! మొట్టమొదటిగా నాకు ముఖ్యమంత్రి గారు కేటాయించిన సమయం ఎంతో చెబితే అది నేను ఆదాయం అనుకుని దానికి అనుగుణంగా ఏది మాట్లాడాలి ఏది ప్రాధాన్యత అన్నది చూసుకుంటాను. ఈ బడ్జెటు తర్వాత నాకు అది అల వాటు అయింది. అందుకని సమయం ఎంతో చెబితే నేను అడ్జెస్టు చేసుకుంటాను నా బడ్జెట్ ప్రసంగాన్ని.

MR.DEPUTY SPEAKER: 20 minutes is the time allotted.

©శ్రీ కె. చిరంజీవి : ఓకె. 25 నిమిషాలు. ఇది మెయిన్ ఎజెండా ప్రజల సమయాన్ని వృధా చేయకూడదు. ఎందుకంటే మనం ఏం చెప్పినా సరే అందరూ చెప్పింది అవుతుంది. అది పదే పదే నొక్కివక్కాణించినట్లు అవుతుంది. అయినా గాని చెప్పడం నా బాధ్యత. చెబుతాము. అయితే, ఈ చెప్పేటప్పుడు మాత్రం ప్రతి పక్షంలో వున్నాము, పాలక పక్షంలో ఏంచేసినా సరే, ఎదురు తిరిగి దబాయించగలిగి చెప్పగలిగితేనే వాయిస్ పెంచితేనే మనం మన మనుగడ వుంటుంది. చెప్పాలి అన్న ధోరణిలో చెప్పడం లేదు.

ఖచ్చితంగా సత్యాలు నాకు వున్నటువంటి ఈ చిన్న ఎక్స్‌పీరియన్సులో నాకు తారసపడిన సత్యాన్ని , వాస్తవాలను నేను ఒక సామాన్యుడిగా సామాన్యుడి భాషలో, సామాన్యుడి ఘోష విని పించడానికి ప్రయత్నం చేస్తాను.

ముందుగా 15 సార్లు బడ్జెటును ప్రవేశపెట్టి ఒక రేర్‌ఫీట్ చేసినటువంటి, రికార్డును స్థాపించినటువంటి రోశయ్య గారు పెద్దలు, అపారమైన అనుభవజ్ఞులు వారికి మనస్ఫూర్తిగా నేను నా హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

రోశయ్య గారు మాట్లాడేప్పుడు ఆయనకు వున్నటువంటి వాగ్ధాటి, వాక్ చతురత, వాక్ స్పష్టత ఘంటా పథంగా చెప్పడంలో ఎక్కడో కొంచెం కాన్ఫిడెన్స్ లెవెల్ లేదని అందరూ చెప్పడం జరిగింది. అందరితోబాటు నేను కూడా గమనించాను. ఆ గమనించడం వెనకాల ఓహో అంటే ఈ బడ్జెటులో ఎక్కడో ఏదో లోపం – లొసుగులు వున్నాయని, జాగ్రత్తగా దానిని పరీక్షించాల్సి వుందని వారి మాటల ద్వారా నాకు అర్థమైంది. దాని ద్వారా నేను గ్రహించిందేమంటే, రాష్ట్ర బడ్జెటు అంటే , దానిని గురించి చెప్పాల్సి వస్తే అది ఒక ఫ్యామిలీ బడ్జెటుతో దానిని మనం పోల్చుకోవచ్చు.

కన్నతండ్రి ఆ ఇంటి యజమాని వున్నాడంటే నెలసరి ఆదాయం ఎంత వస్తుంది? ఆ ఆదాయాన్ని ఎట్లా డిస్ట్రిబ్యూట్ చేయాలి? ఆదాయం తగ్గినప్పుడు దానిని ఎలా ఎడ్జెస్టు చేసుకోవాలి? దానికి గల ప్రాధాన్యతలు ఏమిటి? అత్యవసరాలేమిటి? బిడ్డల గురించి చూసుకోవాలి. బిడ్డలు సఫరవకూడదు. భార్య కూడా ఏమిటిదని డిప్రెషన్‌కు లోనవకూడదు. ఆ విధమైన జీవితం వారికి అందించాలి. అదే విధంగా అదే సమయంలో అత్యవసరాలు వస్తే కనుక దానికి మనం ఏ విధంగా భరోసాగా వుండాలి? అనే అన్ని విషయాలనూ ఆలోచించి ఎడ్జెస్టు చేసుకుంటాడో , అదే విధంగా రాష్ట్ర బడ్జెటును కూడా ఆ తండ్రి పాత్రను పోషించే ప్రభుత్వం కూడా అదే విధంగా ఆలోచించుకోవాలి.

© An Asterisk before the name Indicates confirmation by the member

ఇక్కడ ఈ బడ్జెటు వాస్తవాలకు అద్దం పట్టేలా వుందా? లేక వాస్తవాలకు దూరంగా వుందా అన్న విషయాలను ఆలోచిస్తే ఖచ్చితంగా యిది అవాస్తవికంగా వుంది. గత బడ్జెటు గురించి చెబుతున్నాను. అది రూ. 1 లక్షా 6 వేల కోట్లు. లాస్ట్ ఇయర్ గురించి చెబుతున్నాను. ఓటాన్ అకౌంట్ బడ్జెటు ఆ విధంగా అనుకుని మనం చేశాము. అది అప్పుడు దాదాపుగా, రూ. 90 వేల 800 కోట్లు చిల్లరగా కుదించబడింది. అంటే రూ. 15 వేల కోట్లు కుదించబడింది.

అధ్యక్షా, నేను లెక్కలు మాట్లాడ కూడదు. సామాన్య జనం భాషలో మాట్లాడాలి అనుకున్నాను కాబట్టి నేను యిప్పుడు మాట్లాడుతున్నాను. కాబట్టి మనం అన్ని వేల కోట్లకు కాంప్రమైజ్ కావలసి వచ్చింది. తర్వాత ఈ సారి అంతకంటే వృద్ధి రేటు తగ్గింది అన్నారు. 5.3 పర్సెంట్ వుంది అన్నారు. ఆ విధంగా ఆదాయం పర్సెంటేజ్ తగ్గుతున్నప్పుడు మనం అసలు న్యాయంగా , సముచితంగా ఆ 90 వేల కోట్లుఆదరిదాపులలో మనం బడ్జెటును రూపొందించి వుంటే, సత్యానికి చాలా దగ్గరగా వెళ్లామని అనిపిస్తుంది. కాని, అలాకాకుండా ఏదైనా సరే రూ. లక్ష కోట్లకు తగ్గ కూడదు అనే వుద్దేశ్యంతో వున్నామంటే, ఒక విధంగా అది భేషజానికి వెళ్లినట్లుగా అనిపిస్తున్నది ఈ విధంగా రూ. 1 లక్షా 3 వేలు బడ్జెటు ఈ రోజు ప్రతిపాదించడం అన్నది.

అధ్యక్షా, ఈ రోజు మనం ఈ త్రైమాసిక బడ్జెటు గురించి కంపేర్ చేసుకుంటే లాస్ట్ ఇయర్‌కి ఈ ఇయర్‌కి 20 శాతం తగ్గినట్లుగా మనకు కనపడుతున్నది. కాని కాదు 11శాతం ఆదాయం పెరుగుతుంది అన్నారు. అది ఏ విధంగా అవుతుందో, ఏ ధైర్యంతో అంటున్నారో మాకు పాలుపోవడం లేదు.

మ.12.40

ఆదాయం లేనప్పుడు దేనిమీద పన్నులు వేస్తారు? అయిదేళ్లలో 50,000 కోట్లు అప్పులు చేశారు. వారు తొమ్మిదేళ్లలో 42,000 కోట్లు అప్పుచేశారు. రు.1 లక్షా 10 వేల కోట్లకు అప్పు పెరిగింది. అప్పుచేసి పప్పుకూడులాగా ఈరోజు మన రాష్ట్ర బడ్జెట్ పెంచుకోవటం ఎంతవరకు ఆరోగ్యకరం? అఫ్‌కోర్స్ఈరోజు పప్పుధరలు కూడా అందుబాటులో లేవనుకోండి. పప్పు కూడు పెట్టాలన్నా ఖరీదవుతుంది. మనం ఎంతవరకు వాస్తవానికి దగ్గరగా బడ్జెట్ రూపకల్పన చేసుకుంటున్నాము? ఆర్థికశాస్త్ర నిపుణులైన మన దేశ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్‌గారు ఆర్థికమాంద్యాన్ని దృష్టిలో ఉంచుకుని మన దేశ బడ్జెట్‌ను లక్ష కోట్లకు తగ్గించుకునేవిధంగా ప్లాన్‌చేసుకున్నారు. దానిని పరిగణనలోకి తీసుకుని ఆ రకంగా చేసి ఉంటే వాస్తవానికి దగ్గరగా ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని ఎడ్జెస్ట్ చేసుకుని ట్రై చేశారని అనుకోవచ్చు. ఇది కేవలం మసిపూసి మారేడుకాయ చేసినట్లే అని చెప్పటానికి ఏమాత్రం వెనుకాడవలసిన అవసరం లేదు. పన్నులు వేయమని అంటున్నారు. పైనుండి గ్రాంట్స్ రూపంలో వస్తాయా అంటే కేంద్రప్రభుత్వమే వారి

బడ్జెట్‌ను లక్ష కోట్ల రూపాయలకు తగ్గించుకుంది. మరి ఇప్పుడు ఏమి చేస్తారు? ఋణాంధ్రప్రదేశ్ చేయటం కోసం మనం ముందుకు వెళుతున్నట్లు అనిపిస్తోంది.

నిత్యావసర వస్తువుల ధరల విషయం ఒక్కసారి పరిశీలిస్తే కేవలం కందిపప్పు ధర మాత్రమే పెరిగిందా అంటే కాదనే చెప్పాలి. ఈ అయిదేళ్లలో నిత్యావసర వస్తువుల ధరలు కనీసం 200% పెరిగాయి. సంవత్సరం వ్యవధిలో రైస్ ధర 100% పెరిగిన మాట వాస్తవం. అందరూ సన్నబియ్యం తినబట్టే ఈ సమస్య వచ్చిందని అంటున్నారు. అందరూ సన్నబియ్యం తింటే మరి రూ.2 కిలోబియ్యం ఏమవుతున్నది? అంటే ప్రజలందరూ తిండిబోతులుగా మారిపోయారా? ఈనాడు బియ్యం, కాయగూరల ధరలు ఇలా పెరిగిపోతున్నాయంటే అది ఖచ్చితంగా ప్రజా పంపిణి వ్యవస్థ, నిఘావ్యవస్థలు బ్లాక్‌మార్కెటర్స్‌ను కంట్రోల్ చేసేవిధంగా పనిచేయటంలేదు. అవి పటిష్టంగా లేవు. ఎక్కడో మన అలసత్వం, నిర్లక్ష్యం అనేవి ఈ ధరలు పెరగటానికి ఒక కారణం. ఈనాడు ఏమి పెట్టి తన బిడ్డలను పోషించాలని ఒక మధ్య తరగతి మహిళ సతమతమవుతున్నది. ఇది ఊహించనిది, జరగనిది అని ఎందుకు అనుకుంటున్నారు? అందుకోసం కనీసం వంద కోట్లతో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ నిధిని ఏర్పాటుచేసే ప్రయత్నంచేస్తే బాగుండేది. ఇందుకోసం వెయ్యి కోట్లు కేటాయిస్తే అద్భుతం. కనీసం వంద కోట్లు చేసేట్లు కూడా లేదు.

సంక్షేమంగురించి మొన్న కూడా ప్రస్తావించటం జరిగింది. తిరుపతి నియోజకవర్గంలోని కొన్ని హాస్టల్స్‌లోకి నేను వెళ్లినప్పుడు అక్కడ చాలా పాథటిక్ కండిషన్స్‌లో విద్యార్థులు ఉన్నారు. 80% బి.సి., ఎస్.సి., ఎస్.టి., మైనారిటీ పాపులేషన్ ఉన్న ఈ రాష్ట్రంలో వారి సంక్షేమానికి కేటాయించినది చాలా తక్కువే. గత సంవత్సరం రూ.2,238 కోట్లు కేటాయించగా ఈ సంవత్సరం రూ.1,550 కోట్లకు కుదించారు. వారి పట్ల ఎందుకు ఈ వివక్ష? హాస్టల్స్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నది. వారికి రోజుకు రూ.17 ఇచ్చి మూడుపూట్ల భోజనం పెట్టమంటున్నారు. ఈ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు చూస్తే వారు ఏమి తింటారు? వారి పట్ల ఈ నిర్లక్ష్యం ఎందుకు? వారు కప్పుకోవటానికి దుప్పట్లు కూడా లేవు. మరుగుదొడ్లు ఎంత అధ్వాన్నంగా ఉన్నాయో ఒక్కసారి ఆలోచించాలి. ఒక హాస్టల్‌లో 180, 200 మంది ఉంటే వారికి కేవలం 5, 6 మరుగుదొడ్లు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితులు నెలకొని ఉంటే వారెలా బ్రతకాలి?

ఆరోగ్య శ్రీ అంటున్నారు. దీనికి నిధులు ఎక్కడనుండి వస్తాయంటే ఆరోగ్యం పోగొట్టే మద్యంనుండి వస్తాయని అంటున్నారు. మాట్లాడుతుంటే ఇందాక ఎవరో వెనుకనుండి అందించారు. ఈనాడు మద్యం ఏరులైపారుతోంది. విలేజెస్‌లో చూస్తే ఎంతోమంది చిన్న వయసువారు ఈ మద్యానికి బానిసలవ్వటంవలన చిన్న వయసులోనే మహిళలు భర్తల్ని పోగొట్టుకుంటున్నారు. యువత త్రాగుడుకు బానిసలవుతున్నారు. అటువంటి పరిస్థితులు నెలకొన్నాయంటే, వారి ప్రాణాలు పోతున్నాయంటే చూస్తూ ఊరుకోవటం ఎంతవరకు న్యాయం?

బెల్ట్ షాపులు తీసివేయాలని అంటున్నారు. అవి తీసేయటానికి ఏమైనా ప్రయత్నాలు జరిగాయా అంటే అటువంటి ప్రయత్నాలేవీ జరగలేదు. మన్యం ప్రాంతానికి వెళితే వారి ఆరోగ్య పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందంటే చెప్పనలవి కాదు. ఏదైనా ఆరోగ్యశ్రీ ఉందంటున్నారు. ఆరోగ్యశ్రీ సర్వరోగ నివారిణిలాగా తయారైనది. ఆరోగ్యశ్రీ గురించి ఏమైనా మాట్లాడితే ఆరోగ్యశ్రీని తీసివేయమంటారా ఏమిటి అని అడుగుతున్నారు. మేము ఆరోగ్యశ్రీకి వ్యతిరేకం కాదు. దానిలో ఉన్న లోపాలను తొలగించమంటున్నాము. దీనివల్ల దాదాపు 90% కార్పొరేట్ హాస్పటల్స్ బాగుపడుతున్నాయి. 10% గవర్నమెంట్ హాస్పటల్స్‌కు మాత్రమే దీనివల్ల ప్రయోజనం చేకూరుతోంది. ప్రతిచోట గవర్నమెంట్ హాస్పటల్స్ చాలా నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. గవర్నమెంట్ హాస్పటల్స్‌లో పారాసిటమోల్ టాబ్లెట్స్ తప్ప మరొకటి దొరకటంలేదు. పి.హెచ్.సి.లు, హెల్త్ సెంటర్స్ ఉంటే డాక్టర్స్ ఉండరు. డాక్టర్స్ ఉంటే నర్సులు ఉండరు. వారు ఉంటే మందులు ఉండవనే చందంగా తయారయ్యాయి. నేను గిరిజన ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఆంత్రాక్స్ వ్యాధి వచ్చినవారిని చూశాను. అది ఎంత ప్రమాదకర వ్యాధో వారికి తెలియదు. ఎడ్యుకేట్ చేసేవారు, వైద్యం చేసేవారు అక్కడ లేరు. ఎండలకు ఏవో బొబ్బలు వచ్చాయి, అవే పోతాయని వారు అంటున్నారు. వారిని చూస్తే చాలా జాలికలిగింది. ఆరోగ్యం ఎంత కుదించుకుపోయిందో వారిని చూస్తే తెలుస్తుంది.

విద్యారంగానికి వస్తే యువతకు, మహిళలకు ఈ బడ్జెట్‌లో ఏమి చేశారంటే, నిజం చెప్పాలంటే వారికి ఏమీ చేయలేదు. వారికి బాసటగా ఉంటామన్న భరోసా ఏమాత్రం లేదు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న దాఖలాలే లేవు. ఆర్థికమాంద్యం ప్రభావంతో లఘు పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు మూసివేసే పరిస్థితి ఉంది. ఐ.టి. రంగంలో వేలాదిమంది నిరుద్యోగులై ఉన్నారు. వీరికి ఉపాధి అవకాశాలు కల్పించే పరిస్థితి లేదు. మహిళా సాధికారత కోసం పావలా వడ్డీ అంటున్నారు. పావలా వడ్డీ ద్వారానే అన్నీ ఒనగూరుతాయా? మహిళలకు దోవ చూపించాలి.

వ్యవసాయానికి 9 గంటల కరెంట్ ఇస్తామంటున్నారు. ఇప్పుడు ఇస్తున్న 7 గంటలను మరో 2 గంటలకు పెంచి 9 గంటలు కరెంట్ ఇస్తామంటున్నారు. 2 గంటలకు మించి ఇవ్వటంలేదు. రైతుల మడులే తడవటంలేదు. పైపెచ్చు వరుణదేవుడు పార్టీ మారాడని అంటున్నారు. వరుణదేవుని కటాక్షంలేక కరువు విలయతాండవం చేస్తోంది. రైతులు ఎంతో బాధపడుతున్నారు. ఈవిధంగా చెప్పాలంటే ఒకటా, రెండా చాలానే ఉన్నాయి. అందరూ చెప్పిన మాటలే, అయినా చెబుతున్నాను.

జలయజ్ఞంగురించి చెప్పాలంటే జలయజ్ఞం విషయంలో వీరు చెప్పింది గత 5 సంవత్సరాలలో కోటి ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారు. వాస్తవానికి సాగునీరు అందింది మాత్రం 19 లక్షల ఎకరాలకు మాత్రమే. అందుకోసం చాలా డబ్బు, సుమారు రూ.42,000 కోట్లు

ఖర్చుపెట్టారు. వారు చెప్పిందేమంటే టోటల్‌గా 81 ప్రాజెక్ట్‌లకు రూ.1.76 లక్షలు ఖర్చుపెడతామని చెప్పారు. రూ.42,000 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. మిగిలిన రూ.1.34 వేల కోట్లు ఖర్చుపెట్టాలి. ఇంత మొత్తం ఎప్పుడు ఖర్చుపెడతారు? ఇవి ఎన్నాళ్లకు పూర్తవుతాయి? సంవత్సరానికి రూ.8,000 కోట్లు ఖర్చుపెడితే ఈ ప్రాజెక్ట్‌లు ఎన్నాళ్లకు పూర్తవుతాయి? 20, 25 సంవత్సరాలకు పూర్తవుతాయా, మనం చూడగలమా అనిపిస్తోంది. ప్రాజెక్ట్‌లకు జాతీయ హోదా కల్పించే ప్రయత్నం చేస్తామన్నారు. జాతీయ హోదా కల్పించే దిశగా మార్గాలు కన్పించటంలేదు. మార్గాలు కన్పించటంలేదంటే వీరి ప్రయత్నాలు విఫలమైనట్లే కదా? దీనిపై వారు సమాధానం చెప్పాలి.

మ. 12.50

ఇక ఏ రంగం తీసుకున్నా చాలా బాగుంది, అద్భుతంగా ఉంది, ప్రజలు సుఖశాంతులతో ఉన్నారనేది ఏమీ లేదు. చాలా మంది ఎక్స్‌పీరియన్స్‌తో మాట్లాడారు. నేను ప్రస్తుతానికి ఏమైనా డిమాండ్స్ చేయాల్సివస్తే అత్యవసరంగా ప్రాధాన్యత ఇవ్వాల్సినవి, ప్రిఫరెన్స్ ఇవ్వాల్సినవి ఏమంటే కరువుతో అల్లాడుతున్న రైతాంగాన్ని ఇమ్మీడియట్‌గా ఆదుకోవాలని ప్రజారాజ్యం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాను. అట్లాగే భవిష్యత్తులో విద్యుత్తు అత్యంత ప్రాధాన్యత కలిగినది కాబట్టి గ్యాస్ బేస్‌డ్ ప్రాజెక్టులు తీసుకురావటానికి చర్యలు తీసుకోవాలి. కేజీ బేసిన్‌లో అపారమైన చమురు నిక్షేపాలున్నాయి కాబట్టి అందులో మనం మన రాష్ట్రం వాటా సాధించుకోవాలి. దీని కోసం గట్టిగా ప్రయత్నం చేయాలి. అలాగే ఇవ్వాళ పేపర్లలోచూశాం. వర్షాలు లేనందువల్ల గోదావరి నది ఎడారి అయ్యే పరిస్థితి కనపడుతుందన్నారు. గోదావరిపై కడుతున్న బాబ్లీ ప్రాజెక్టు కానివ్వండి, ఇతర ప్రాజెక్టులు కానివ్వండి, కృష్ణా పై బ్రిడ్జి - కం–బ్యారేజ్ కానివ్వండి. అవన్నీ నిలుపుదల చేయటం కోసం గట్టిగా ప్రయత్నం చేయాలని, చిత్తశుద్ధితో కృషిచేయాలని డిమాండ్ చేస్తున్నాను. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో ప్రభుత్వం చొరవ చూపెడితే మీకు పిఆర్‌పి అన్ని విధాలుగా సంపూర్ణ సహకారమందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. థ్యాంక్యూ.

శ్రీ జోగి రమేష్()పెడనః అధ్యక్షా, చాలా సంతోషంగా ఉంది. ఈ సభలోకొచ్చి మిమ్మల్నుద్దేశించి మొట్టమొదటిసారిగా అధ్యక్షా అని పిలవటంతో నా జన్మ తరించినట్లుగా ఉంది. ఎందుకంటే మా నాయకుడు మాట తప్పనివాడు, మడమ తిప్పనివాడు డాక్టర్ రాజశేఖర రెడ్డి సభానాయకుడుగా ఉండగా నేను మాట్లాడటం నా అదృష్టంగా భావిస్తున్నాను. నేను ప్రజా సమస్యల పట్ల, ప్రజల వ్యవహారాల పట్ల చురుకుగా పాల్గొనే ఒక కార్యకర్తగా ఉన్నప్పుడు చూశాను. ప్రజల్లో తిరుగుతూ ఉన్నప్పుడు కాని, ఇక్కడికి వచ్చి అసెంబ్లీలో ఒక విషయం గురించి చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడే విషయాలను వింటూంటే దానికీ, దీనికీ అసలు పొంతన లేకుండా ఉంది. గౌరవ సభ్యులు కొంతమంది అసెంబ్లీలో మాట్లాడే విషయాలు అంటే అన్నీ అవాస్తవమైన విషయాలు ........ ప్రజలు తెలుసుకోలేరనే ఒక అహంభావంతో మాట్లాడుతున్నట్లు కనపడుతుంది. ఈ రోజు పేద, బడుగు, బలహీన వర్గాలకు సంబంధించి చరిత్రాత్మకమైన బడ్జెట్ ప్రవేశపెట్టిన రోశయ్య గారిని మొట్టమొదటగా అభినందిస్తున్నాను. ఇక్కడున్న చాలా మంది నాయకులు జలయజ్ఞం, ధనయజ్ఞం అంటూంటారు. దానిని జలయజ్ఞం అని మేము చెబుతూ వుంటే జలయజ్ఞం కాదు అది ధనయజ్ఞం అని వారు అంటున్నారు. అసలు ఈ రాష్ట్రంలో ఏనాడైనా ఒక ప్రాజెక్టు కట్టాలని, పేద రైతులందరికీ నీరివ్వాలనీ, వారు పంటలు పండించుకోవాలన్న ఆలోచన కలలోనైనా చేశారా అని అడుగుతున్నాను. పేద,

బడుగు, బలహీన వర్గాల నాయకుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే గారి ఆశయాలను నిజంగా అమలు చేస్తున్నది డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారే.

(అధికార పక్షం వైపు నుంచి హర్షధ్వానాలు)

బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల ఫీజులను రీయింబర్స్ చేశారు. ఈ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకునే పరిస్థితి లేక అల్లాడిపోతున్న పరిస్థితుల్లో ఈ రోజున డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం సుమారుగా 11 లక్షల మందికి ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయటానికి ఈ బడ్జెట్‌లో అవకాశం కల్పించారన్న విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. మీరూ చూస్తునే ఉన్నారు. అవాస్తవాలు పలికితే పేదలు మనల్ని మంచిగా మాట్లాడుతున్నారనుకుంటే పొరపాటు. 2004 ఎన్నికల్లో, 2009 ఎన్నికల్లో మీకు ప్రజలు సరియైన సమాధానం చెప్పారా లేదా అని అడుగుతున్నాను. ఈ రోజు ఈ రాష్ట్రంలో నిజమైన నాయకుడు, మంచిని కోరుకునే నాయకుడు, ఒకే ఒక్కడు, డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారే.

(అధికార పక్షం వైపు నుంచి హర్షధ్వానాలు)

మొన్న జరిగిన ఎన్నికల్లో మీరు చూశారు. ఆ ఎన్నికల్లో సిద్ధాంతాలను మరచి, గొడవలను మరచి, ప్రాంతీయవాదాలను మరచి గుంపుగా, కలసికట్టుగా డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి కాకూడదని కలిసి పోటీచేశారు. కానీ ప్రజలు ఏమి తీర్పు ఇచ్చారు? మిమ్మల్ని చిత్తు చిత్తుగా ఓడించారు. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

(తెలుగుదేశం పక్షంనుంచి అంతరాయం)

ఎన్నికలలు జరిగి ఇంకా రెండు నెలలు కూడా కాలేదు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఈ బడ్జెట్ అద్దం పడుతున్నది. ఈరోజు చాలామంది చెప్పారు. చిరంజీవి గారు కూడా మాట్లాడారు. నిజంగా మనం కూడా చూస్తున్నాం . మనకు ఏదైనా జీతం వస్తే దానిని ఖర్చు పెట్టుకోవడానికి బడ్జెట్ వేసుకోవాలి. అది చాలకపోతే ఏవిధంగా అప్పులు తీసుకోవాలి, ఏ విధంగా ఆ అప్పును తీర్చాలని మనం చూస్తుంటాం . ఇటువంటి పరిస్థితులనే ఈ బడ్జెట్‌లో పొందుపరచి మన ముందు పెడితే దానిపై అవాస్తవాలు మాట్లాడడం సరైనది కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఇప్పటికే చాలా సమయమైంది. త్వరగా ముగించండి.

శ్రీ జోగి రమేష్ : ఈ రాష్ట్రం మొత్తం కూడా 2004కు ముందు ఉన్న పరిస్థితులను ఒకసారి అర్థం చేసుకుంటే ఈ రాష్ట్రంలో కరవు పరిస్థితులుండి తాగడానికి నీరులేక, పంటలు పండించడానికి నీరులేక ప్రజలు అల్లాడే పరిస్థితి ఉంది. కనీసం పశువులకు మేత, నీరు దొరక్క చనిపోయే పరిస్థితులుండేవి. రైతుల, చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతుండేవి. అటువంటి పరిస్థితుల్లో ఈ రాష్ట్రం మొత్తం 1650 కిలోమీటర్లు పాదయాత్ర జరిపి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఏమి చేయాలి, వారికి ఈ రాష్ట్రంలో ఏ పథకాలు రూపొందించి అమలుచేయాలనే ఆలోచన చేసిన ఒకే ఒక్క నాయకుడు డా.రాజశేఖరరెడ్డిగారు. ఆయన ఆలోచనతో ప్రారంభించినవే ఆరోగ్యశ్రీ పథకంగానీ, ప్రాజెక్టుల నిర్మాణం గానీ........

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఇప్పటికే చాలా సమయమైంది. త్వరగా ముగించండి.

శ్రీ జోగి రమేష్ః అధ్యక్షా, కొత్త సభ్యుడిని కావున కనీసం నన్ను మాట్లాడనివ్వరా? మరొక అయిదు నిమిషాలు అనుమతించండి.

MR.DEPUTY SPEAKER : You have to conclude.

మ.1.00

హరిజన గిరిజనాభివృద్ధి కోసం, వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం, మైనారిటీల అభివృద్ధి కోసం , అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టింది డాక్టర్ వై.యస్.రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలో పని చేస్తున్న ఈ ప్రభుత్వం . మేము గ్రామాలలో స్వయంగా తిరిగి చూశాం . ప్రతిపక్ష పార్టీ సభ్యులు ప్రతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల మీద, జలయజ్ఞం మీద, ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు, పెన్షన్ల గురించి మాట్లాడారు. వికలాంగులకు నెలకు రూ. 500 ల చొప్పున పెన్షన్లు ఇస్తోంది డాక్టర్ .వై.యస్.రాజశేఖర్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో పని చేస్తున్న ఈ ప్రభుత్వం . ఈ రూ. 500 లు ఇవ్వడం లేదని కొంతమంది చెప్పడం చాలా విడ్డూరంగా వుంది. ఈ సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించి ప్రభుత్వానికి ఏవైనా సూచనలు, సలహాలు ఇవ్వండి గానీ మీరు అదే పనిగా విమర్శించడం సరైన విధానం కాదని మేము చెప్పదలుచుకున్నాం . పెద్దలు రోశయ్యగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటు ప్రతి పేద, బడుగు, బలహీన వర్గాలకు, మైనారిటీలకు, యస్సీ, యస్టీ, బిసిలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడుతుందని తమరి ద్వారా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి (ఆళ్లగడ్డ)ః అధ్యక్షా, తక్కువ సమయం ఉంది కాబట్టి కొన్ని ముఖ్యమైన విషయాలను మీద్వారా సభ దృష్టికి తీసుకరావాలనుకుంటున్నాను. కాళ్లు కడిగినపుడే కొత్త కోడలు కాపురం చేసే విధానం అర్థమవుతుందన్నట్లుగా పెద్దలు రోశయ్యగారు ప్రవేశపెట్టిన బడ్జెటు లో ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి అర్థం అవుతోంది. ఒక ప్రక్క దేశం గానీ, రాష్ట్రం గానీ ఆర్థికమాంద్యాన్ని ఎదుర్కొంటోందని చెబుతూనే భారీ లక్ష్యాలు ఏర్పరుచుకుంది ఈ ప్రభుత్వం . భారీ లక్ష్యాలను ఏర్పరుచుకోవడం తప్పని నేను చెప్పడం లేదు. కానీ ఈ లక్ష్యాలను ఎలా చేరుకుంటారోననే విషయంపై రాష్ట్ర ప్రజలకు గానీ, ఆర్థికశాస్త్రవేత్తలకు గానీ అనుమానాలున్నాయి. పెద్దలు రోశయ్యగారు ఏమీ అనుకోకపోతే ఒక విషయం చెప్పదలుచుకున్నాను. మాకు ఈ బడ్జెటును చూస్తుంటే అప్పుల అప్పారావు బడ్జెటులా కనిపిస్తోంది. సహజంగా ఉద్యోగస్తులైతే – వాళ్లకు వచ్చే ఆదాయం ఎంత, అందులో ఎంత ఖర్చు పెట్టాలో అంచనా వేస్తారు. కానీ అప్పులు చేసే వాళ్లు మాత్రం ఎదుటివారికి వచ్చే ఆదాయాన్ని అంచనా వేసుకుని తమ బడ్జెటును తయారుచేసుకుంటారు. ఆవిధంగా కనిపిస్తోంది రాష్ట్ర బడ్జెటు . ఏవిధంగా ఆర్థిక వనరులు సమకూర్చుకుంటారంటే – కేంద్ర సహాయంపైన గానీ, విదేశీ రుణాల పైన గానీ వీళ్లు ఎక్కువగా ఆధారపడుతున్నట్లుగా కనిపిస్తోంది. ఈ బడ్జెటు కేటాయింపులను చూస్తుంటే ప్రజల్లో చాలా నిరాశక్తత ఏర్పడుతోంది. సమయం లేదు గానీ, రామాయణంలో చోటు చేసుకున్న ఒక చిన్న సంఘటన ద్వారా ఎందుకు ప్రజల్లో నిరాశక్తత ఏర్పడిందో చెప్పాలనుకుంటున్నాను. రావణ వధ తర్వాత శ్రీరాముని పట్టాభిషేకం జరిగింది. ఆ సందర్భంగా సీతారాములు అందరికీ బహుమతులు ఇస్తున్నారట. తమ ప్రియమైన హనుమంతునికి ఏ బహుమతి ఇవ్వాలని ఆలోచిస్తుంటే , సీతమ్మవారు తన మెడలో వున్న ముత్యాలహారాన్ని తీసి హనుమంతునికి ఇచ్చింది. కొంత దూరం వెళ్లిన తర్వాత హనుమంతుడు ఆ హారం నుండి ఒక్కొక్క ముత్యాన్ని నోటితో తెంచి తూ అంటూ కింద పడేస్తున్నాడట . హనుమంతుడు

చేస్తున్న దాన్ని చూసి అక్కడ వున్న వాళ్లు ఆయనవైపు కోపంగా చూస్తున్నారు. అప్పుడు సీతమ్మవారు అడిగారట . హనుమా! ఏమిటి? ఎందుకు ఆవిధంగా చేస్తున్నావు? అని అడిగితే – ఈ హారంలో వున్న ఏ ఒక్క ముత్యంలో కూడా నా రాముని పేరు లేదు, నా రాముని పేరు లేనప్పుడు అది ముత్యమైనా ఒకటే, బండరాయి అయినా ఒకటే – అని హనుమంతుడు విన్నవించాడట . ఆవిధంగా ఈరోజు సామాన్యులు తాము దుర్కొంటున్న సమస్యలకు ప్రభుత్వం ఈ బడ్జెటులో పరిష్కారం చూపించలేదు కాబటే వాళ్లు ఈ బడ్జెటుపై ఆసక్తి చూపించడం లేదనే విషయాన్ని మీద్వారా రోశయ్యగారికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇందులో రెండు ముఖ్యమైన విషయాలున్నాయి. ఒకటి – వ్యవసాయరంగానికి కోతలు విధించడం, రెండు – నిత్యావసర వస్తువుల ధరల స్థిరీకరణ కోసం బడ్జెటులో నిధులు కేటాయించకపోవడం . ధరల పెరుగుదల(నియంత్రణ) కమిటీకి రోశయ్యగారే ఛైర్మన్‌గా వున్నారు కాబట్టి ఒక స్పష్టమైన వ్యూహంతో ఆయన ధరల స్థిరీకరణ కోసం బడ్జెటులో నిధులు కేటాయిస్తారని ఆశించాం . కానీ అందరికీ నిరుత్సాహం కలిగించారు. కావున దీని మీద పునరాలోచించాలని రోశయ్యగారిని కోరుతున్నాను. మరొక ముఖ్యమైన విషయం చెప్పదలుచుకున్నాను. రానున్న రోజుల్లో మన రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కోబోయే సమస్య యువతకు ఉపాధి కల్పించడం . రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రెండు లక్షల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ కోర్సు పూర్తి చేసుకుని రోడ్ల మీదకు వచ్చే పరిస్థితి వుంది. దేశం మొత్తం మీద 1200 ఇంజినీరింగ్ కాలేజీలుంటే, మన ఒక్క రాష్ట్రంలోనే 600 లకు పైగా ఇంజినీరింగ్ కాలేజీలున్నాయి. ప్రతి సంవత్సరం రెండు లక్షల మంది విద్యార్థులు ఇంజినీరింగు కోర్సును పూర్తి చేసుకుని రోడ్డు మీదకు వస్తున్నపుడు, ఆ యువత ఉపాధి కోసం ఎటువంటి హామీ ఇస్తున్నామనే విషయంపై బడ్జెటులో స్పష్టత లేదు. యువత విషయంలో అటువంటి స్పష్టత కల్పించాలని పెద్దలు రోశయ్యగారిని కోరుతున్నాను.

మహిళలకు పావలా వడ్డీకి రుణాలు ఇస్తున్నారు, దానికి సంబంధించి బడ్జెటులో కోత విధించలేదు గానీ మహిళలకు జరుగుతున్న అన్యాయాలు, ఎదుర్కొంటున్న సమస్యలు తదితర విషయాల పరిష్కారానికి సంబంధించి ఎటువంటి హామీల్లేవు. మహిళల సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వాలని కోరుతున్నాను. ఒక్క చిన్న ఉదాహరణ చెబుతాను. ఈరోజు రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని అనుకుంటున్నాం మనమంతా. కానీ మానవ వనరుల అభివృద్ధి విషయంలో మనం పదో స్థానంలో వున్నాం, ప్రభుత్వం చేయించిన సర్వేలోనే ఇది వెల్లడైంది. గత పది సంవత్సరాలుగా మానవ వనరుల అభివృద్ధిలో మన రాష్ట్రం పదో స్థానంలో వుందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు . విద్య, అక్షరాస్యత, ఆరోగ్యం, పౌష్టికాహారం తదితర విషయాలలో మనం లక్ష్యాలకు చాలా దూరంగా వున్నాం కాబట్టి ఆ లక్ష్యాలకు దగ్గరయ్యే దిశగా బడ్జెటును పునరాలోచించాలని కోరుకుంటూ నాకు ఈ అవకాశాన్నిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్రత్యేకంగా మహిళలు అడిగారు కాబట్టి మీకు ఎక్కువ టైము కేటాయించాం . Now, winding up by Ravula Chandrasekhar Reddy garu from TDP.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి): సార్, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. మాట్లాడడానికి అనుమతి ఇచ్చిన మా నాయకునికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ఈ రాష్ట్ర బడ్జెటుకు సంబంధించి సోదరీమణి శోభానాగిరెడ్డిగారు మాట్లాడుతున్నపుడు ప్రతాప్‌రెడ్డిగారు వెనక నుంచి ఒక మాటన్నారు. కొంత టైము అప్పు ఇవ్వండని అన్నారు. ఈ ప్రభుత్వం అలవాటు అదే కదా సార్. వాళ్లు ఆమెకు కొంత టైము అప్పు ఇచ్చి వుంటే బాగుండేది కదా ! ఆర్థిక శాఖామంత్రి రోశయ్యగారు ప్రవేశపెట్టిన బడ్జెటును చూస్తుంటే, కేంద్రం ఎంత ఇస్తే బాగుంటుంది, బయట నుంచి అప్పులు ఎంత తీసుకొస్తే బాగుంటుందనే దిశలోనే ఆలోచించినట్లుగా వుంది. ఇంతకు ముందు నేను శాసనసభలో వున్నపుడు, సభలో సీనియర్ సభ్యులైన న[్రా రాఘవరెడ్డిగారు ఒక మాట అనేవారు. ఒకాయన చెప్పాడట – పోయిన నా ఎద్దు దొరికితే, నా మామ ఒక ఎద్దును ఇస్తే, నావి నా దొరవి కలిసి వంద జతలవుతాయని అన్నాడట . ఆ విధంగా వుంది ఈ బడ్జెటు . అసలు మీదగ్గర వున్నదేమిటి? ఒక లక్ష మూడు వేల కోట్ల రూపాయల లక్ష్యం పెట్టుకున్నారు. మీరు నాన్‌ప్లాన్ క్రింద రూ. 63301కోట్లు, ప్లాన్ క్రింద రూ. 40184 కోట్లు పెట్టారు. కరస్పాండింగ్‌గా లాస్ట్ ఇయర్ చూస్తే, ప్లాన్ క్రింద రూ. 48551 కోట్లు పెట్టి అందులో రూ. 41500 కోట్లు ఖర్చు చేశారు. పోయిన సంవత్సరం కంటె ఈ సంవత్సరం ప్లాన్ బడ్జెటు తగ్గింది. ఇది దేనికి సంకేతమో చెప్పాలి. నేను పెద్ద ఆర్థిక శాస్త్రవేత్తను కానుగానీ 15 సార్లు సభలో బడ్జెటు ప్రవేశపెట్టిన రోశయ్యగారు కొంచెం వివరంగా దీని గురించి చెప్పాలి.

రెవెన్యూ వసూలు చూస్తే – రూ. 78963 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నారు. అందులో కమర్షియల్ ట్యాక్స్, ట్రాన్స్‌పోర్టు, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ నుంచి రూ. రూ. 40664 కోట్లు ఎక్స్‌పెక్ట్ చేశారు. భూముల అమ్మకాల నుంచి రూ. 3వేల కోట్లు మీరు ఆశిస్తున్నారు. సార్, భూములను ఎప్పుడు అమ్ముతారు? భూములు family ornaments Sir. అటువంటి family ornaments ను ఎప్పుడు అమ్ముకుంటారు సార్? చివరకు విధిలేని, గత్యంతరం లేని పరిస్థితుల్లో అమ్ముకుంటారు. కానీ రాష్ట్రంలో భూములను అమ్మడమే అలవాటుగా మార్చుకున్నారు . సార్, హైదరాబాదులో ఏమనుకుంటున్నారంటే – ఏదైనా ఎమర్జన్సీ ఏర్పడితే గోల్కొండ, చార్మినార్లను, అదే విధంగా హుస్సేన్‌సాగర్‌లో నీళ్లు తీసేసి ప్లాట్లు చేసి అమ్ముతారేమోనని బయట జనం భయపడిపోతున్నారు సార్. మామూలుగా ఆర్థికశాకకు/మంత్రికి ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్ డిపార్టుమెంట్లు బంగారు గుడ్లు పెట్టే బాతులు . అటువంటి బాతులను మీరు తెగ్గోసే ప్రయత్నం చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఉదాహరణకు ఎక్సైజ్‌కు సంబంధించిన అమ్మకాలు గానీ ఆదాయాలు గానీ మీరు ఒకసారి గమనిస్తే, subject to correction, 2004-05 లో రూ. 44971 కోట్లు, అక్కడి నుండి వరసగా 2005-06 లో రూ. 5363 కోట్లు, 2006-07 లో రూ. 6700 కోట్లు, 2007-08 లో రూ. 8300కోట్లు, 2008-09 లో రూ. 9932 కోట్లు, ఈ సంవత్సరం దాదాపు లెక్కకు మించిన అంచనాలు వేశారు. చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఎక్సైజ్ ఆదాయం రూ. 3వేల కోట్లు దాటితే, రోశయ్యగారు ఒక సందర్భంలో అన్నారు – చంద్రబాబుగారూ, పిల్లలకు ఉగ్గుపాల బదులు మద్యం ఏమైనా తాపుతారా అని అడిగారు. క్రింద పడుకోబెట్టి తాపిస్తారా అని అడిగారు. మరి ఇప్పుడు మీరెలా తాపదలుచుకున్నారు?

మ.1.10

జనరల్‌గా ఎక్సైజ్ అంటే ఉత్సాహం ఉంటుంది. కాని వాళ్లను ఎక్కువ ఉత్సాహపరుస్తుంది. నాకు అలవాటు లేదు.

MR. DY. SPEAKER : I hope it is taken in the right spirit.

శ్రీ రావుల చంద్ర శేఖర్ రెడ్డిః మీరు నా మీద దయ చూపితే ఇంటరప్షన్స్ ఉండవు. ఐ హోవ్ నో అబ్జక్షన్ . ఈ మాత్రం ఉండాలి. సర్ ఈ విధంగా లేకపోతే స్టేల్ అయిపోతుంది. నేను అసెంబ్లీకి వచ్చేటప్పుడు ఒక మిత్రుడు ఈ విధంగా చెప్పాడు. వినూత్నమైన పద్ధతిలో అమ్మకాలకు సంబంధించి మొబైల్ వ్యాన్స్ కాని తోపుడు బండ్లు కాని డయల్ ఎ నెంబర్ కాని పెడతారేమోనని అన్నాడు.

శ్రీ పి. కేశవ్ః 107 టోల్ఫ్రీ నెంబర్ సర్.

శ్రీ రావుల చంద్ర శేఖర్ రెడ్డిః మా కేశవ్ టోల్ఫ్రీ నెంబర్ చెబుతున్నాడు సర్.

2004లో ఎన్నికలకు పోయేముందు మీరొక మ్యానిఫెస్టో ఇచ్చారు. ఆ బుక్ మీద ఇందిరాగాంధీ, రాజీవ్గాంధీల ఫోటోలు, మీ అధ్యక్షుల ఫోటోతోపాటు అచ్చు వేశారు. అది మీ దగ్గర ఉందో లేదో లేక చిత్తుకాగితాలకు పోయిందో ఏమో తెలియదు. ఒకసారి మ్యానిఫెస్టోలో పేజి నెం .17 చూడండి. మద్యపానానికి బానిసలైన వారి పట్ల సమాజం ముఖ్యంగా మహిళలు ఇబ్బంది పడుతున్నారు. కాంగ్రెసు పార్టీ గుర్తిస్తుంది. మద్యానికి బానిసలైన వారి వల్ల కలిగే నష్టాన్ని తెలియచేయడం, బెల్టు షాపులను మూసి వేయడం, పబ్లు, బార్స్ అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న వాటి మీద కాంగ్రెస్ పార్టీ పెద్దయెత్తున ఉద్యమిస్తుంది. ఎంత పెద్దయెత్తున ఉద్యమిస్తున్నారంటే, సంవత్సరానికి రు.2వేల కోట్ల చొప్పున పెంచారు.

శ్రీ బొత్స సత్యనారాయణః పబ్లలో డ్యాన్సులు చేసిన విషయం మరచిపోయారా?

శ్రీ రావుల చంద్ర శేఖర్ రెడ్డిః 2004 ఎన్నికల ప్రణాళికలో ఇందిరాగాంధీ, రాజీవ్గాంధీల ఫోటోలు వేశారు. కాని 2009లో ఇందిరాగాంధీ, రాజీవ్గాంధీల ఫోటోలు మరచిపోయారు. అది మీ పార్టీ వ్యవహారం . ఎవరి ఫోటోలు పెట్టాలో, ఎవరివి పెట్టకూడదో మీరు ఆలోచించుకోవాలి. 2004లో ఇందిరాగాంధీ, రాజీవ్గాంధీల ఫోటోలను సాక్షిగా పెట్టుకొని మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని, బెల్టు షాపులు ఎత్తి వేస్తామని అన్నారు. 2009లో అందుకే వారి ఫోటోలు మాయం చేశారా? 2009లో నిషేధం గురించి ఒక మాట కూడా చెప్పలేదు. ఆ ప్రణాళిక తయారు చేసిన మహానుభావులను అడుగుతున్నాను. మద్యపాన నిషేధం గురించి మాట్లాడరా? దానికి సంబంధించి ఒక మద్యపాన విమోచన కమిటీ వేశారు. దానికి ఒక ఛైర్మన్, ఫోన్, ఫ్యాన్ ఇచ్చి ఉంటారు. అక్కడ ఒక్క సమావేశమైనా జరిగిందా? దానికి సంబంధించిన కరపత్రమేమైనా విడుదల చేశారా? దానికి సంబంధించి మీ సుందర ముఖారవిందాలతో ఒక అడ్వర్టయిజ్మెంట్ వేశారా? ఎవరైనా స్పందించాలంటే అడ్వర్టయిజ్మెంట్ వేస్తాము.

(అంతరాయం)

శ్రీ బొత్స సత్యనారాయణః అధ్యక్షా, చంద్రశేఖర్ రెడ్డిగారు బడ్జెట్ మీద మాట్లాడుతూ మద్యపానం గురించి మాట్లాడుతున్నారు. అసలు తెలుగుదేశం పార్టీకి మద్యపానం మీద మాట్లాడే హక్కు ఉందా? ఏ ముఖం పెట్టుకొని ఏ నోటితో మాట్లాడుతున్నారు? మీకేవిధమైన హక్కు ఉంది. 1999లో వారి నాయకుడు చంద్రబాబు నాయుడుగారు ఈ రాష్ట్ర ప్రజానీకానికి మద్యపాన నిషేధాన్ని కొనసాగిస్తానని మాట ఇచ్చి దానిని

తుంగలో తొక్కి ఆడవాళ్ల పసుపు తాళ్లను తాకట్టు పెట్టే పరిస్థితి తీసుకొచ్చారు. పబ్‌లలో క్యాబ రే డ్యాన్సులు పెట్టించారు. అది మరచిపోయి ఈ రోజు మాట్లాడతారా? దయచేసి వాస్తవాలు మాట్లాడండి. ...........

(అంతరాయం)

ఫోటోల గురించి మాట్లాడుతున్నారా? ఈనాటికి కూడా మా నాయకురాలు సోనియాగాంధీనే. మాలో మాకు ఏమి లేదు.

(అంతరాయం)

శ్రీ రావుల చంద్ర శేఖర్ రెడ్డిః సర్, మంత్రిగారు లేచి ఈ మ్యానిఫెస్టోలో ఇందిరాగాంధీ,రాజీవ్‌గాంధీల ఫోటోలు మరచిపోయామని, తప్పు జరిగిందని అంటారని అనుకున్నాను. నేను చెప్పిన దానికి అంకెలు తప్పంటారని అనుకున్నాను. అదేమి కాదు ఫ్లాష్‌బ్యాక్ డాట్ కామ్ పెట్టారండి. గవర్నమెంట్ వచ్చి ఇప్పటికి ఆరవ సంవత్సరం. మద్యం మీద ఆదాయం ఎంత పెరుగుతూ వస్తుందంటే ఇటీవల ఆక్షన్స్ అయ్యాయి వాటిని చూస్తే తెలుస్తుంది. హైదరాబాదులోని రామంతపూర్ ప్రాంతంలో ఒక దుకాణానికి 2006-08లో ఆక్షన్ వేస్తే రు.85 లక్షలకు పోయింది, 2008-10లో ఆక్షన్ వేస్తే రు.2.1 కోట్లకు పోయింది. వైజాగ్‌లోని మద్దెలపాలెంలోని ఒక దుకాణంలో 2006-08లో ఆక్షన్ వేస్తే రు.87లక్షలకు పోయింది, 2008-10లో ఆక్షన్ వేస్తే రు.2.5కోట్లకు పోయింది. రాష్ట్రాన్ని ఎటు తీసుకుపోతున్నారో ఒకసారి ఆలోచించండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః ఛెయిర్‌ను అడ్రస్ చేయండి.

(అంతరాయం)

శ్రీ రావుల చంద్ర శేఖర్ రెడ్డిః నేను మిమ్ములనే చూస్తున్నాను. మీరు మనిషి కూడా బాగుంటారు. రాష్ట్రంలో బార్స్, పబ్‌లు మూడు పువ్వులు ఆరుకాయలుగా నడుస్తుంది. చాలా బాగున్నాయి. ఒక మంత్రిగారు ఒక మాట చెప్పారు. వైజాగ్‌లో ఒక పబ్‌లో మంత్రిగారి కుటుంబసభ్యులు పట్టుబడితే ఇది మా తప్పు కాదు, గత ప్రభుత్వం తప్పు, జనాలు ఇలా అలవాటయ్యారని అని అన్నారు. ఈ రకమైన వ్యాఖ్యానాలు చేస్తే అటువంటి మంత్రులుండడం దురదృష్టమో , అదృష్టమో తెలియదు. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు బీర్ తయారు చేయడానికి అనుమతి ఇచ్చారు. ..............

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్.

SRI RAVULA CHANDRASEKHAR REDDY : I have never taken the name. You can verify the records.

మ 1.20

( అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : మీరు జనరల్‌గా చేస్తున్న ఉపన్యాసానికి నేను రేపు జవాబు చెప్పేటప్పుడు.......

( జవాబు ఇవాళ కాదా అని అంటూ డా యన్. జనార్ధన రెడ్డి కామెంట్ చేశారు )

అంటే ఇంకా కూర్చుందామనా? రేపు నేను జవాబు చెప్పేటప్పుడు చెబుతాను కానీ పర్టిక్యులర్‌గా ఒక ఇన్సిడెంట్ చెప్పారు. అది ఒక మంత్రి అని పేరు చెప్పకుండా చెప్పారు కానీ అది నాకు సంబంధించినది, అందుకని నేను చెబుతున్నాను. విశాఖపట్టణంలో నా సన్-ఇన్‌లా వున్నాడు. ఆయన ఒక ఫ్రెండ్ బర్త్‌డే సెలబ్రేషన్స్‌కి 11.45కి కేక్ తీసుకొని వెళ్లాడు. చాలా క్లోజ్ ఫ్రెండ్ అతను. ఆ ఫ్రెండ్ ఏ షో పెట్టాడు, ఏమి స్వీట్లు పెడుతున్నాడు, ఏమి కూరగాయలు వండాడు అని నాకు తెలిసినంతవరకూ ఆహ్వానింపబడిన వారు ఎవరూ కనుక్కోరు, వీళ్లు కనుక్కుంటారని నాకు తెలియదు. జనరల్‌గా వెళితే ..........

( అంతరాయం )

నాయుడు గారూ, మీరు ఊరికే మాట్లాడి మళ్లీ నాచేత రెండు అనిపించుకోవద్దు. వారికి నా పేరు చెప్పే ధైర్యం లేదు. నేను నా పేరు చెప్పుకొని, మా సన్-ఇన్‌లా అని నేను చెబుతున్నాను. మీరు చంద్రబాబు నాయుడు గారిని ఎంక్వయిరీ చేయమనండి. మా సన్-ఇన్‌లాలో ఈ తాగుబోతు లక్షణాలు గానీ ఏమైనా వున్నాయా అని. ఆ రోజు ఏమి జరిగింది? ముందు పోలీస్ రైడ్ చేస్తే ఎక్కడ ఇన్ని జరుగుతున్నాయో వారి మీద కేసు పెట్టాలి. అది ఏ స్థలంలో అయితే ఆ హోటల్ వుందో ఆ హోటల్ యజమాని మీద కేసు పెట్టాలి, లేదు అలాంటి డ్యాన్స్ ఏదైనా పెడితే ఆ పిలిపించినటువంటి ఆయన మీద పెట్టాలి. బయట కూర్చొని తెలియకుండా వెళ్లి కూర్చున్నటువంటి వాళ్ల మీద కాదు. చూడడానికి వెళ్లిన వారిని కూడా అరెస్ట్ చేస్తారా?

( అంతరాయం )

దానిని ఒక దినపత్రిక ప్రముఖంగా మంత్రి అల్లుడా, మజాకా అని హెడ్‌లైన్ పెట్టి ప్రచురిస్తే దానిని పట్టుకొని ఒక ఇష్యూ చేస్తున్నారు వీళ్లు. అది వారి నైతిక విలువలు. చాలామందిలాగా ★★ వున్నాయో, లేవో తెలియకుండా ★★ బాపతు కాదు నేను. మీరా మాట్లాడేది? నీకు ధైర్యం వుంటే చెప్పు. నా సన్-ఇన్‌లా అని చెప్పే ధైర్యం లేక ఒక మంత్రి సన్-ఇన్‌లా .............

( అంతరాయం )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఎందుకు మళ్లీ సభా సమయం ఈ విధంగానే మనం మళ్లించుకుంటాం.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : సర్, నేను ధైర్యం లేక వెనక్కు పోలేదు. పెద్దాయన ఆయనకు 80 ఏళ్లు, నాకు 50 ఏళ్లు, ఎందుకని చెప్పి నేను చెప్పలేదు. మేము రోశయ్య గారి నుండి ఏమి ఎక్స్‌పెక్ట్ చేస్తామంటే మీకు వయస్సు బాగా పెరిగింది, అనుభవజ్ఞులు మీరు, చాలా గౌరవం సార్ మాకు. కానీ ఆ వయస్సుతోబాటు హుందాతనం కూడా పెరగాలని మీ నుండి ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము, అన్‌ఫార్చునేట్‌లీ రావడం లేదు. మళ్లీ లేచారు సార్..

( అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : చంద్రశేఖర రెడ్డి గారూ, నాకు సలహా చెప్పిన దానికి మీకు ధన్యవాదాలు చెబుతున్నాను, అలాగే హుందాతనంగా వుండాలని ప్రయత్నిస్తున్నాను కానీ మీరు సందర్భోచితంగా కాకుండా మాట్లాడుతున్నారు. నా పైన వ్యక్తిగతంగా మా సన్-ఇన్‌లా పేరు తీసుకువస్తే దానికి జవాబు చెప్పాలా, అక్కరలేదా? మీరు మాట్లాడిన దానికి జవాబు చెప్పవలసి వస్తే మద్యపాన నిషేధాన్ని, 1994 ఎన్నికలలో అమలుచేస్తామని చెప్పిన రామారావు గారిని ఏమి చేశారు మీరు? రెండు రూపాయలకు కిలో బియ్యం అని అన్నటువంటి రామారావు గారిని ఏమి చేశారు మీరు? 50 రూపాయలకే హార్స్ పవర్ ఇస్తామన్నాడు, ఏమి

చేశారు మీరు? అవన్నీ నేను మాట్లాడడం లేదు. అవి నేను రేపు జవాబులో చెబుతాను. కానీ మీరు మాట్లాడింది ఏమిటది?

( అంతరాయం )

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : వయస్సు పెరిగింది కానీ ★★ పెరగలేదు సార్ ఇంకా ఆయనకు.

( అంతరాయం )

MR. DY. SPEAKER : I advice the Members to please take their seats.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : సార్, ఈ సమయం అంతా నా వల్ల పోలేదు. గౌరవ మంత్రిగారు ఇంటర్‌ఫియర్ అయ్యారు సార్. నేను అనుకున్నాను గానీ నాకు ఇన్ని వివరాలు తెలియవు. నేను ఎక్కడో చదివాను. అంటే ఆయన గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడిమేసుకొని ఈ మాదిరిగా ఇంటర్‌ఫియర్ కావడం సరిగా లేదు. అదే సందర్భంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ............

( అంతరాయం )

MR. DY. SPEAKER : I have to set the record straight.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : మీకేదైనా మొహమాటం వుంటే ..........

( అంతరాయం )

ఈ రాష్ట్రంలో రోశయ్య గారికి అపార అనుభవం వుంది, 15వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టారు. బంగారు గుడ్లు పెట్టే ఈ బాతుల పరిస్థితి ఏమిటనేది ఈ జనాలకు తెలియవలసిన అవసరం వుంది. మేము శాసనసభ్యులుగా ఇక్కడకు వచ్చే ముందు మాకు అనేక మంది అనేక రకాలుగా సమాచారం ఇస్తారు, దానిలో ఒక సమస్య ఇచ్చారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 24 గంటలు కరెంటు ఇవ్వరు, 24 గంటలు మంచినీళ్లు రావు కానీ బీరు తయారుచేసుకోడానికి 24 గంటలూ అనుమతి ఇస్తారు. మీరు పోయిన అక్టోబరు నుండి ఈ సంవత్సరం మార్చి నెలాఖరు వరకూ 6 బీరు కంపెనీలకు 24 గంటలూ బీరు ఉత్పత్తి చేసుకోడానికి అనుమతి ఇచ్చారు. ఊళ్లల్లో నీళ్లు ఎట్లా ఇవ్వలేరు, బీరు పంపిణీ చేస్తారు. దానికి కూడా పావలా వడ్డీకి ఏమైనా సప్లయ్ చేస్తారా సర్. ఏమి చెప్పదలచుకున్నారు మీరు? ఈ రాష్ట్రానికి ఏమి సందేశం ఇవ్వదలచుకున్నారు? ఇదే సందర్భంలో .........

( అంతరాయం )

MR. DY. SPEAKER : I request both sides to please observe some restraint. దయచేసి సంయమనంతో వుండండి.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : ఈసారి బడ్జెట్‌లో కొటేషన్స్ లేవు. మహోన్నత వ్యక్తులకు సంబంధించి ఇటలీ, ఇంగ్లాండ్‌కు సంబంధించిన కొటేషన్స్‌ను రోశయ్య గారు పోయన బడ్జెట్‌లో పెట్టారు., ఈసారి కొటేషన్స్ లేవు. కానీ నాకు తెలిసి ఒక తెలుగుతల్లి కొటేషన్ సార్. వెనుక లేచిన తమ్ముళ్లు, మిత్రులు అందరూ కొత్తగా వచ్చారు, అందరమూ హ్యాపీగా పనిచేద్దాం. చంద్రబోస్ గారనే కవి ఒక పాట రాశాడు. మీరు ఎదిగి వచ్చారు,

ఒదిగి వుండాలి సార్ మీరు. జనం మిమ్ములను మెచ్చుకుంటారు. ఈ మాదిరిగా దీనితో ఏమీ జరగదు. ఈ సందర్భంగా 2004 ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో ఒక పాటను పెద్దయెత్తున ప్రచారం చేశారు. మా జిల్లా వాస్తవ్యుడు, ప్రజాకవి గోరిట వెంకన్న గారు రాసిన కవిత. ఆయన రాసిన పాట సార్. పల్లె కన్నీరు పెడుతుంది అని ఒక పాట రాశాడు. రాష్ట్రమంతటా వినిపించారు. మేము ఏ ఊరికి పోయినా పల్లె కన్నీరు పెడుతుంది అని. మేము అనుకున్నాము గవర్నమెంటు రాగానే పల్లె కన్నీరు తుడిచేస్తుందేమోనని. చెల్లెళ్ల కన్నీరు తుడుస్తారేమో అని అనుకున్నాము. పాట ఏమైంది సార్? ఈ రోజు అధికారంలోకి వచ్చి ఆ పాటను మర్చిపోయారు. ఇచ్చిన మాటను మర్చి పోయారు. అధికారంలోకి వచ్చిన తరువాత కమ్మరి, కుమ్మరి, రజక, వడ్రంగి, గీత, నేత మత్స్యకారులు, వాల్మీకులు, సాగర్లు, పూసల, మేదర, కంసాలి, నాయిబ్రాహ్మణ, బుడగ జంగాలు, దాసర్లు, యాదవులు, వడ్డెరలు, మేదర్లు, మేరు కులస్తులందరూ ఈ పాటలో వున్నారు. ఎవ్వరికైనా, ఎక్కడైనా ఒక్కరి కన్నీరు మీరు తుడిచారా సార్. ఇవ్వాళ ఆ పాట అయిపోయింది, ఇవ్వాళ ఆ పాట లేదు. జయహో అని అంటున్నారు.

( అంతరాయం )

నేను అంటున్నాను ఈ రాష్ట్రంలో కనీసం మీ అనుచరుల కన్నీరు అయినా తుడిచారా అని, ఒకసారి చూసుకోండి. నేను అడిగేది ఒక్కటే. ఆ మహాకవి రాసిన పాటను ఉపయోగించుకొని అధికారంలోకి వచ్చిన మీరు ఎక్కడైనా ఒక్క పల్లెటూరిలో ఒక్క చెల్లాయి కన్నీరు తుడిచారా, ఒక్క పల్లె కన్నీరు తుడిచారా? జయహో అని పాట ఎత్తుకున్నారు. ఏ ఎండకా గొడుగు పడతారా సార్? నేను ఇంతకు ముందు మీకు చెప్పినట్లు 2004 ఎన్నికలలో పెట్టిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ గారి ఫోటో 2009లో మాయమయ్యాయి. 2004లో గోరిట ఎంకన్న పాట, ఇప్పుడు జయహో పాటకు వెళ్లిపోయారు. ఏ ఎండకా గొడుగు పట్టే మనస్తత్వం వుంటే ఇదేం పార్టీ సార్?

( అంతరాయం )

అందుకే మీ మీద వున్న మహానుభావుడు మహాత్మాగాంధీ గారు మీరు అధికారంలోకి వచ్చిన తరువాత, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నా పేరు చెప్పి ఈ దేశాన్ని మోసం చేస్తారు మీరు, మీరు ఈ దేశాన్ని ప్రమాదంలో పడేస్తారు కనుక కాంగ్రెస్ పార్టీని రద్దు చేయాలని చెప్పారు. మీ మీద అంత నమ్మకం ఆయనకు. నిజం సార్, మాది ప్రాంతీయ పార్టీ, మహానుభావుడు యన్‌టిఆర్ పెట్టిన ప్రాంతీయ పార్టీ. జాతీయ ధృక్పథం వున్న పార్టీ. యన్‌టిఆర్ గారు పెట్టిన పార్టీ జాతీయ ధృక్పథం వున్న ప్రాంతీయ పార్టీ సార్. ఈ రోజు మా జెండా మారలేదు, మా అజెండా మారలేదు, వాటితోనే మేము కొనసాగుతున్నాము, ఇది మీకు తెలియవలసిన అవసరం వుందని చెబుతున్నాను.

మ.1.30

మీకు తెలియవలసిన అవసరం లేదు. సార్, మన బడ్జెట్ తీసుకోండి. బడ్జెట్‌కి సంబంధించి, అన్ని ప్రాంతాలకూ సమ న్యాయం జరగాలి. వెనుకబడిన ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

సార్ ఇది బాగుంది. మేము గిచ్చాము ఆయన ఎందుకు ఏడుస్తున్నాడు అన్నట్లుంది వీళ్ల వ్యవహారం. అరిచేది వాళ్లు, మేము మాట్లాడితే టైం వృధా అవుతుంది అంటారు. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకంగా

బడ్జెట్ ఇవ్వాలి. ఎకనామిక్ సర్వే పుస్తకంలో పేజ్ నెం. 217లో చూస్తే 2005-06 సంవత్సరం కడప జిల్లాకు సంబంధించి పర్‌క్యాపిటా ఇన్‌కమ్ 20,448 కోట్ల రూపాయలు అదే విధంగా 2006-07 కు వచ్చేసరి 41,757 కోట్ల రూపాయలు. ఆ ఒక్క జిల్లాకు సంబంధించి పర్‌క్యాపిటా ఇన్‌కమ్ రెట్టింపు అయ్యింది. ఆ పక్కనే ఉన్న అనంతపురం జిల్లా కనేకల్లు మండలంలో థార్ ఎడారిని మించిపోయే విధంగా ఎడారి తయారవుతుంది. సినిమా స్యూటింగ్స్‌లు అవుతున్నాయి. థార్ ఎడారి దాకా ఎందుకు కనేకల్లు వెళ్దాము షూటింగ్స్‌కి అని అనుకుంటున్నారు.

(అధికార పక్షానికి చెందిన శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిచే అంతరాయం)

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ పి.కేశవ్ లేచి ఏదో చెప్పబోయారు)

MR. DEPUTY SPEAKER: I think you are mistaken. He is a senior Member. He is not a Minister. Please sit down.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి: సార్, కడప జిల్లాలో విస్తృతంగా అభివృద్ధి జరిగింది. అన్ని ప్రాంతాలలో జరగలేదు. మా లింగారెడ్డి గారు ఆవేదనతో ఎప్పుడూ చెబుతుంటారు. ఒక్క ప్రాంతంలోనే ఒక్క ప్రాజెక్టుకే డబ్బును డంప్ చేస్తున్నారు. మీరు ప్రమాణస్వీకారం చేసేటప్పుడు ఏమి చెబుతున్నారు? రాగద్వేషాలకు అతీతంగా, ప్రాంతీయతత్వం లేకుండా అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తామని చెబుతున్నారు. ఈ ప్రమాణపత్రాల విషయం కూడా ఇంట్రస్టింగ్‌గా ఉంటుంది. స్మాల్ అమౌంటే సార్.

(ట్రెజరీబెంచెస్ నుండి అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Please observe some restraint.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి: సార్, ప్రమాణస్వీకారం చేసేటప్పుడు అన్ని ప్రాంతాలకూ సమన్యాయం చేస్తాము అని అన్నారు. రాష్ట్ర సమైక్యత, సమగ్రత అనే పదాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణస్వీకారం సందర్భంగా ఒకసారి ప్రమాణపత్రాల మీద ఒక న్యూస్ ఐటెమ్ వచ్చింది. నేను కోట్ చేసే పేపర్లు ఆ రెండు పేపర్లు కావు. మన రెండు పేపర్లే. అందులో మంత్రుల ప్రమాణస్వీకారం ............

(ట్రెజరీబెంచెస్ నుండి అంతరాయం)

Sir, I am quoting Vaartha and Andhra Bhoomi Papers. ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ పత్రాలకు సంబంధించి స్మాల్ అమౌంటే, పెద్ద అమౌంట్ కాదు కాని... డబ్బు ఎట్లా దుర్వినియోగం అవుతుంది అనడానికి చిన్న ఎగ్జాంపుల్ సార్. ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణస్వీకారం రోజున ఇరవై, ముప్పై మంది ప్రమాణస్వీకారం చేస్తే అరవై వేల రూపాయలు ఖర్చు అయ్యింది సార్. రాగితో తయారు చేసారా లేక కాగితం పత్రాలా మీ ప్రమాణపత్రాలు? వార్తలో, ఆంధ్రభూమిలో వచ్చింది. ఒక వేళ తప్పు అనుకుంటే గవర్నమెంట్ నుండి దండన ఉండాలి కదా! ఆ రెండు పేపర్ల వాళ్ల రాసారు అనుకుంటే దురుద్దేశ్యంతో రాసారు అని అంటారు. అది మీకు అలవాటు అయిపోయింది. అది జనానికి అర్థం అయిపోయింది. Sir, I am quoting Vaartha and Andhra Bhoomi Papers. కావాలంటే, నేను తమరి ద్వారా ప్రభుత్వానికి కూడా పంపిస్తున్నాను. ప్రమాణం చేసేటప్పుడు సమైక్యత, సమగ్రత అని చెప్పారు. ఉదయం క్వశ్చన్ చూస్తే ఖమ్మంలో ఒక ఫ్యాక్టరీ అని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కొన్ని జిల్లాలలో ఫ్యాక్టరీలు పెట్టడం సమైక్యతకు చిహ్నమా? దేశంలో అన్ని ప్రాంతాలలో ప్రాజెక్టులు పెట్టుకోవాలి. వ్యాపారాలు చేయవలసిందే ! అదే సమయంలో కొన్ని ప్రాంతాలేమో

ఎడారులుగా మారుతున్నాయి, మీరేమో భూతలస్వర్గాలు చూపిస్తుంటే జనంలో అసమర్థత రాదా, అసంతృప్తి రాదా, బాధ రాదా? ఆ బాధా, కన్నీళ్లు ఒక టీవీ ఛానెల్‌లో మూడు, నాలుగు రోజుల క్రితం మేము చూసాము. చాలా హృదయవిదారకంగా ఉంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

సార్, చిన్న, చిన్న అమౌంట్స్ కాని the attitude of the Government and the way they are spending the money ... పబ్లిక్ ఎక్స్‌చెకర్ సార్ ఇది. ప్రజల డబ్బు ఇది. దీనికి సహేతుకుంగా ఉండాలి, న్యాయంగా ఉండాలి. జనం మెచ్చే విధంగా ఉండాలి.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

సార్, వీళ్ల బాధను నేను అర్థం చేసుకోగలను. వాళ్ల సభ్యులు మాట్లాడేటప్పుడు సపోర్ట్ చేశారు. మేము ఆ విధంగా చేయలేము కదా. మేము ప్రజల చేత ఎన్నికై వచ్చాము. ప్రతిపక్షంలో ఉన్నాము. జనం గురించి నాలుగు మాటలు చెప్పాలి కదా, జనం బాధను చెప్పాలి కదా. సార్ నాకు ఏమీ బాధ లేదు. చీఫ్ విప్ గారు, ఇంకొక ఎం.ఎల్.ఏ అక్కడికి వెళ్లారు. వాళ్లు ఉత్పత్తిదారులు కారు. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత ఉంది. నిజంగానే రాష్ట్రం మీద వారికి ప్రేమ ఉంటే రాష్ట్రానికి పవర్ ఇవ్వండి మేము సంతోషపడతాము. హిమాచల్ ప్రదేశ్, సిక్కిం, బెంగుళూరులలో పవర్‌ప్లాంట్స్ ఉన్నాయి, అక్కడ నుండి రాష్ట్రానికి పవర్ తెప్పించండి. బట్ట కాల్చి మీద వేయడం మంచిది కాదు. బట్టకాల్చి మీద వేసి తుడుచుకోండి అంటే ఎట్లా? ఇది నిన్న మీరే చెప్పారు. ఇవ్వాళ మేము చెబుతున్నాము. మీకు ఇంటికి సిమెంట్ అవసరమైతే ఫ్యాక్టరీ పెట్టుకోండి. స్టీల్ అవసరమైతే ఫ్యాక్టరీ పెట్టుకోండి. రాష్ట్రానికి కూడా ఇవ్వండి. ఇందిరమ్మ ఇళ్లకు ఇవ్వండి సార్.

సార్, ఎకనామిక్ సర్వే బుక్‌ని చూస్తే మనం పెద్దఎత్తున డబ్బు ఖర్చుపెడుతున్నాము. నేను ఆర్థిక మంత్రి గారిని సూటిగా అడుగుతున్నాను. దేశం ఏవరేజ్ కంటే ఆంధ్రప్రదేశ్‌లో అర్బన్ పావర్టీ పెరిగింది. అవునా, కాదా? మీ ఎకనామిక్ సర్వేలోనే ఇచ్చారు. మీ పాలసీలు, డబ్బు, అభివృద్ధి కార్యక్రమాలు ఏమయ్యాయి? హైదరాబాద్ గురించి బ్రహ్మాండంగా నాలుగు గంటల ఉపన్యాసం ఇచ్చారు. ల్యాప్‌సైడెడ్ పాలసీ సార్. మహానగరంలో అర్బన్ పావర్టీ పెరిగిపోయింది. నేషనల్ ఏవరేజ్ కంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా ఉంది. ప్రభుత్వం ఇచ్చిన నివేదికలోనే ఉంది. పేజ్ కోట్ చెయ్యనా సార్? ఎకనామిక్ సర్వే బుక్‌లో ఉంది. If necessary, I will quote sir.

MR. DEPUTY SPEAKER: Yes.

అదే విధంగా సార్, నేను రిపీట్ చేయను. జనరల్‌గా రిపీట్ చేయకూడదు. రూల్. 323 క్రింద టీడియస్ రిపిటీషన్ ఉండకూడదు. But, I have to reinforce the argument put forth by my friend. మనం ఒకసారి ఆలోచించాలి. ఈ ప్రభుత్వం కొన్ని కార్యక్రమాల గురించి గొప్పగా చెబుతుంది. హౌసింగ్, పెన్షన్స్, ఆరోగ్య శ్రీ .............

("yes", "yes" అంటూ ట్రెజరీ బెంచెస్ నుండి స్లోగన్స్)

Let me complete. ఉపాధిహామీ పథకం. ఈ నాలుగు కార్యక్రమాల గురించి చాలా గొప్పగా చెప్పారు. నాకు ఏ విధమైన ప్రాబ్లమ్ లేదు. టైమ్ ఎక్కువ తీసుకుంటే, ఇక్కడ బీపిలు, షుగర్లు ఉన్నవారున్నారని ముఖ్యమంత్రి గారు చెబుతుంటారు.

అధ్యక్షా, హౌసింగ్ కార్యక్రమానికి సంబంధించి చాలా గొప్పగా చెప్పుకుంటున్నారు. మీరు ప్రభుత్వంలోకి రాక ముందు 47 లక్షల ఇళ్లు ఈ రాష్ట్రంలో కట్టబడి ఉన్నాయి. ఇది నేను చెప్పడం కాదు. మీరు 2004,2009 మేనిఫెస్టోలలో కూడా వేశారు. 47 లక్షల ఇళ్లే కట్టారు, మేము వస్తే 90 లక్షల ఇళ్లు కడతామని చెప్పారు. హౌసింగ్ ప్రోగ్రామ్ ఈ రాష్ట్రంలో ఎప్పుడు మొదలు అయింది. అంతకు ముందు హట్టింగ్ ప్రోగ్రామ్ ఉండేది. గుడిసెలకు రెండు తడకలిచ్చి హట్టింగ్ అన్నారు. మహానుభావుడు ఎన్.టి.రామారావు వచ్చిన తరువాత రాష్ట్రంలోని ప్రజలకు పక్కా ఇళ్లు కట్టించారు. నివాసయోగ్యంగా ఇళ్లు పేదలకు కట్టారంటే అది తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగాయి. ఆరు వేల నుండి పదకొండు వేల దాకా ఇంటి యూనిట్ కాస్ట్‌ను తీసుకెళ్లారు. చంద్రబాబు నాయుడు గారు వచ్చిన తరువాత 22,500 దాకా తీసుకెళ్లారు. అప్పుడున్న స్టీల్, సిమెంట్, ఇసుక, ఇటుక, రాయి, ఇళ్లు కట్టే వాళ్ల కూలి ధరలెంతో లెక్క వేయండి. అప్పుడున్న యూనిట్‌కాస్ట్ కు సరిపోయేది. ఇప్పుడు సరిపోదు. పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని లక్ష రూపాయలకు యూనిట్ కాస్ట్‌ను పెంచండి. పేద వాళ్ల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయండి. అదే విధంగా ఇందిరమ్మ ఫేజ్.1, ఫేజ్.2, ఫేజ్.3 లలో మీరు మంజూరు చేసిన ఇళ్లు ఎన్ని, గ్రౌండ్ చేసిన ఇళ్లు ఎన్ని, మధ్యలో నిలిచిపోయిన ఇళ్లు ఎన్ని, బ్రిడ్జ్ లోన్స్ వచ్చిన ఇళ్లు ఎన్ని అన్నింటికీ సంబంధించి ఒక వైట్ పేపర్‌లో డాటా ఇవ్వండి. అసంపూర్తిగా ఉన్న ఇళ్లు ఎన్ని? పాత ఇంటికి కొత్త బిల్లులు ఎన్నింటికి తీసుకున్నారు? ఇవన్నీ బయటకి వస్తాయి. ఇందిరమ్మ ఇళ్లు అని చెప్పి ఇందిరాగాంధి గారి ఫోటో పెట్టుకున్నారు. మంచిది. ప్రతిదానికి ఆమె పేరు పెడుతున్నారు. ఈ రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణ కార్యక్రమానికి ఏదైనా బొమ్మ పెట్టవలసి వస్తే మహానుభావుడు ఎన్.టి.రామారావు పేరు పెట్టాలి.
మ.1.40

రెండోది, పింఛన్ల గురించి చాల గొప్పగా చెప్పారు. నేను గతంలో గ్రామ సర్పంచ్‌గా కూడా పనిచేశాను, పంచాయతీనుంచి పార్లమెంటువరకు వెళ్లాను. ఈ రాష్ట్రంలో మొట్టమొదటిసారి వృద్ధులకు, దిక్కులేనివారికి పింఛన్లు ఇవ్వాలని 1985వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుగారు ఆలోచించి, ప్రవేశపెట్టి అమలుచేశారు. కాదంటారా చెప్పండి.

( కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

అప్పుడు ఒక్కొక్కరికి నెలకు ముప్పై రూపాయల చొప్పున నాలుగు లక్షల మందికి పెన్షన్లు ఇచ్చారు. చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా అయిన తరువాత ఆ మొత్తాన్ని ఒకటిన్నర రెట్లకు పెంచి డెబ్బై అయిదు రూపాయలు చేశారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న చివరి రోజుల వరకు కరవు పెన్షన్లు, రెగ్యులర్ పెన్షన్లు కలిపి సుమారు నలభై లక్షలవరకు ఇచ్చారు. ఆనాడు డెబ్బై అయిదు రూపాయలకు మూడు కిలోల కందిపప్పు వచ్చేది, ఇపుడు మీరిచ్చే రెండు వందల రూపాయలకు రెండు కిలోల కందిపప్పు మాత్రమే వస్తుంది. ఆనాడు డెబ్బై అయిదు రూపాయలకు ఇంటికి అవసరమయ్యే సరుకులు వచ్చేవి. ఇవాళ రెండు వందల రూపాయలకు ఏమి వస్తున్నాయో మీరే చెప్పండి. మీ పార్టీనుంచి చాలా మంది కొత్తవారు, యువకులు ఎన్నికై సభకు వచ్చారు. మీ పార్టీ 2004 ఎన్నికల సమయంలో విడుదలచేసిన మ్యానిఫెస్టోను చూడండి. 225 రూపాయల పెన్షన్ ఇస్తామని అందులో వాగ్దానం చేశారు. ఒక సంవత్సరం తరువాత మూడవ వంతు గ్రామాలకు కూడా ఇవ్వలేదు. మీ మ్యానిఫెస్టో ఒకసారి చూడండి. మరో మూడవ వంతు గ్రామాలకు రెండేళ్ల తరువాత అనగా చివర్లో 225 రూపాయలు ఇచ్చారు. పింఛను మొత్తం 225 రూపాయలు ఇస్తామన్న మీ 2004 ఎన్నికల వాగ్దానం నెరవేరిందా? ప్రతి దానికి తెలుగుదేశం పార్టీని మీరు పోల్చుకుంటూ, బెంచ్ మార్క్

తీసుకుంటారు. అందుకు మాకు అభ్యంతరం లేదు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినది 1956వ సంవత్సరంలో. మొత్తం కాలంలో నలభై సంవత్సరాలు మీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. మీ పరిపాలనలో ఏమేమి జరిగిందో, మా పరిపాలనలో ఏమేమి జరిగిందో చర్చకు నేను సిద్ధం, మీరు సిద్ధమా? మీరు పింఛను మొత్తాన్ని ఎందుకు పెంచారంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ రెండు వందలకు పెంచింది కాబట్టి, విధిలేని పరిస్థితుల్లో, గత్యంతరం లేని పరిస్థితుల్లో మీరు పెంచారు. చంద్రబాబు నాయుడు 75 రూపాయలిచ్చారు, మేం 200 రూపాయల పెన్షన్ ఇస్తున్నామని చెబుతున్నారు. అపుడు మేం ఇచ్చిన 75 రూపాయలకు ఏమి వచ్చిందో, ఇపుడు మీరిస్తున్న 200 రూపాయలకు ఏమి వస్తుందో లెక్క వేసుకోండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, చంద్రశేఖరరెడ్డిగారు చాలా అనుభవమున్న శాసనసభ్యులు. కానీ పెన్షన్ల విషయంలో, గృహనిర్మాణం విషయంలో సభకు డిస్టార్టెడ్ వెర్షన్ ఇస్తున్నారు. మన రాష్ట్రంలో మొట్టమొదటి గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించింది బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో. అపుడు వారు ఎల్ఐసి నుంచి లోన్ తీసుకొని ఆ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత శ్రీమతి ఇందిరా గాంధీగారు......

(అంతరాయం)

హట్టింగ్ కార్యక్రమం ప్రారంభించి ఒక్కొక్కదానికి వెయ్యి రూపాయలు ఇవ్వడంతో పేదలు ఇళ్లు బాగుచేసుకునేవారు. 1983-84లో విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా నాలుగువేల రూపాయలతో శాశ్వత గృహనిర్మాణం ప్రారంభించారు. అవన్నీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే. తర్వాత అధికారంలోకి వచ్చిన ఎన్టీ రామారావు ఆ కార్యక్రమాలను కొనసాగించారు. ప్రతి కార్యక్రమాన్ని ప్రారంభించింది మేమేనని మనవిచేస్తున్నాను. పెన్షన్ల విషయానికొస్తే 1993లో కేంద్రంలో పి.వి.నరసింహారావుగారు ప్రధానమంత్రిగా ఉండగా 75 రూపాయలకు పెంచారు కానీ చంద్రబాబు నాయుడు కాదని మనవి చేస్తున్నాను. అంతకు ముందు ముప్పై రూపాయలుంటే తరువాత ఆ మొత్తాన్ని డెబ్బై అయిదు రూపాయలకు పెంచారు. ఆ మొత్తం కూడా ఎపుడిచ్చేవారంటే మూడు నెలలకొకసారి సంవత్సరానికి మూడు, నాలుగు సార్లు ఇచ్చేవారు. ఆ మొత్తాన్ని రాజశేఖరరెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరువాత రెండు వందల రూపాయలకు పెంచారు. 2004వ సంవత్సరం ఎన్నికల ప్రణాళికలో చెప్పిన ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో అర్హులైన ప్రతిఒక్కరికీ కుల మతాలకు అతీతంగా రెండు వందల రూపాయల పింఛనును శాచ్యురేషన్ పాయింట్‌కు చేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. తెలుగుదేశం అధికారంలో ఉండగా మేం సంతకం పెడితేనే పెన్షన్, మేం సంతకం పెడితేనే ఇల్లు అని మీరు అన్నారు. శాచ్యురేషన్ పాయింట్‌కు తెచ్చిన ఈ ప్రభుత్వ కార్యక్రమాల్ని అప్రిషియేట్ చేయకపోగా ఇలా మాట్లాడడం భావ్యం కాదు. ఇది చాలా బాధాకరం .

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి : అధ్యక్షా, గాదె వెంకటరెడ్డిగారు వాస్తవాలు చెబుతారని నేను ఎంతో ఆశించాను. ఎన్టీ రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉండడానికి ముందే ఆంధ్రప్రదేశ్‌లో హౌసింగ్ ప్రోగ్రాం ఉంది కానీ అది శాశ్వత గృహనిర్మాణం కాదు, కేవలం హట్టింగ్ కార్యక్రమం . అదే సమయంలో.......

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

1983-84కు పూర్వం ఏదైనా ఇళ్లు మీ ప్రభుత్వ హయాంలో కట్టి, ఇపుడు రాష్ట్రంలో ఉంటే నేను సిద్ధంగా ఉన్నాను. ఒక ఇల్లు అయినా మీరు ప్రారంభించి ఉంటే వారు హైదరాబాదు వచ్చేసరికి ఆ ఇళ్లు కొట్టుకపోయాయి. ఎవరికి తెలియని వాస్తవం మీరు చెబుతున్నారు.

ఇక మూడవ అతి పెద్ద కార్యక్రమం రాజీవ్ ఆరోగ్యశ్రీ. ఈ కార్యక్రమంలో.....

(బెల్)

నేను ఎటువంటి రెపిటీషన్ లేకుండా I am trying to reinforce the argument to my friend. ఆరోగ్యశ్రీ కార్యక్రమానికి ఈ సంవత్సరం బడ్జెట్‌లో 925 కోట్ల రూపాయలు కేటాయించారు. గవర్నర్‌గారి చేత అంతకు ముందు కూడా చెప్పించారు. రోజుకు 3.5 కోట్ల రూపాయల ఖర్చుతో 1100 ఆపరేషన్లు చేస్తామని చెప్పారు. 925 కోట్ల రూపాయలతో ఎన్ని జబ్బులు కవర్ అవుతున్నాయి? ఎంత మందికి ప్రయోజనం చేకూరింది? ఎన్ని హాస్పిటల్స్ ఉన్నాయి? కన్ను నొచ్చినా, కడుపు, కాలు నొచ్చినా, తల, వీపుకు ఏమైనా కవర్ కాదు. యాక్సిడెంట్ అయినా కూడా కవర్ కావడంలేదు. ముఖ్యమంత్రిగారినుంచి నా నియోజకవర్గంలోనివారికి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంకింద మంజూరవుతూ చాలా ఉత్తరాలు వచ్చాయి. చాలా ఉన్నాయి కానీ, మచ్చుకు రెండు చదివి వినిపిస్తాను. ఆరోగ్యశ్రీ పథకంకింద నా నియోజకవర్గంలోని పాతబజార్, నాగవరం గ్రామానికి చెందిన అబ్దుల్ రషీద్ అనే వ్యక్తికి ఉత్తరం వచ్చింది. ఆరోగ్యశ్రీ పథకంకింద మీకు EORSL ఆపరేషన్‌కు ఇరవై అయిదు వేల రూపాయలు హాస్పిటల్‌కు పంపించామని లేఖ రాశారు. హాస్పిటల్ పేరు కూడా ఉంది కానీ చెప్పడంలేదు. ఎందుకంటే, డిఫెండ్ చేసుకోవడానికి వారు ఇక్కడ లేరు. ఈ ఆర్థిక సహాయంతో మీకు ఆపరేషన్ అయి, మీ ఆరోగ్యం మెరుగై మీకు, మీ కుటుంబానికి మేలు జరిగిందని ఆశిస్తున్నానని ఉంది. రెండవ ఉత్తరం వనపర్తి నియోజకవర్గంలకోని అంకూర్ గ్రామంలో ఉప్పరి లక్ష్మికి వచ్చింది. మీ అమ్మాయికి కూడా రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా పథకంకింద మీకు ESWL ఆపరేషన్‌కు ఇరవై వేల రూపాయలు పంపించాం . మీకు బాగైందని ఆశిస్తున్నాను. మీరు నాకు తెలపండని రాశారు. వీటిలో ఆశ్చర్యకరంమైన విషయం ఏమంటే వారికి ఎపుడూ ఆ జబ్బు రాలేదు. వారు హాస్పిటల్‌కు వెళ్లలేదు.

(తెలుగుదేశం సభ్యులు షేమ్, షేమ్ అని కామెంట్ చేయసాగారు)

మచ్చుకు రెండు మాత్రమే చెప్పాను. కేవలం నా నియోజకవర్గానికి సంబంధించినవి మాత్రమే కాదు.

MR.DEPUTY SPEAKER : Chandrasekhara Reddy garu, you have to close down. Please close.

(Interruptions)

మంగంపేట సత్తెయ్యకు ఒక ఉత్తరం వచ్చింది. మీ ఆరోగ్యం బాగయ్యిందని అనుకొంటాను. మీకు ఇరవై వేల రూపాయలు పంపిస్తున్నాను అని ఉత్తరం వచ్చింది. మాకు అసలు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద కవర్ కాలేదని వారంటున్నారు. నేను ఇర్రెలెవెంట్‌గా కోట్ చేయడంలేదు. అఫిషియల్‌గా వచ్చిన లెటర్స్ నా దగ్గరున్నాయి. నా దగ్గర ఇంకొక ఉత్తరం కూడా ఉంది. మీరు పంపిచారు కానీ తాతయ్యా, నేను ఎపుడో చనిపోయానని రాసిన ఉత్తరం కూడా ఉంది.

(శ్రీ బొత్స సత్యనారాయణచే అంతరాయం)

మా పార్టీ సహచర సభ్యులు రేవంత్‌రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్‌కు సంబంధించింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంకింద మీకు ఆపరేషన్ అయింది. అందుకు అరవై వేల రూపాయలను సదరు హాస్పిటల్‌కు పంపించామని

ముఖ్యమంత్రినుంచి ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరం వచ్చిన వ్యక్తి కుటుంబ సభ్యులు ఆశ్చర్యపోయారు. ఆయన వారి ఎమ్మెల్యే అయిన రేవంత్‌రెడ్డి వద్దకు తీసుకెళ్లి చూపించారు. మచ్చుకు నాలుగైదు ఉదహరించాను.

MR.DEPUTY SPEAKER : Chandrasekhara Reddy garu, Please conclude.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి : అధ్యక్షా, నేను కూడా ఈ విషయాన్ని అర్థం చేసుకోగలను. ఇది చాలా పెద్ద మాసివ్ ప్రోగ్రాం కాబట్టి మీ దృష్టికి తీసుకొస్తున్నాను. చిన్న చిన్న లోపాలుంటాయి కాబట్టి నేను అర్థం చేసుకోగలను. అదే సందర్భంలో నేను మిమ్మల్ని కాషన్ చేస్తున్నాను. ఇంతకు ముందు లాబీలో ఒక మిత్రుడు మాట్లాడుతూ ఇంట్లో ఎలుకలున్నాయని ఇల్లు తగలబెట్టుకుంటామా అని కొంత మంది అన్నారు. ఎలుకలు ఇల్లు గుల్ల చేస్తాయని నేను చెబుతున్నాను. ఎలుకల వల్ల ప్లేగు వ్యాధి వచ్చే ప్రమాదం కూడా ఉంది. వీటిని మీరు ఎప్పటికప్పుడు......

మ.1.50

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : ఒక్క నిమిషం. మీరు ఆ నాలుగు కేసుల వివరాలు ఇవ్వండి. రేపు రోశయ్య గారు రిప్లై చెప్పేటప్పుడు ఎందుకు అలా వచ్చాయి? ఏమిటి? ఏమన్నా లోటుపాట్లు ఉన్నాయా చూసి తప్పనిసరిగా రిప్లై చెబుతాము. మీరే ఒప్పుకొంటున్నారు massive programme అని. అటువంటి తప్పులు జరిగితే జరిగి ఉండవచ్చు. కానీ అటువంటి తప్పులు ఎక్కడో ఒకచోట జరిగినప్పుడు దయచేసి మాకు ఇప్పుడే పంపించండి. రేపు రోశయ్య గారి రిప్లైలోనే దానికి జవాబు కూడా చెబుతారు.

శ్రీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి : ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు. ఎందుకంటే ఏదన్నా తప్పులు జరిగితే పంపించండి, యాక్షన్ తీసుకొంటామన్నారు. ఫైన్ సార్, I appreciate. అదే సమయంలో.....

MR.DEPUTY SPEAKER : Chandra Sekhar Reddy garu, you have to conclude.

శ్రీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి : సార్ నాకిచ్చిన టైములో నేనెక్కడా డీవియేట్ కాలేదు.

MR.DEPUTY SPEAKER : You have to conclude. I know the time.

శ్రీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి : సార్, సిమిలర్‌గా హౌసింగ్‌లో గానీ, ఉపాధి హామీ పథకంలో గానీ ఇలాంటి విషయాలే ఉన్నాయి. నేను మీ దృష్టికి తీసుకు వస్తాను. వీలయినంత యాక్షన్ తీసుకునే ప్రయత్నం చేయండి. 104, 108 ల గురించి చెప్పారు. ఈ 104 కి సంచార వైద్యశాల అని దాని మీద పేరు ఉంటుంది. దానిలో వైద్యుడు ఉండడు, కానీ దానికి వైద్యశాల అని పేరు. ఎక్కడైనా 104 లో వైద్యుడు లేకుండా కేవలం మందులిచ్చే నర్సులనో, ఏఎన్ఎమ్‌లనో మీరు

పంపిస్తున్నారు. Where are the doctors? Who will treat the patients? Who will prescribe the medicines? 108 లో ఎవరైనా పేషెంట్‌కి ఏదైనా .......

(డా.ఎస్.శైలజానాథ్‌చే అంతరాయం)

108 విషయంలో ముఖ్యమంత్రి గారు పలు సభల్లో చెప్పినట్లు ఆయన హావ భావాలతో 108 ఎట్లా వస్తుందో మా రేవంత్‌రెడ్డి చూపించాడు. ఈ 108 ఒక ఊరిలోకి వచ్చి ఒక పేషెంట్‌ను ఎక్కించుకొని గతుకుల రోడ్డు మీద పట్టణంలో ఒక సర్కారు దవాఖానాకు వస్తే అక్కడ మందులుండవు. డాక్టరు ఉండడు. వాళ్లను వెంటనే కార్పోరేట్ హాస్పటల్‌కు తెస్తారు. కానీ అక్కడ మెట్ల దగ్గరనే వాళ్లు అడుగుతారు. ఈ రోగం ఆరోగ్యశ్రీ కిందకు వస్తుందో, రాదో తెలియదు ముందు డబ్బు కట్టు అంటారు. అప్పుడు వెనక్కు వెళ్లాలో, ముందుకు పోవాలో తెలియక చాలా మంది పైకి పోతున్నారు సార్. ఇది సార్ మన ఆరోగ్యశ్రీ పరిస్థితి. సార్ ఇంతకు ముందే చెప్పారు. 6 శాతం మందికి ఆరోగ్యశ్రీ ఉంది సార్. రు.925 కోట్లు ప్రతి సంవత్సరం మీరు పెడుతున్నారు. నేను ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. మొత్తం రు.5000 వేల కోట్లవుతాయి. ఈ రు.5000 కోట్లతో మన ప్రభుత్వ ఆసుపత్రులు బాగుపడవా? ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ కాదా? స్పెషలిస్టులను హైర్ చేయలేమా మనం? గవర్నమెంటు హాస్పిటల్స్‌కు స్పెషలిస్టులను హైర్ చేసే అవకాశం ఉంది. strengthen our organization, strengthen our Government Hospitals. అవి ప్రజల ఆసుపత్రులు. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉండగా కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పెద్దయెత్తున ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేసారు. ఇవాళ ఆసుపత్రులన్నీ అనారోగ్యంతో పాడయిపోయాయి. తాళాలు వేసే పరిస్థితి వచ్చింది.

MR.DEPUTY SPEAKER : Chandrasekhar Reddy garu, you have two more minutes. Please conclude. చంద్రశేఖర్‌రెడ్డి గారూ దయచేసి పూర్తి చేయండి.

శ్రీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి : సార్, ఇంకొక 15 నిమిషాల్లో పూర్తి చేస్తాను.

MR.DEPUTY SPEAKER : I cannot give that much time. Please conclude.

శ్రీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి : సార్, రేపు మాట్లాడమంటే రేపు మాట్లాడతాను. I will continue tomorrow.

MR.DEPUTY SPEAKER : Ok. The House is adjourned to meet again tomorrow at 8.30 AM.

(Then the House was adjourned at 01.55 PM to meet again at 8.30 am. on 5th August,2009)